


మా కలం - సామాన్యుడి బలం

# నంది పత్రిక

జాతీయ తెలుగు దిన పత్రిక

RNI-APTEL/2023/88162

GSTIN 37AMRPM5719R1ZX

ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ , ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 4 | సంచిక : 219 | శుక్రవారం 14 - 08 -2026 | పేజీలు : 12 | వెల-3 | No: KNL/3-77(D)/2026-2028


### ఏపీ ఇంధన రంగంలో కీలక మార్పులకు శ్రీకారం.. 130 జలాశయాల్లో పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టులపై చంద్రబాబు ఫోకస్





# సింగపూర్ మోడల్‌తో.. అమరావతి

- అమరావతి రైతులది త్యాగమే కాదు.. స్ఫూర్తి కూడా
- వారే లేకుంటే అమరావతే లేదన్నది సత్యం
- రైతులను భాగస్వాములను చేసేందుకే ల్యాండ్ పూలింగ్
- గ్రాఫిక్స్ అన్నవారికి చెంపపెట్టులా నిర్మాణాలు
- సైబరాబాద్ స్ఫూర్తితో అమరవాతి నిర్మాణానికి అడుగు
- అమరావతి నిర్మాణం రాష్ట్ర భవిష్యత్‌కు ప్రతీక
- స్టీల్ బ్రిడ్జ్ ప్రారంభంలో సిఎం చంద్రబాబు

2లో

అమరావతి,ఛీఫ్ బ్యూరో నందిపత్రిక

అమరావతి రైతులది త్యాగమే కాదు.. స్ఫూర్తి అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. వారు ముందుకు రాకుంటే ఇవాళ రాజధాని నిర్మాణాన్ని ఊహించలేమని అన్నారు. గత ప్రభుత్వం వారిని కేసులతో అనేక ఇబ్బందులకు గురిచేసినా, రాజధాని కోసం త్యాగాలకు వెరవలేదని అన్నారు. రాజధాని అమరావతిని కలిపే ప్రధాన రహదారి సీడ్ యాక్సెస్ రోడ్డు ఈ–3ని సీఎం చంద్రబాబు ప్రారంభించారు. సీడ్ యాక్సెస్ రోడ్డును అనుసంధానించే స్టీల్ బ్రిడ్జీల ప్రారంభానికి సూచికగా ఉండవల్లి వద్ద శిలాఫలకాన్ని చంద్రబాబు ఆవిష్కరించారు.



## జగన్ పర్యటనలో అడుగడునా ఉల్లంఘనలు

2లో

### తీవ్ర ఇబ్బందులకు గురైన వాహనదారులు

వైకాపా అధినేత జగన్ కర్నూలు పర్యటనలో అడగడుగునా పోలీసు ఆంక్షలను ఉల్లంఘించారు. అనుమతి లేకపోయినా బళ్లారి చౌరస్తాలో



## లంచంపై నీతులు చెప్పి.. కోటి లంచం ఆరోపణల్లో చిక్కుకున్న ఐపీఎస్ ట్రైనీ

- ఐపీఎస్ ట్రైనీ రాహుల్ బన్సల్‌పై కోటి రూపాయల లంచం ఆరోపణలు
- లంచాన్ని ఖండించిన పాత ఇంటర్వ్యూ వీడియో ఇప్పుడు మళ్లీ వైరల్
- సైబర్ ఫ్రాడ్ కేసు పరిష్కారానికి లంచం తీసుకున్నారని ఫిర్యాదు

2లో



## రాంచీలో అసెంబ్లీ ముట్టడికి యత్నం.. తీవ్ర ఉద్రిక్తత..



600 మంది విద్యార్థులపై కేసులు నమోదు 2లో

## ఏనుగులు జీవవైవిధ్యానికి కాపలాదారులు..

వాటి సంరక్షణ ప్రజా ఉద్యమంగా మారాలి: పవన్ కల్యాణ్

- ప్రపంచ ఏనుగుల దినోత్సవంలో పాల్గొన్న పవన్ కల్యాణ్
- దేశంలో ఏనుగుల రిజర్వుల సంఖ్య 26 నుంచి 33కి పెరిగిందన్న డిప్యూటీ సీఎం

2లో



## పాపం గణేష్ .. చదువు కోసం పాట్లు

కొద్ది దూరం నడిస్తే ఆయాసం.. కాళ్ల నొప్పులు, పిక్కలు విపరీతంగా లాగేస్తాయి. దీనికి తోడు నీరసం.. శారీరకంగా శరీరం ఇన్ని ఇబ్బందులు పెడుతున్నప్పటికీ చదువుకోవాలన్న ఆసక్తితో చదువు కోసం పడరాని పాట్లు పడుతున్నాడు ఈ బుడత కళాశాల విద్యార్థి. 2లో

**బండి ఆత్మకూరు నంది పత్రిక ఆగస్టు 13 :** బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న లింగాపురం గ్రామానికి చెందిన వల్లెపు నారాయణ వ్యవసాయ కూలీగా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఇతనికి నలుగురు సంతానం కాగా, మూడవ వాడు వల్లపు గణేష్ . గణేష్ కు పుట్టుక నాటినుండి శరీరం ఎదుగుదలకు ఆటంకం ఏర్పడింది. పోషక ఆహారం లోపం కారణంగా ఎముకల ఎదుగుదలలో దృఢత్వం లేకుండా పోయింది. చిన్నప్పటినుండి గ్రామంలోని అదే పాఠశాలలో చదివాడు . శరీరం సహకరించకపోవడంతో ఎన్నోమార్లు కిందపడి కాళ్లు విరగొట్టుకున్నాడు. ఈ కారణంగా ఎడమకాలు చిన్నగాను కుడికాలు పొడవుగాను అయిపోయింది. ఎలాగోలా తిప్పలు పడుతూ గ్రామంలోనే పదవ తరగతి ఉత్తీర్ణత సాధించాడు. గ్రామం నుండి మొదలైన విద్యాభ్యాసం కళాశాల వరకు చేరింది. ఈ ఏడాది బండి ఆత్మకూరు లోని ప్రభుత్వ కళాశాలలో ఇంటర్మీడియట్ చదివేందుకు జాయిన్ అయ్యాడు. కళాశాలకు వచ్చేందుకు గణేష్ కు ఇక్కడినుండే కష్టాలు మొదలయ్యాయి.



## ప్రభుత్వ నిర్లక్ష్యంతో ఆగిన కళ్యాణలక్ష్మి

- పేదింటి పిల్లలకు శాపంగా మారిన కాంగ్రెస్ తీరు
- ప్రభుత్వ తీరుపై మండిపడ్డ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



2లో

## ఖర్గే సభ జరిగిన చోట 'శుద్ధి'.. రాజ్యసభలో రగడ..



- ఖర్గే సభ జరిగిన చోట శుద్ధీకరణ హోమం
- రాజ్యసభలో ఖర్గే తీవ్ర అభ్యంతరం
- ఘటన దురదృష్టకరమన్న కేంద్ర మంత్రి జేపీ నడ్డా
- బీజేపీకి ఆ కార్యక్రమంతో సంబంధం లేదన్న నడ్డా
- ఘటనపై విచారణ జరుపుతామని హామీ

2లో

కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే సభ నిర్వహించిన ప్రదేశంలో 'శుద్ధీకరణ' పేరుతో హోమం చేయడం రాజకీయ దుమారం రేపింది. ఈ అంశం గురువారం రాజ్యసభను కుదిపేసింది. ఖర్గే తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేయగా.

## కూటమి అభివృద్ధిపై ఇంటింటి ప్రచారం

### నక్కపల్లిలో పర్యటించిన హోంమంత్రి అనిత



ఆంధ్రప్రదేశ్ హోం మంత్రి వంగలపూడి అనిత అనకాపల్లి జిల్లాలోని నక్కపల్లిలో గురువారం పర్యటించారు. నక్కపల్లిలో రెండేళ్ల నమ్మకం, అభివృద్ధి సంక్షేమం ఇంటింటి ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు. అనితకు అడుగడుగున హారతులతో మహిళలు ఘన స్వాగతం పలికారు. 2లో

## త్వరలో కోల్ ఎక్స్ఛేంజ్ ఏర్పాటు

దేశవ్యాప్తంగా బొగ్గుకు ఒకే ధర కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వెల్లడి

దేశవ్యాప్తంగా బొగ్గుకు ఒకే ధర ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి తెలిపారు. 2లో



## ఇవాళ జైలులో నన్ను కూడా అవమానించారు: జగన్

- కర్నూలు జైలులో ఎమ్మెల్యే విరూపాక్షిని పరామర్శించిన జగన్
- చంద్రబాబు రెడ్ బుక్ పాలనతో ప్రతిపక్షాన్ని అణిచివేస్తున్నారని ఆరోపణ


2లో



## ఢిల్లీ ఎయిర్‌పోర్ట్‌లో కలకలం..

- ఢిల్లీ విమానాశ్రయంలో ప్రయాణికుడి వద్ద కోతి పుర్రె లభ్యం
- హైదరాబాద్ వెళుతుండగా సెక్యూరిటీ తనిఖీల్లో గుర్తింపు
- అది కోతి పుర్రె అని చెప్పిన సదరు ప్రయాణికుడు
- వ్యక్తిని పోలీసులకు అప్పగించి, వన్యప్రాణి చట్టం కింద దర్యాప్తు

2లో



## మోదీ, రాహుల్ గాంధీ సభలో ఉండగా.. పార్లమెంట్ చరిత్రలో కొత్త అధ్యాయం!

- ఆరు చరణాల జాతీయ గేయం ఆలాపన
- ప్రధాని మోదీ, రాహుల్ గాంధీ సహా సభ్యుల హాజరు
- 'వందేమాతరం'కు చట్టబద్ధ రక్షణ వచ్చిన కొద్ది రోజులకే ఘటన
- రాజ్యసభ కూడా 'వందేమాతరం'తోనే ముగింపు
- చివరి రోజు సైతం విపక్షాల నిరసనలు

2లో



పార్లమెంట్ చరిత్రలో గురువారం అరుదైన ఘట్టం చోటుచేసుకుంది. వర్షాకాల సమావేశాల చివరి రోజు లోక్‌సభ కార్యకలాపాలు తొలిసారి 'వందేమాతరం'తో ప్రారంభమయ్యాయి. ప్రధాని నరేంద్ర మోదీ, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ సహా సభ్యులంతా సభలో ఉండగా ఆరు చరణాల జాతీయ గీతాన్ని ఆలపించారు. 'వందేమాతరం' ఆలాపన పూర్తయ్యాక లోక్‌సభ నిరవధికంగా వాయిదా పడింది.

# సింగపూర్ మోడల్‌తో..అమరావతి

అనంతరం కాలినడకన వెళ్లి స్టీల్ బ్రిడ్జిలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభకు హాజరైన రైతులు, స్థానికులను ఉద్దేశించి సీఎం మాట్లాడారు. రాష్ట్ర విభజన తర్వాత ఏమవుతుందో తెలియని స్థితిలో అందరం ఉన్నామని, రాజధాని ఎక్కడ నిర్మించాలో అర్థం కాని పరిస్థితి అన్నారు. శివరామకృష్ణ ఆధ్వర్యంలో కమిటీ వేశారు. మెజారిటీ ప్రజలు అమరావతినే సూచించారు. రాజధాని లేకపోతే మనం ఏమీ చేయలేమని గ్రహించి నిర్మాణానికి సంకల్పించా.. కేవలం ఓ 50 ఎకరాల్లో భవనాలు నిర్మించవచ్చని, అయితే భవిష్యత్ ఏం కావాలన్న ప్రశ్న ఉదయించడంతో అమరావతి నిర్మాణానికి పూనుకున్నామని అన్నారు. అయితే ఇందుకోసం భూములు కావాలి కదా? మహానగరంగా ఎలా చేయాలని ఆలోచిస్తే.. ల్యాండ్‌పూలింగ్ కాన్సెప్ట్ వచ్చింది. రాజధాని నిర్మాణంలో రైతులను భాగస్వాములను చేస్తే బాగుంటుందని ఆలోచించా. ఒక్కమాట చెప్పగానే.. నన్ను నమ్మి భూములిచ్చేందుకు అన్నదాతలు ముందుకొచ్చారు. నోటిఫికేషన్ ఇచ్చిన 58 రోజుల్లోనే రైతుల నుంచి విశేష స్పందన వచ్చింది. 33వేల ఎకరాలు ఇచ్చేందుకు.. 29వేల మంది రైతులు ముందుకొచ్చారు. అమరావతి రైతాంగానికి శిరస్సు వంచి పాదాభివందనం చేస్తున్నానని నాటి సంగతులను సీఎం చంద్రబాబు వివరించారు.సింగపూర్ మోడల్‌తో అమరావతిని నిర్మిస్తున్నామని చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. తనపై ఉన్న నమ్మకంతో ఆ ప్రభుత్వం ఉచితంగా ప్లాన్ ఇచ్చారని అన్నారు. సీడ్ యాక్సెస్ రోడ్డుతో అమరావతికి కనెక్టివిటీ పెరగనుందని పేర్కొన్నారు. రాజధాని లేకపోతే మనం ఏమీ చేయలేమని గ్రహించా నని తెలిపారు. రాజధాని కోసం భూములు ఇచ్చిన అమరావతి రైతులకు పాదాభివందనం చేస్తున్నానని అన్నారు. రైతులు లేకపోతే రాజధాని లేదని చెప్పుకొచ్చారు. ఆనాడు అమెరికాలో పర్యటించి.. సైబరాబాద్ రూపకల్పన చేశామని ప్రస్తావించారు. రూపాయి తీసుకోకుండా అమరావతి కోసం సింగపూర్ మాస్టర్ ప్లాన్ రూపొందించిందని సీఎం చంద్రబాబు కొనియాడారు. ఏపీకి గొప్ప చరిత్ర ఉందని తెలిపారు. అమరావతి రైతుల త్యాగమే కాదని.. స్ఫూర్తి కూడా చాలా గొప్పదని ప్రశంసించారు. నాడు రాజధాని ఎక్కడ కట్టాలనే సందిగ్ధత ఉండేదని తెలిపారు. శివరామకృష్ణ ఆధ్వర్యంలో ఇందుకోసం ఓ కమిటీ వేశారని ప్రస్తావించారు. రాజధానిగా అమరావతినే మెజార్టీ ప్రజలు కోరుకున్నారని ప్రస్తావించారు. ప్రజల నిర్ణయం మేరకే రాజధాని అమరావతి నిర్ణయం ఉంటుందని స్పష్టం చేశారు. ఆనాడు సైబరాబాద్‌ను నిర్మించామని చెప్పారు. హైదరాబాద్ ఆదాయం పెరగడానికి తాను చేసిన అభివృద్ధే కారణమని పేర్కొన్నారు. ప్రజల నిర్ణయం మేరకే రాజధాని అమరావతిని ఎంపిక చేశామని సీఎం చంద్రబాబు చెప్పారు. ఆనాడు హైటెక్‌సిటీ నిర్మిస్తే కొంతమంది ఎగతాళి చేశారని అన్నారు. తలసరి ఆదాయంలో తెలంగాణ నంబర్ వన్‌గా నిలిచిందని వెల్లడించారు. హైటెక్‌సిటీ నిర్మాణం దశలోనూ ఎన్నో విమర్శలు ఎదుర్కొన్నామని చెప్పారు. విమర్శలు పట్టించుకోకుండా సైబరాబాద్ నిర్మాణంపై దృష్టి పెట్టామని తెలిపారు. ఇప్పుడు హైదరాబాద్ ఎదుగుదల చూసి గర్వపడుతున్నామని అన్నారు. రాజధాని లేకపోతే మనం ఏమీ చేయలేమని గ్రహించానని చెప్పారు. హైదరాబాద్‌ను మించిన మహానగరాన్ని నిర్మించాలని తాము సంకల్పించామని అన్నారు. సింగపూర్ మోస్ట్‌లివబుల్ కంట్రీ.. అందుకే ఆ మోడల్ తీసుకున్నామని వెల్లడించారు. గ్రాఫిక్స్ అంటూ అమరావతిని వైసీపీ నేతలు ఎగతాళి చేశారని ధ్వజమెత్తారు. ఇప్పుడొచ్చి చూడండి.. అమరావతి ఎలా ఉందో అని ప్రశ్నించారు. వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కూడా ఆనాడు అమరావతిని రాజధానిగా అంగీకరించారని ప్రస్తావించారు. 5,10 కాదు.. 40వేల ఎకరాలు కావాలని జగన్ చెప్పారన్నారు. ఆ తర్వాత రాజధాని పేరుతో జగన్ మూడు ముక్కలాట ఆడారని విమర్శించారు. జగన్ హయాంలో రాజధాని రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారని అన్నారు. చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయేది.. అమరావతి ఉద్యమమని తెలిపారు. అమరావతి చరిత్రలో రైతులకు ప్రత్యేక స్థానం ఉంటుందని అన్నారు. దేవతల రాజధాని అమరావతి.. ఇక్కడ ఇబ్బందులు ఉండవని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. సీడ్ యాక్సెస్ రహదారి ద్వారా రాజధానికి రాజమార్గం ఏర్పాటు చేసుకున్నాం. అమరావతిని ఆపడం ఇక ఎవరితరం కాదు. నీటి సమస్యలేని ఏకైక రాజధాని అమరావతి. విద్యుత్ స్తంభాలు, వైర్లు కనిపించని ఆధునిక నగరమిది. గ్యాస్‌తో సహా అన్నీ భూగర్భం నుంచే వెళ్లే రాజధాని మన అమరావతి. ఇవాళ ప్రారంభించిన రోడ్డు చిన్న ట్రైలర్ మాత్రమే. రాష్ట్రాభివృద్ధి విజన్‌కు అమరావతి నగర నిర్మాణం మొట్ట మొదటి సక్సెస్. రాష్ట్రాభివృద్ధిలో మొదటి మెట్టు ఎక్కాం. రాజధానితో పాటు రాష్ట్రం అంతటా అభివృద్ధి కావాలన్నదే నా ఆకాంక్ష. హెల్తీ వెల్తీ హ్యాపీ కావాలన్నదే అందరి సంకల్పం కావాలి. అమరావతి నిర్మాణం చేసి చరిత్ర సృష్టిస్తున్నందుకు గర్వంగా ఉందని సీఎం అన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులుఉ పి.నారాయణ, నాదెండ్ల మనోహర్, తాడికొండ శాసనసభ్యుడు తెనాలి శ్రావణ్ కుమార్, ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాస్, ఎంపీ భాష్యం రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## రాంచీలో అసెంబ్లీ ముట్టడికి యత్నం..

# తీవ్ర ఉద్రిక్తత..

### జేపీఎస్సీ, జేఎస్ఎస్సీ పరీక్షల్లో అక్రమాలు

### జరిగాయంటూ విద్యార్థుల ఆందోళన

### పాత అసెంబ్లీ నుంచి కొత్త అసెంబ్లీ వైపు ర్యాలీ

### పోలీసులు, నిరసనకారుల మధ్య తీవ్ర ఘర్షణ

ఝార్ఖండ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (జేపీఎస్సీ), ఝార్ఖండ్ స్టాఫ్ సెలక్షన్ కమిషన్ (జేఎస్ఎస్సీ) నిర్వహించిన పోటీ పరీక్షల్లో అక్రమాలు, ప్రశ్నాపత్రాల లీకేజీలు జరిగాయంటూ ఆరోపిస్తూ రాంచీలో చేపట్టిన విద్యార్థుల ఆందోళన తీవ్ర రూపం దాల్చింది. నిరుద్యోగ అభ్యర్థులు పెద్ద ఎత్తున చేపట్టిన 'అసెంబ్లీ ముట్టడి' కార్యక్రమం ఉద్రిక్తంగా మారడంతో... పోలీసులు ఏకంగా 600 మంది ఆందోళనకారులపై కేసులు నమోదు చేశారు.

**ఉద్రిక్తతకు దారితీసిన ఘటనలు:** జేపీఎస్సీ, జేఎస్ఎస్సీ అక్రమాలపై సీబీఐ విచారణ జరిపించాలని, వివాదాస్పద పరీక్షలను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ వేలాది మంది విద్యార్థులు రాంచీలోని పాత అసెంబ్లీ భవనం నుంచి కొత్త అసెంబ్లీ భవనం వైపు మార్చ్ చేపట్టారు. ఈ క్రమంలో పోలీసులు ఏర్పాటు చేసిన బారికేడ్లను తోసుకుని ముందుకు వెళ్లేందుకు విద్యార్థులు యత్నించడంతో తీవ్ర ఘర్షణ వాతావరణం నెలకొంది. ఆందోళనకారులను అడ్డుకోవడానికి పోలీసులు లాఠీఛార్జ్, వాటర్ క్యానన్లు, పదే పదే టియర్ గ్యాస్ షెల్స్ ప్రయోగించారు. ఈ ఘర్షణలో పలువురు విద్యార్థులతో పాటు భద్రతా సిబ్బందికి కూడా గాయాలయ్యాయి. ఈ క్రమంలో, అసెంబ్లీ వద్ద జరిగిన హింస, విధ్వంసం, శాంతిభద్రతల విఘాతంపై పోలీసులు తీవ్రంగా స్పందించారు. ఈ ఘటనకు సంబంధించి ముందస్తు అనుమతి లేకుండా ఆందోళన నిర్వహించడం, పోలీసులపై రాళ్లు రువ్వడం వంటి తీవ్ర ఆరోపణలతో 100 మంది కీలక నాయకులతో పాటు మరో 500 మంది విద్యార్థులపై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు.

## ప్రభుత్వ నిర్లక్ష్యంతో ఆగిన కళ్యాణలక్ష్మి

రేవంత్ రెడ్డి ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి, సంక్షేమ పథకాల పట్ల అనుసరిస్తున్న దగాకోరు విధానాల వల్లే పేదింటి ఆడపిల్లలకు ఆసరాగా నిలిచే 'కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్' పథకాలపై హైకోర్టుస్టే విధించిందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఆరోపించారు. ఇది రాష్ట్ర ప్రభుత్వ అసమర్థతను రుజువు చేసిందని మండిపడ్డారు. పేద వర్గాలకు ఈ పథకాల ఫలాలు అందకూడదనే దుర్బుద్ధితో, నిధులను ఎగ్గొట్టే కుట్రతోనే కాంగ్రెస్ ప్రభుత్వం కావాలని కోర్టు వ్యవహారాల్లో అలసత్వం వహించిందని విమర్శించారు. హైకోర్టులో దాఖలైన పిటిషన్ పై కౌంటర్ దాఖలు చేస్తామని గతంలో అడ్వొకేట్ జనరల్ స్పష్టం చేసినప్పటికీ, న్యాయస్థానం పలుమార్లు అవకాశం ఇచ్చినా ప్రభుత్వం కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేయకపోవడం బాధ్యతారాహిత్యానికి ప్రత్యక్ష నిదర్శనమని ధ్వజమెత్తారు. గత ఎన్నికల సమయంలో కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ లబ్దిదారులకు ఆర్థిక సాయంతో పాటు అదనంగా తులం బంగారం ఇస్తామని రంగుల హామీలు ఇచ్చిందని గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చిన తరువాత తులం బంగారం ఇవ్వకపోగా పథకాన్ని కూడా ఎగ్గొట్టే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన ప్రజాదరణ పొందిన పథకాలను పూర్తిగా రూపుమాపే కుట్రలో భాగంగానే ప్రభుత్వం ఇలాంటి నాటకాలకు తెరలేపుతోందని దుయ్యబట్టారు. 2014 నుంచి బీఆర్ఎస్ హయాంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, ఈబీసీ వర్గాలకు రూ. 13 వేల కోట్లకు పైగా వెచ్చించి లక్షలాది మంది ఆడబిడ్డల పెళ్లిళ్లకు కొండంత అండగా నిలిచామని పేర్కొన్నారు. ?ప్రభుత్వం ఇప్పటికైనా నిద్రమత్తును వీడి, వచ్చే విచారణ గడువైన సెప్టెంబరు 9 లోగా ఉన్నత న్యాయస్థానంలో బలమైన కౌంటర్ పిటిషన్ దాఖలు చేయాలని డిమాండ్ చేశారు. అవసరమైతే చట్టసభల ద్వారా ప్రత్యేక చట్టబద్ధత కల్పించి స్టే ఎత్తివేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. లబ్దిదారులకు వెంటనే నిధులు విడుదలయ్యే వరకు బీఆర్ఎస్ పార్టీ ప్రజాక్షేత్రంలోనూ, చట్టసభల్లోనూ పోరాడుతుందని హెచ్చరించారు.

## త్వరలో కోల్ ఎక్స్ఛేంజ్ ఏర్పాటు

త్వరలో కోల్ ఎక్స్ఛేంజ్ ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. దీనివల్ల విద్యుత్ ఉత్పత్తి వ్యయం తగ్గి వినియోగదారులకు తక్కువ ధరకు విద్యుత్ అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంటుందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం 2018 నుంచి బొగ్గు ధరలను పెంచలేదని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. అదే విధంగా సిమెంట్, స్టీల్ వంటి రంగాలకు సంబంధించిన ధరల విషయంలోనూ పెరుగుదలను నియంత్రించే చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. మినరల్స్ అంశంలో రాష్ట్రాలపై కేంద్ర ప్రభుత్వం పెత్తనం చేయబోదని కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు. పన్నులు, సెస్‌ల విషయంలోనూ కేంద్రం జోక్యం చేసుకోదని తెలిపారు. రాష్ట్రాలకు ఉన్న హక్కులు, అధికారాలను గౌరవిస్తూనే ఖనిజ రంగ అభివృద్ధికి కేంద్రం సహకరిస్తుందని చెప్పారు. దేశంలో మినరల్స్ ఉత్పత్తిని పెంచేందుకు కేంద్ర ప్రభుత్వం పలు చర్యలు చేపడుతోందని కిషన్‌రెడ్డి తెలిపారు.

## స్ప్రైట్ తేజస్ ఎక్స్‌ప్రెస్: బ్రాండ్ పేరుతో నడవనున్న తొలి భారతీయ రైలు

భారతీయ రైల్వే చరిత్రలో ఒక సరికొత్త అధ్యాయం ఆరంభమైంది. దేశంలోనే తొలిసారిగా ఒక ప్యాసింజర్ రైలుకు ప్రైవేట్ బ్రాండ్ పేరును ఖరారు చేశారు. లక్నో-ఢిల్లీ-లక్నో మార్గంలో నడిచే తేజస్ ఎక్స్‌ప్రెస్, ప్రముఖ శీతల పానీయాల బ్రాండ్ 'స్ప్రైట్'తో కుదుర్చుకున్న ఒప్పందం మేరకు ఇకపై 'స్ప్రైట్ తేజస్ ఎక్స్‌ప్రెస్'గా ప్రయాణికులకు సేవలు అందించనుంది.

## కూటమి అభివృద్ధిపై ఇంటింటి ప్రచారం

ఈ సందర్భంగా హోం మంత్రి ఇంటింటి ప్రచారం చేశారు. గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజలకు వివరించారు. అనంతరం ఇటీవల మృతిచెందిన విద్యార్థి వరహాలు బాబు కుటుంబ సభ్యులను పరామర్శించారు. వరహాలు బాబు కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఆ విద్యార్థి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటానని హోం మంత్రి అనిత భరోసా ఇచ్చారు.

## ఇవాళ జైలులో నన్ను కూడా అవమానించారు: జగన్

రాష్ట్రంలో అధికార దుర్వినియోగం ఏ స్థాయిలో ఉందో చెప్పడానికి ఆలూరు ఎమ్మెల్యే విరూపాక్షి అరెస్టు ఘటనే నిలువెత్తు నిదర్శనమని వైసీపీ అధినేత జగన్ అన్నారు. కర్నూలు జిల్లా జైలులో రిమాండ్‌లో ఉన్న ఎమ్మెల్యే విరూపాక్షిని గురువారం ఆయన ములాఖత్‌లో భాగంగా కలిశారు. అనంతరం జైలు బయట మీడియాతో మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి చంద్రబాబు 'రెడ్ బుక్' రాజ్యాంగాన్ని అమలు చేస్తూ, ప్రతిపక్ష నేతలపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.తాను ఇవాళ జైలుకు వస్తే తనను కూడా అవమానించే ప్రయత్నం చేశారని జగన్ ఆవేదన వ్యక్తం చేశారు. "ఒక మాజీ ముఖ్యమంత్రిగా వచ్చిన నన్ను లోపల కూర్చోబెట్టి ఫోటో తీయకుండా, గ్రిల్స్ బయట నిలబెట్టి ఫోటో తీశారు. ఇది చంద్రబాబు శాడిస్టిక్ మనస్తత్వానికి నిదర్శనం. మా హయాంలో పీపుల్ ఫ్రెండ్లీ పోలీస్ స్టేషన్లు తీసుకొస్తే, వీళ్లు అవమానించే సంస్కృతిని తెచ్చారు" అని అన్నారు.ప్రభుత్వాలు శాశ్వతం కాదని చంద్రబాబు గుర్తుంచుకోవాలని జగన్ హెచ్చరించారు. "ఈరోజు మీరు ఏ తప్పుడు విత్తనాలు నాటుతున్నారో, అవే రేపు మహావృక్షాలై మిమ్మల్ని రెండింతలుగా చుట్టుకుంటాయి. ఈ కక్ష సాధింపు రాజకీయాలు మానుకోకపోతే తీవ్ర పరిణామాలు తప్పవు" అని జగన్ హెచ్చరించారు. సమయం వేగంగా గడిచిపోతుందని, ఈ దుర్మార్గపు పాలనకు ప్రజలు త్వరలోనే చరమగీతం పాడతారని ఆయన వ్యాఖ్యానించారు. "ఈ వెన్నుపోటు పార్టీ పాలనలో బాధితులే నిందితులుగా మారుతున్నారు. దాడికి గురైన వారిపైనే కేసులు పెడుతున్నారు. ప్రభుత్వాన్ని ప్రశ్నించిన వారిని అక్రమంగా అరెస్టు చేస్తున్నారు. దీనికి విరూపాక్షి ఉదంతమే ప్రబల ఉదాహరణ" అని జగన్ పేర్కొన్నారు. ఆగస్టు 1న చిప్పగిరి మండలం సంగాల గ్రామంలో తమ పార్టీ కార్యకర్త గిరి తనపై దాడి జరుగుతోందని, రక్షించమని రాత్రి 7:45 గంటలకు ఎమ్మెల్యే విరూపాక్షికి ఫోన్ చేసి, వీడియోలు పంపాడని జగన్ ఆధారాలను చూపుతూ వివరించారు. వెంటనే ఎమ్మెల్యే స్థానిక ఎస్పైకి 7:47 గంటలకు ఫోన్ చేసి సమాచారం ఇచ్చినా పోలీసులు స్పందించలేదన్నారు. పైగా, కార్యకర్తను కాపాడటానికి వెళ్లిన ఎమ్మెల్యేపై దాడి చేశారని, ఆయన తమ్ముడి చేయి విరగ్గొట్టారని ఆరోపించారు. దాడికి గురైన విరూపాక్షి ఫిర్యాదును పోలీసులు తీసుకోకపోగా, అర్ధరాత్రి 2:45 గంటలకు వందల మంది పోలీసులు దొంగల్లా ఆయన ఇంటిపై పడి, తలుపులు, సీసీ కెమెరాలు ధ్వంసం చేసి, ఒక ఉగ్రవాదిని పట్టుకున్నట్లు అరెస్టు చేశారని జగన్ మండిపడ్డారు. గంటల వ్యవధిలోనే ఎమ్మెల్యేపై, ఆయన కుటుంబ సభ్యులు, బంధువులు కలిపి మొత్తం 38 మందిపై మూడు వేర్వేరు అక్రమ కేసులు బనాయించి జైల్లో పెట్టారని తెలిపారు. ఒకే వ్యక్తి పేరును ఎఫ్ఐఆర్‌లో రెండుసార్లు చేర్చడం చూస్తే, కేసు ఎంత కట్టుకథో అర్థమవుతోందన్నారు. ఈ ప్రభుత్వం బీసీ, మైనారిటీ వర్గాల నాయకత్వాన్ని అణిచివేసేందుకు కుట్ర చేస్తోందని జగన్ ఆరోపించారు. మాజీ మంత్రి అప్పలరాజు కుమారుడి బైక్ యాక్సిడెంట్‌ను హత్యాయత్నంగా చిత్రీకరించడం, మాజీ ఎమ్మెల్యే ముస్తఫాపై కిడ్నాప్ కేసు పెట్టడం, కారుమూరు సునీల్‌పై అక్రమ కేసులు బనాయించడం వంటివి ఇందులో భాగమేనని విమర్శించారు.

## మోదీ, రాహుల్ గాంధీ సభలో ఉండగా..

## పార్లమెంట్ చరిత్రలో కొత్త అధ్యాయం!

రాజ్యసభ కూడా జాతీయ గేయంతోనే సమావేశాలను ముగించింది. దీంతో పార్లమెంట్ చరిత్రలో కొత్త అధ్యాయం నమోదైంది.'వందేమాతరం'కు చట్టబద్ధ రక్షణ కల్పించిన కొద్ది రోజులకే ఈ పరిణామం చోటుచేసుకోవడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ గేయాన్ని ఉద్దేశపూర్వకంగా అడ్డుకోవడం, పాడకుండా నిరోధించడం నేరంగా పరిగణించేలా కొత్త చట్టం తీసుకొచ్చారు. కేంద్ర హోంశాఖ జనవరి 28న 'వందేమాతరం' ఆలాపనపై మార్గదర్శకాలు జారీ చేసింది. రాష్ట్రపతి రాక, త్రివర్ణ పతాక ఆవిష్కరణ, గవర్నర్ల ప్రసంగాలు వంటి సందర్భాల్లో ఆరు చరణాలు ఆలపించాలని అందులో సూచించింది. అయితే వర్షాకాల సమావేశాలు మాత్రం తీవ్ర రాజకీయ వేడితో సాగాయి. జులై 20న సమావేశాలు ప్రారంభమైనప్పటి నుంచి పలు అంశాలపై అధికార, విపక్షాల మధ్య వాగ్వాదాలు జరిగాయి. సభా కార్యక్రమాలు పలుసార్లు స్తంభించాయి. చివరి రోజు కూడా విపక్ష సభ్యులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. పార్లమెంట్ ప్రాంగణంలోని మకర ద్వారం వద్ద బీజేపీ, విపక్షాలు వేర్వేరుగా నిరసనలు చేపట్టాయి. ఈ గందరగోళం మధ్యే 'వందేమాతరం'తో సభ ప్రారంభం కావడం ఈ సమావేశాల చివరి రోజుకు ప్రత్యేక గుర్తింపుగా నిలిచింది.

## ఢిల్లీ ఎయిర్‌పోర్ట్‌లో కలకలం..

ఢిల్లీలోని ఇందిరా గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఓ వింత ఘటన చోటుచేసుకుంది. హైదరాబాద్‌కు విమానంలో బయలుదేరిన ఒక ప్రయాణికుడి హ్యాండ్ బ్యాగేజీలో జంతువు పుర్రె లభించడం తీవ్ర కలకలం రేపింది. అప్రమత్తమైన భద్రతా సిబ్బంది అతడిని అదుపులోకి తీసుకుని, పోలీసులకు అప్పగించారు.

వివరాల్లోకి వెళితే, ఆగస్టు 10న విమానాశ్రయంలో సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ (జుూఖీ) సిబ్బంది సాధారణ భద్రతా తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో హైదరాబాద్ వెళ్లేందుకు సిద్ధమైన ఒక ప్రయాణికుడి హ్యాండ్ బ్యాగును స్కానింగ్ చేయగా, అందులో అనుమానాస్పద వస్తువులు ఉన్నట్లు గుర్తించారు. బ్యాగును తెరిచి పరిశీలించగా, లోపల ఒక పుర్రె, ఒక మంత్రదండం వంటి వస్తువులు కనిపించాయి. దీనిపై సిబ్బంది ప్రయాణికుడిని ప్రశ్నించగా, అది కోతి పుర్రె అని సమాధానమిచ్చాడు.

## జగన్ పర్యటనలో అడుగడుగునా ఉల్లంఘనలు

జాతీయ రహదారిపై డీజే పెట్టుకుని బైక్‌లతో స్టంట్స్ చేస్తూ జనానికి చుక్కలు చూపించారు. ట్రాఫిక్ జామ్‌తో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. కర్నూలు జిల్లా కారాగారంలో ఉన్న ఆలూరు వైకాపా ఎమ్మెల్యే విరూపాక్షిని పరామర్శిం చేందుకు జగన్ ఓర్వకల్లు విమానాశ్రయానికి చేరుకున్నారు. అనుమతులు లేకపోయినా అక్కడి నుంచి భారీ ర్యాలీతో కర్నూలు బయల్దేరారు. దీంతో పలు వాహనాల రాకపోకలు స్తంభించాయి. ర్యాలీకి అనుమతి లేదని పోలీసులు హెచ్చరించినా.. వైకాపా నాయకులు ఖాతరు చేయకుండా భారీ జనసమీకరణ చేసినట్టు సమాచారం. జగన్ కాన్వాయ్ తొందరగా వెళ్లాలని రూరల్ సీఐ చంద్రబాబు కోరగా.. వైకాపా కార్యకర్తలు వాగ్వాదానికి దిగారు. ఆయన వాహనానికి అడ్డుగా నిలిచి ఆందోళన చేపట్టారు.

## లంచంపై నీతులు చెప్పి.. కోటి లంచం ఆరోపణల్లో చిక్కుకున్న ఐపీఎస్ ట్రైనీ

లంచం తీసుకోవడం ఎంత తప్పో వివరిస్తూ ఒకప్పుడు ఇంటర్వ్యూలో మాట్లాడిన ఐపీఎస్ ట్రైనీ అధికారి, ఇప్పుడు ఏకంగా కోటి రూపాయల లంచం ఆరోపణల్లో చిక్కుకున్నారు. ఈ ఆరోపణల నేపథ్యంలో ఆయన పాత వీడియో ఒకటి సోషల్ మీడియాలో మళ్లీ వైరల్ అవుతోంది. ఈ సంఘటన ఛత్తీస్‌గఢ్‌లో చర్చనీయాంశంగా మారింది. వివరాల్లోకి వెళితే.. ఛత్తీస్‌గఢ్ కేడర్‌కు చెందిన 2022 బ్యాచ్ ఐపీఎస్ ట్రైనీ రాహుల్ బన్సల్, అసిస్టెంట్ సబ్-ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్ కుమార్ రాథోడ్, కానిస్టేబుల్ అన్షుల్ శర్మలపై ఢిల్లీలోని ప్రత్యేక సీబీఐ కోర్టులో ఫిర్యాదు నమోదైంది. సైబర్ ఫ్రాడ్ కేసుకు సంబంధించిన ఒక వ్యవహారాన్ని సెటిల్ చేయడానికి వీరు రూ.1 కోటి లంచం డిమాండ్ చేసి, తీసుకున్నారని ఫిర్యాదులో ఆరోపించారు. ఈ మొత్తాన్ని 2026 మే నెలలో రెండు విడతలుగా, రూ. 50 లక్షల చొప్పున హవాలా మార్గంలో చెల్లించినట్లు పేర్కొన్నారు. ఈ ఫిర్యాదుపై స్పందించిన కోర్టు, ఛత్తీస్‌గఢ్ డీజీపీ, సీబీఐ డైరెక్టర్ నుంచి యాక్షన్ టేకన్ రిపోర్ట్ (ఏటీఆర్) కోరింది. ఈ ఆరోపణల నేపథ్యంలో రాహుల్ బన్సల్ సివిల్ సర్వీసెస్ కోసం సిద్ధమవుతున్న సమయంలో రికార్డ్ చేసిన ఒక మాక్ ఇంటర్వ్యూ వీడియో ఇప్పుడు మళ్లీ తెరపైకి వచ్చింది. ఆ వీడియోలో తన సోదరుడికి జనన ధ్రువీకరణ పత్రం కోసం ఒక పంచాయతీ అధికారికి రూ. 500 లంచం ఇవ్వాల్సి రావడం తనను ఎంతో బాధించిందని ఆయన పేర్కొన్నారు. సుర్గుజా జిల్లాలో సిటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్‌గా తొలి ఫీల్డ్ పోస్టింగ్‌లో ఉండగా బన్సల్‌పై ఈ ఆరోపణలు రావడం గమనార్హం. ప్రస్తుతం ఈ ఫిర్యాదు విచారణ దశలో ఉందని, ఆయనపై వచ్చిన ఆరోపణలు ఇంకా నిరూపితం కాలేదని స్పష్టమవుతోంది.

## ఏనుగులు జీవవైవిధ్యానికి కాపలాదారులు..

ఏనుగులు కేవలం అడవులకే పరిమితం కాకుండా జీవవైవిధ్యానికి కాపలాదారులుగా, దేశ సంస్కృతి, వారసత్వానికి ప్రతీకలుగా నిలుస్తున్నాయని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. విశాఖపట్నంలో నిర్వహించిన ప్రపంచ ఏనుగుల దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, వన్యప్రాణుల సంరక్షణ, మానవ-ఏనుగుల సంఘర్షణ నివారణపై కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రధాని మోదీ నాయకత్వంలో దేశవ్యాప్తంగా ఏనుగుల సంరక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టడం వల్ల, 2014 నుంచి ఏనుగుల రిజర్వుల సంఖ్య 26 నుంచి 33కు పెరిగిందని, అలాగే 150 ఏనుగుల కారిడార్లను గుర్తించి రక్షణ కల్పిస్తున్నామని తెలిపారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో 132 నుంచి 142 వరకు అడవి ఏనుగులు ఉన్నాయని వెల్లడించారు. పలమనేరు, పార్వతీపురం మన్యం ప్రాంతాల్లో ప్రధాన సమస్యగా మారిన మానవ-ఏనుగుల సంఘర్షణను అరికట్టేందుకు కర్ణాటక ప్రభుత్వంతో కలిసి పనిచేస్తున్నట్లు చెప్పారు. అందులో భాగంగా కర్ణాటక నుంచి నాలుగు కుంకీ ఏనుగులను తీసుకువచ్చి ముసలివాగు వద్ద ప్రత్యేక శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేశామని, వీటి సహాయంతో 50కి పైగా ఆపరేషన్లు నిర్వహించి మానవ మరణాలను 70 శాతం వరకు తగ్గించగలిగామని స్పష్టం చేశారు. అంతేకాకుండా, రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 'హనుమాన్' కార్యక్రమంలో భాగంగా ర్యాపిడ్ రెస్పాన్స్ వాహనాలతో పాటు ఏడు ప్రత్యేక వన్యప్రాణుల అంబులెన్స్‌లను అందుబాటులోకి తెచ్చామని తెలిపారు. వీటి ద్వారా ఇప్పటివరకు 200కు పైగా వన్యప్రాణులను రక్షించడంతో పాటు 30కి పైగా ప్రత్యేక ఆపరేషన్లు విజయవంతంగా నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఏనుగుల సంరక్షణ అనేది కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదని, ప్రజలందరి భాగస్వామ్యంతో ఒక ప్రజా ఉద్యమంగా మారాలని పవన్ కల్యాణ్ పిలుపునిచ్చారు.

## పాపం గణేష్ ..

# చదువు కోసం పాట్లు



లింగాపురం గ్రామం నుండి బండి ఆత్మకూరుకు చేరేందుకు ఆర్టీసీ బస్సులో గణేష్ ప్రయాణం చేయాల్సి ఉంటుంది. లింగాపురం గ్రామం తో పాటు జిసి పాలెం గ్రామానికి చెందిన కొందరు యువకులు కళాశాలలోనే చదువుతున్నారు. బండి ఆత్మకూరు బస్టాండ్ నుండి కళాశాల వరకు ఒకటి పాయింట్ రెండు కిలోమీటర్ల దూరం ఉంది. బస్టాండ్ నుండి తోటి విద్యార్థులు గణేష్ ను ఎత్తుకొని వచ్చి కళాశాలలో దిగబెడతారు. శివరాజు అనే విద్యార్థి గణేష్ పై ఎక్కువ మక్కువ చూపుతాడు. కళాశాలకు గణేష్ ను తీసుకొని వచ్చేందుకు ఎక్కువ శ్రద్ధ చూపిస్తాడు. కళాశాల ప్రారంభమైన నాటినుండి ఇదే తంతు కొనసాగుతూ ఉంది.

**కలెక్టర్ పైనే ఆశలు** : తన చదువు ను కొనసాగించేందుకు గణేష్ జిల్లా కలెక్టర్ పైనే ఆశలు పెంచుకుంటున్నాడు. తాను కళాశాల వచ్చేందుకు ఓ త్రిచక్ర వాహనం కావాలని ఎన్నోమార్లు తండ్రి అధికారులకు విజ్ఞప్తి చేసుకున్నప్పటికీ ఆ ప్రయత్నం మాత్రం ఫలించలేదు. వారం రోజుల క్రితం పార్నపల్లి గ్రామంలో జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియ ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించిన నేపథ్యంలో, గణేష్ తో పాటు తండ్రి నారాయణ కూడా జిల్లా కలెక్టర్ కు తమ సమస్య గురించి చెప్పుకున్నారు. ఈ విషయంలో తప్పకుండా సహాయం చేస్తానని కలెక్టర్ హామీ ఇచ్చారని తండ్రి వల్లెపు నారాయణ పేర్కొన్నారు. గణతంత్ర దినోత్సవ వేడుకలలో నైనా గణేష్ కు త్రిచక్ర వాహనం అందుతుందో! లేదో! మరి వేచి చూద్దాం.

## ఖర్గే సభ జరిగిన చోట 'శుద్ధి'.. రాజ్యసభలో రగడ..

కేంద్ర మంత్రి జేపీ నడ్డా స్పందించారు. ఈ ఘటన దురదృష్టకరమని పేర్కొన్నారు. బీజేపీ ఇలాంటి చర్యలను సమర్థించదని స్పష్టం చేశారు. ఉత్తరాఖండ్‌లోని హల్ద్వానీ రామ్‌లీలా మైదానంలో ఆగస్టు 8న ఖర్గే 'విజయ శంఖనాద' సభ నిర్వహించారు. రెండు రోజుల తర్వాత శ్రీరామ్ సేనకు చెందిన కార్యకర్తలు అక్కడ హోమం చేసి వేదికను 'శుద్ధి' చేసినట్లు వార్తలు వచ్చాయి. దీంతో కాంగ్రెస్ తీవ్రంగా మండిపడింది. రాజ్యసభలో ఖర్గే మాట్లాడుతూ.. తన సభకు లక్షలాది మంది హాజరయ్యారని చెప్పారు. తాను ఏ మతం లేదా వర్గం గురించి మాట్లాడలేదన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపైనే మాట్లాడానని తెలిపారు. అయినా తన ప్రసంగం తర్వాత వేదికకు శుద్ధి చేయడం ఏంటని ప్రశ్నించారు. ఇది ప్రజాస్వామ్య పద్ధతేనా? రాజ్యాంగాన్ని ఎలా కాపాడుతున్నారని నిలదీశారు.ఈ ఘటనను ఖండించిన రాజ్యసభ ఛైర్మన్.. అంటరానితనం కంటే పెద్ద పాపం మరొకటి లేదని వ్యాఖ్యానించారు. బాధ్యులపై చర్యలు తీసుకోవాలని సూచించారు.ఖర్గే దళితుడు కావడంతోనే శుద్ధి చేశారని ఉత్తరాఖండ్ కాంగ్రెస్ అధ్యక్షుడు గణేశ్ గోదియాల్ ఆరోపించారు. దీనికి బీజేపీ రాష్ట్ర నేత ఖజన్ దాస్ స్పందించారు. ఖర్గే సభలో చేసిన కొన్ని నినాదాలు సనాతన వర్గాల మనోభావాలను దెబ్బతీశాయని చెప్పారు. రామ్‌లీలా మైదానం మతపరమైన ప్రాధాన్యం ఉన్న ప్రాంతమని తెలిపారు. శుద్ధి కార్యక్రమంతో బీజేపీకి సంబంధం లేదని నడ్డా స్పష్టం చేశారు. ఘటనపై విచారణ జరుపుతామని హామీ ఇచ్చారు.

# విస్తృత ప్రచారం ద్వారా ప్రతి ఒక్కరిలో అవయవదానంపై అవగాహన కల్పించాలి






**రాష్ట్ర మంత్రి ఎన్ఎండి ఫరూక్**
**ఆగస్టు 13 'ప్రపంచ అవయవదాన దినోత్సవం' సందర్భంగా రెడ్ క్రాస్ అవగాహన పోస్టర్ల ఆవిష్కరణ**
**అవయవ దానానికి అంగీకార పత్రం అందజేసి, సెల్ఫీ పాయింట్ వద్ద సందేశమిచ్చిన మంత్రి ఎన్ఎండి ఫరూక్**

**నంద్యాల సిటీ బ్యూరో ఆగస్టు 13 ( నంది పత్రిక )** సమాజంలో ప్రచార కార్యక్రమాల ద్వారా ప్రతి ఒక్కరిలో అవయవదానంపై విస్తృత అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని రాష్ట్ర మైనారిటీ సంక్షేమ, న్యాయశాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ పిలుపునిచ్చారు. ఆగస్టు 13 'ప్రపంచ అవయవదాన దినోత్సవం' పురస్కరించుకుని రెడ్ క్రాస్ సంస్థ ఆధ్వర్యంలో ముద్రించిన ప్రత్యేక అవగాహన పోస్టర్లను నంద్యాలలోని మంత్రిగారి క్యాంపు కార్యాలయం నందు మంత్రి ఫరూక్ గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ ప్రమాదవశాత్తు లేదా అనుకోని పరిస్థితుల్లో 'బ్రెయిన్ డెడ్' కు గురైన వ్యక్తుల నుంచి సేకరించిన అవయవాల ద్వారా దాదాపు ఎనిమిది మంది బాధితుల జీవితాల్లో కొత్త వెలుగులు నింపవచ్చని తెలిపారు. ఇటువంటి మహత్తరమైన కార్యక్రమంపై సమాజంలో ప్రచారం ఊపందుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా రెడ్ క్రాస్ వారు ఏర్పాటు చేసిన 'ఐ సపోర్ట్ ఆర్గాన్ డొనేషన్' సెల్ఫీ పాయింట్ వద్ద మంత్రి ఫరూక్ స్వయంగా ఫోటో దిగి, అవయవదానం ప్రాముఖ్యతపై సందేశాన్ని ఇచ్చారు. అనంతరం తానూ అవయవదానం చేయడానికి అంగీకరిస్తూ, సంబంధిత అంగీకార పత్రాన్ని (కాన్సెంట్ ఫారం) పూర్తి చేసి రెడ్ క్రాస్ ప్రతినిధులకు అందజేశారు. అవయవ దానంపై ప్రజల్లో చైతన్యం తెచ్చేందుకు నిరంతరం కృషి చేస్తున్న రెడ్ క్రాస్ యాజమాన్యాన్ని, సభ్యులను ఈ సందర్భంగా ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రి మాజీ సూపరింటెండెంట్, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు డాక్టర్ బాబన్, రెడ్ క్రాస్ చైర్మన్ దస్తగిరి పర్ల, కమిటీ సభ్యులు ఉస్మాన్ బాషా, డి.ఎఫ్.ఓ. అబ్దుల్, నంద్యాల టిడిపి మండల కన్వీనర్ మునగాల విశ్వనాథ్ రెడ్డి , మాజీ కౌన్సిలర్లు కొండారెడ్డి, అజ్మీర్ , అయ్యలూరు త్రిలింగేశ్వర్ రెడ్డి, ఎం కృష్ణాపురం శేఖర్ రెడ్డి , గుద్దేటి వెంకటేశ్వర్లు, ప్రసాద్ రెడ్డి తదితర ముఖ్య నేతలు, సభ్యులు పాల్గొన్నారు.

# డబ్బు సమస్యతో చదువు ఆగిపోకూడదు.





**విద్యతో ఉన్నత శిఖరాలకు చేరుకుంటారు.**
**గోళ్ళ వెంకటనారాయణ శెట్టి ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ద్వారా విద్యార్థులకు నగదు పురస్కారాలు.**

**నంద్యాల సిటీ బ్యూరో ఆగస్టు 13 ( నంది పత్రిక )** సమాజంలో ప్రతి ఒక్కరికి చదువు అవసరం...చదువుతో ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చు..పేద ,మధ్య తరగతి ప్రజలకు చదువు కొందరికి అందని ద్రాక్షగా మారిపోయింది...విద్యార్థుల్లో ఉన్నత చదువులు చదువుకోవాలన్నా ఆర్థిక సమస్యలతో కొందరు చదువు మధ్యలో నిలిపేసి పనులు చేసుకుంటున్నారు..చదువుకోవాలనే ఆశ ను కలలుగానే మారిపోతున్నాయి...కుటుంబ పరిస్థితులు..ప్రవేటు పాఠశాలలు,కళాశాలల్లో భారీగా ఫీజులు కట్టుకోలేక విద్యకు దూరం అవుతున్నారు.ప్రభుత్వ పాఠశాలలు,కళాశాలల్లో వసతులు అంతంత మాత్రమే ఉండడం,ప్రైవేటు రంగ సంస్థల లో చేరే స్తోమత కరువైంది.ఈ నేపథ్యంలోనే దేవుడు వరం ఇచ్చినట్టు కుల మతాలకు అతీతంగా విద్యార్థులకు విద్యకు చేతనైన సహాయం చేయాలని నంద్యాలకు చెందిన ప్రముఖ వ్యాపారవేత్త దివంగత గోళ్ళ వెంకటనారాయణ శెట్టి కుమారులు తమ వంతుగా విద్యార్థులకు ప్రతి ఏటా కొంత మంది విద్యార్థులకు కొంత నగదు ఇస్తూ వారికి కాసింత చేయూత ఇచ్చేందుకు ముందుకు వచ్చారు. గొల్ల కుటుంబం అంటేనే ప్రతిఫలం ఆశించకుండా సేవ చేసే గుణం ఆ కుటుంబంలో అందరికీ ఉంది.గోళ్ళ వెంకటనారాయణ శెట్టి నలుగురు కుమారులు వారిలో ఇద్దరు ఎరువుల దుకాణం,ఒకరు న్యాయవాది,మరొకరు విదేశాల్లో స్థిరపడ్డారు.నలుగురు అన్నదమ్ములు నేటికి ఆప్యాయంగా ఉంటూ శుభకార్యాలలో కలిసిపోతారు.అందరి ఆలోచనలు ఒకటే కావడంతో తండ్రి పేరుమీద అందరికీ ఉపయోగపడేవిధంగా చేయాలని ఆలోచన చేశారు.వారి తండ్రి గొల్ల వెంకటనారాయణ శెట్టి పేరు మీద 2007 లో ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ఏర్పాటుచేశారు.కులమతాలకు అతీతంగా అవసరం ఉన్న విద్యార్థులకు ప్రతి ఏటా విద్యార్థులకు విద్యకు అవసరమయ్యే కొంత నగదు ఇస్తూ వారికి వేడి నీళ్లలో చన్నీళ్ళలా ఆసరా ఇస్తూ వస్తున్నారు.పైసా ఖర్చు చేయకుండా ఫ్రీ గా ఫోటోలు,వీడియోలకు పోజులు ఇచ్చే సమాజంలో లక్షలు ఇస్తూ ప్రచారం వద్దు అనే కుటుంబం వీరు తప్ప ఎవరు కనిపించడం లేదు.2007 నుంచి నేటి వరకు తమకు చేతనైన వరకు ప్రతి ఏటా 4 నుంచి 5 లక్షలు విద్యార్థులకు సహాయం చేసే ఈ కుటుంబం ఏడాది నుంచి ఎందరో విద్యార్థులకు గతంలో ఇచ్చిన మాదిరి కాకుండా మరింత ఎక్కువ మొత్తంలో ఇస్తున్నారు.ఈ నేపథ్యంలో గోళ్ళ వెంకటనారాయణ శెట్టి ఎడ్యుకేషనల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో గురువారం ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో నంద్యాల పట్టణంలోని వివిధ గ్రూపుల్లో 2026 పబ్లిక్ పరీక్షల్లో అధిక మార్కులు సాధించిన విద్యార్థినులకు ట్రస్ట్ చైర్మెన్ గోళ్ళ సుదర్శనం శెట్టి విద్యార్థినులకు ఒకొక్కరికి 1500 నగదు పురస్కారంతో పాటు మెమెంటో అందించారు.ఈ సందర్భంగా గోళ్ళ సుదర్శనం శెట్టి మాట్లాడుతూ డబ్బు లేక ఎందరో విద్యార్థులు చదువు ఆపేసి కూలి పనులకు వెళ్లడం చూసిన విషయాన్ని గుర్తు చేశారు.డబ్బులు లేక చదువు ఆపేయకుండా మా కుటుంబ సభ్యులం అందరము కలిసి మాకు చేతనైన సహాయం విద్యార్థులకు చేయాలని మా తండ్రి గారి పేరిట ఒక ట్రస్ట్ ఏర్పాటు చేసి మాకు చేతనైన సహాయం చేస్తున్నామని,మరి కొందరు ముందుకు వస్తె విద్యార్థులు చదువు మధ్యలో నిలిపి వేయరు అన్నారు.మెరిట్ విద్యార్థులకు ఆపద్బాంధవ ట్రస్టు ద్వారా ఉన్నత చదువులకు సహాయం అందిస్తామని పేర్కొన్నారు.రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షులు దస్తగిరి మాట్లాడుతూ అవయవ దానం పై అవగాహన కల్పించారు.అనంతరం రిటైర్డ్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్. మురళీ కృష్ణ,కళాశాల ఇంచార్జి ప్రిన్సిపల్ అల్లాన్న లత లు గోళ్ళ సుదర్శనం శెట్టి నీ ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ గోళ్ళ కుటుంబం అంటేనే సేవకు ప్రతిరూపమని,ప్రచారాలకు దూరంగా ఉంటూ విద్యార్థుల భవిషత్తు ఆలోచించే గొప్ప మనసున్నవారన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.





## ఖాజీపేట సమీకృత సంక్షేమ వసతి గృహంలో కనీస వసతులు కరువు

**విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి: ఏఐవైఎఫ్**

**కడప నంది పత్రిక ప్రతినిధి ఆగష్టు 13** ఖాజిపేటలోని సమీకృత సంక్షేమ వసతి గృహ సముదాయంలో విద్యార్థులు కనీస వసతులు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఏఐవైఎఫ్ నియోజకవర్గ అధ్యక్షుడు బుడ్డొల్ల శ్రీకాంత్ తెలిపారు. వసతి గృహంలో నెలకొన్న సమస్యలను అధికారులు వెంటనే పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. సమీకృత సంక్షేమ వసతి గృహంలోని బాత్రూమ్‌ల పరిస్థితి దారుణంగా ఉందని, పలు బాత్రూమ్‌లకు తలుపులు సక్రమంగా లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని శ్రీకాంత్ పేర్కొన్నారు. బాత్రూమ్‌లకు వెళ్లేందుకు కంపచెట్లు, పొదల మధ్య నుంచి వెళ్లాల్సిన పరిస్థితి ఉందని, దీనివల్ల విద్యార్థుల భద్రత, ఆరోగ్యం, గౌరవానికి ముప్పు ఏర్పడే అవకాశం ఉందన్నారు. విద్యార్థులతో నీళ్లు మోయించడం, వంట పనులు చేయించడం, భోజనం వడ్డించడం వంటి పనులు చేయిస్తున్నారనే ఫిర్యాదులు తమ దృష్టికి వచ్చాయని తెలిపారు. విద్యార్థులు చదువుపై దృష్టి పెట్టాల్సిన సమయంలో వారితో ఇలాంటి పనులు చేయించడం సరికాదన్నారు. దీనిపై అధికారులు వెంటనే విచారణ చేపట్టి వాస్తవాలను తేల్చాలని డిమాండ్ చేశారు. వసతి గృహంలోని బాత్రూమ్‌లు, తలుపులు, భవనం, తాగునీరు, పరిశుభ్రత, విద్యార్థుల వసతి తదితర మౌలిక సదుపాయాలను అధికారులు పరిశీలించి అవసరమైన మరమ్మతులు చేపట్టాలని కోరారు. విద్యార్థులకు సురక్షితమైన, పరిశుభ్రమైన వాతావరణం కల్పించాలని అన్నారు. విద్యార్థులతో పనులు చేయిస్తున్నారనే ఆరోపణలు నిజమని తేలితే వార్డెన్, సంబంధిత సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఏఐవైఎఫ్ డిమాండ్ చేసింది. విద్యార్థులకు తాగునీరు, పరిశుభ్రమైన మరుగుదొడ్లు, సరైన తలుపులు, మెరుగైన నివాస సదుపాయాలు వెంటనే కల్పించాలని శ్రీకాంత్ కోరారు. విద్యార్థుల సమస్యలను అధికారులు నిర్లక్ష్యం చేస్తే ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామని బుడ్డొల్ల శ్రీకాంత్ హెచ్చరించారు.



## నూతన బేకరీ ప్రారంభోత్సవం చేసిన వెల్లాల లలితమ్మ



**ఆదోని నంది పత్రిక ప్రతినిధి** ఆదోని పట్టణంలో గురువారం 35వ వార్డు అమరావతి నగర్ కాలనీలో వీరేంద్ర కొత్తగా ఏర్పాటు చేసుకున్న బేకరీ మరియు ఫాస్ట్ ఫుడ్ సెంటరును మున్సిపల్ మాజీ కౌన్సిలర్ వెల్లాల లలితమ్మ చేతులమీదుగా ప్రారంభోత్సవం చేయడం జరిగింది.ఈ సందర్భంగా లలితమ్మ మాట్లాడుతూ వీరేంద్ర నూతనముగా ఏర్పాటు చేసుకున్న బేకరీలో అన్ని రకాల బేకరీ తినుబండారాలు మరియు నాణ్యమైన సరుకులతో తయారు చేసే ఫాస్ట్ ఫుడ్ లభిస్తాయని.వీరేంద్ర కూడా బాగా శ్రద్ధపెట్టి నాణ్యమైన తినుబండారాలు, కల్తీలేని నూనెతో పాటుగా నాణ్యమైన సరుకులు వాడుతూ మన కాలనీ ప్రజలకు అందించాలని లలితమ్మ సూచనలు చేసారు.ఈ కార్యక్రమములో బిజెపి నాయకులు వెల్లాల మధుసూధనశర్మ,పరుశురాం మరియు కాలనీ వాసులు పాల్గొన్నారు.

## నంద్యాల తెలుగంగ బిల్డింగ్ మరమ్మత్తుల కోసం మంత్రి ఎన్ఎండి. ఫరూక్ గారికి వినతిపత్రం సమర్పించిన సిబ్బంది



**నంద్యాల సిటీ బ్యూరో ఆగస్టు 13 ( నంది పత్రిక )** నంద్యాలలోని తెలుగంగ ప్రాజెక్ట్ కార్యాలయ భవన మరమ్మత్తు పనులను త్వరితగతిన చేపట్టాలని కోరుతూ గురువారం నంద్యాలలోని మంత్రి గారి క్యాంపు కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ గారికి తెలుగంగ కార్యాలయ సిబ్బంది వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ ను కలిసిన సిబ్బంది, తెలుగంగ బిల్డింగ్ ప్రస్తుత పరిస్థితిని, అత్యవసరంగా చేపట్టాల్సిన మరమ్మత్తుల వివరాలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. భవన నిర్వహణ లేకపోవడంతో ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరించి, అవసరమైన నిధులు మంజూరు చేసి సమస్యను పరిష్కరించాలని కోరారు. వినతిపత్రం స్వీకరించిన మంత్రి ఎన్ఎండి ఫరూక్ సానుకూలంగా స్పందించారు. సంబంధిత అధికారులతో మాట్లాడి భవన మరమ్మత్తుల ప్రక్రియ త్వరలోనే పూర్తయ్యేలా చూస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగంగ కార్యాలయ సిబ్బంది అర్జున్ నాయక్, వై . యన్.వి.ప్రసాద్, నాగమల్లేశ్వరరావు, త్రిలోచన్, బాబు, వెంకటన్న, శాస్త్రి, కిషోర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## దేశ రక్షణ కోసం ప్రాణాలర్పించిన వీర జవాన్లను స్మరించుకొటకు "అమర్ జవాన్" స్థూప నిర్మాణానికి కాస్త జాగా చూపండి

**నంద్యాల మాజీ సైనికుల వినతి**



**నంద్యాల సిటీ బ్యూరో ఆగస్టు 13 ( నంది పత్రిక )** దేశం రక్షణ కోసం అహర్నిశలు శ్రమిస్తు ప్రాణ త్యాగాలు చేసే వీర జవాన్లకు స్మరిస్తూ, నివాళి అర్పించాల్సిన బాధ్యత ప్రతి దేశవాసిది. దేశ సరిహద్దులో ఎందరో సైనికులు ప్రాణాలు ఫణంగా పెట్టి దేశ రక్షణలో నిమగ్నమై ఉన్నారు కాబట్టి మనం ఇక్కడ స్వేచ్ఛా వాయువులు తీసుకోగలుగుతున్నాము. ఎందరో సైనికులు దేశం కోసం ప్రాణాలు అర్పిస్తున్నారు. అటువంటి వారికి మననం చేసుకుంటూ అమరులైన వీర జవాన్లకు నివాళి అర్పించుటకు నంద్యాలలో "వీర జవాన్" స్థూపం నిర్మించుటక ఏదైనా సెంటర్ కార్నర్ లో స్థలం చూపవలసిందిగా జిల్లా కలెక్టర్, రాష్ట్ర మంత్రివర్యులు, పార్లమెంటు సభ్యురాలికి, జాయింట్ కలెక్టర్ , ఎస్పి, డీఆర్వో , ఆర్డిఓ, మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం ఇచ్చి ఉన్నామని అసోసియేషన్ వారు బాధా తప్తంగా విన్నవించారు.చామకాల్వా సెంటర్, పొగాకు కంపెనీ, రైల్వే స్టేషన్ వద్ద పోస్ట్ ఆఫీస్, జీవి మాల్, పద్మావతి నగర్ సర్కిల్ లేదా అనువైన చోట ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు, అధికారులు స్పందించి స్వాతంత్ర్య దినోత్సవం రోజు గౌరవంగా తగిన స్థలం కేటాయించి ప్రకటించాలని ది నంద్యాల ఎక్స్ సర్విస్మెన్ వేల్ఫర్ అసోసియేషన్ వినతి చేస్తుందని అసోసియేషన్ అధ్యక్షులు మాజి హనరరీ సుబేదార్ మేజర్ ఎన్ సి రంగనాయకులు, ప్రధాన కార్యదర్శి మాజి నాయబ్ సుబేదార్ పీహెచ్ సి గురువయ్య , రామరాజు, జైరావు, రవీంద్రనాథ్, శ్రీనివాసులు, హుసేన్ బాషా, సలహాదారులు విశ్రాంత మేజర్ డా. బి. సంతోష్, దేవరాజ్, ఎస్ఎం బాషా, శివముని రెడ్డి తదితర సభ్యులు మీడియా సమావేశంలో పాల్గొన్నారు.

## వైసిపి హయాంలోని గ్రూప్ వన్ అక్రమాలు ఉద్యోగుల పేరుతో నిరుద్యోగులకు ఎంతో ద్రోహం చేశారు.

**నంది ప్రతినిధి, ఆగస్టు 13, కడప జిల్లా.** కోర్టుకు సీటు సమర్పించిన నివేదిక చూస్తే గ్రూప్ వన్ అక్రమాలు తెలుస్తాయి ఎప్పుడు ఇంత దారుణంగా జవాబు పత్రాలు మూల్యం కనశీ జరగలేదు. సీట్ హైకోర్టు సమర్పించిన నివేదికను ప్రతి ఒక్కరు చూడాలి నిరుద్యోగులకు చేసిన మోసంపై గొడ్డలి పార్టీని ప్రతి ఒక్కరు నిలదీయాలి ద్రోహాన్ని కప్పిపుచ్చుకున్న డిఎస్పి పై విషం కక్కుతున్నారు జగన్ హయాంలోని నిర్వహించిన గ్రూప్ వన్ పరీక్షలు తిరిగిన అక్రమాలపై సీటు తమ రిపోర్టును హైకోర్టుకు సమర్పించింది పాతరేసి, వారి అవకాశాలను దెబ్బతీసిన జగన్ ఇప్పుడు ఎంతో పారదర్శకంగా జరిగిన మెగా డిఎస్సీ నియామకాలపై రచ్చ చేస్తున్న విడ్డూరం

## అవివాహిత మహిళ అదృశ్యం



**బండి ఆత్మకూరు నంది పత్రిక ఆగస్టు 13 :** బండి ఆత్మకూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని సంత జూటూరు గ్రామానికి చెందిన నల్ల బోతుల సుంకులు(20) అనే అవివాహిత మహిళ బుధవారం రాత్రి. గ్రామంలో నీ జగనన్న కాలనీలో నివసిస్తున్న సుంకులు తనకు పెళ్లి ఇష్టం లేదని ఇంట్లో నుంచి వెళ్లిపోయిందని తల్లి చౌడమ్మ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు బండి ఆత్మకూరు పోలీస్ స్టేషన్లో గురువారం సాయంత్రం కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్సై జగన్మోహన్ పేర్కొన్నారు.

# "నంద్యాల కోట వీధిలో ఇంటింటికి టీడీపీ కార్యక్రమం నిర్వహించిన ఎన్.ఎం.డి.ఫిరోజ్"





## ప్రజల ముంగిటకే సంక్షేమం.. అభివృద్ధి ఇంటింటికి తెలుగుదేశం

**నంద్యాల సిటీ బ్యూరో ఆగస్టు 13 ( నంది పత్రిక )** నంద్యాల పట్టణంలోని 04వ వార్డు కోట వీధి మరియు 3వ వార్డు జెండా వీధిలో టీడీపీ వార్డు ఇంచార్జ్ అబ్దుల్ మజీద్ మరియు అక్రమ్ ఆధ్వర్యంలో నిర్వహించిన "ఇంటింటికి తెలుగుదేశం" కార్యక్రమాన్ని తెలుగుదేశం పార్టీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఫిరోజ్ , దివ్యంగుల కార్పొరేషన్ చైర్మన్ గడుపాటి నారాయణ స్వామి ప్రారంభించారు. అనంతరం ఆయన నాయకులతో కలిసి ఇంటింటికీ తిరుగుతూ కూటమి ప్రభుత్వం ఈ 2 ఎళ్ల కాలంలో అమలు చేసిన సంక్షేమ పథకాలు, చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ రూపొందించిన కరపత్రాలను ప్రజలకు అందజేశారు. "ఇంటింటికి తెలుగుదేశం" కార్యక్రమం ద్వారా ప్రజల వద్దకే వెళ్లి కూటమి ప్రభుత్వం ఈ ఏడాది కాలంలో అమలు చేసిన సంక్షేమ పథకాలు, చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించడంతో పాటు ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుంటున్నామని తెలిపారు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. పేదలు, మహిళలు, వృద్ధులు, విద్యార్థులు, రైతులు, యువతకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలు నేరుగా ప్రజలకు చేరుతున్నాయని పేర్కొన్నారు. "ఇంటింటికి టీడీపీ" కార్యక్రమం కేవలం ప్రభుత్వ పథకాలను వివరించడానికే కాకుండా.. ప్రజలతో మమేకమై వారి సమస్యలను తెలుసుకుని, వాటి పరిష్కారానికి కృషి చేయడమే ప్రధాన లక్ష్యమని ఫిరోజ్ అన్నారు.

రాష్ట్రంలో సుపరిపాలన, సంక్షేమం, అభివృద్ధి కొనసాగాలంటే ప్రజల సహకారం ఎంతో అవసరమని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజలు తమ సంపూర్ణ మద్దతు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ కార్పొరేషన్ డైరెక్టర్ మనియార్ ఖలీల్ అహ్మద్, ఉప్పరి కార్పొరేషన్ డైరెక్టర్ ఉప్పరి సురేష్ కుమార్, క్లస్టర్ ఇంచార్జ్ గోవింద నాయుడు, బింగుమళ్ళ శ్యామ్ సుందర్ గుప్తా,రంగ ప్రసాద్, వసుంధర దేవి,జిల్లా ఉపాధ్యక్షులు బోయ రామకృష్ణ, గన్నీ నూర్,కరీముల్లా ఖాన్ (బాబీ) అస్లాం, సురేష్ కుమార్, వహీదా బేగం, కలాం,షాలు , అబ్దుల్లా, షఫీవుల్లా తదితరులు పాల్గొన్నారు.





# శ్రీశైలం జలాశయం నీటిని సంరక్షించాలి
# రాయలసీమ చెరువులను నింపాలి

## తాగునీటి భద్రత, లైఫ్ సేవింగ్ ఇరిగేషన్ తో ఆరుతడి పంటల రక్షణ కల్పించాలి. నంద్యాల జిల్లా కలెక్టర్ గారికి విజ్ఞప్తి చేసిన బొజ్జా దశరథరామిరెడ్డి

**నంద్యాల సిటీ బ్యూరో ఆగస్టు 13 ( నంది పత్రిక )** శ్రీశైలం జలాశయంలో ప్రస్తుతం అందుబాటులో ఉన్న కృష్ణా జలాలను సమర్థవంతంగా వినియోగించి రాయలసీమ తాగునీటి భద్రత, చెరువుల నింపుదల, ఆరుతడి పంటల రక్షణకు తక్షణ కార్యాచరణ చేపట్టాలని నంద్యాల జిల్లా కలెక్టర్ గారికి రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథరామిరెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు బుధవారం నంద్యాల జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా గారిని కలిసి వినతిపత్రం సమర్పించారు.ఎల్నినో ప్రభావంతో రాయలసీమలో వర్షాభావ పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో, శ్రీశైలం జలాశయంలోని నీటిని భవిష్యత్ తాగునీటి అవసరాల కోసం సంరక్షించాలని, అవసరాలను పరిగణనలోకి తీసుకోకుండా విద్యుత్ ఉత్పత్తి కోసం నీటిని దిగువకు విడుదల చేసి జలాశయాన్ని ఖాళీ చేయకుండా నీటి విడుదలను క్రమబద్ధీకరించాలని కోరారు. కర్నూలు, నంద్యాల జిల్లాల్లోని 74 చెరువులకు హంద్రీనీవా ద్వారా నీరు అందించడం, కేసీ కెనాల్ ఆయకట్టు పరిధిలోని చెరువులను నింపడం, కృష్ణగిరి రిజర్వాయర్ నుంచి హంద్రీ నదికి సాధ్యమైన మేరకు నీటిని మళ్లించడం వంటి చర్యలను తక్షణమే చేపట్టాలని కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు.



ప్రస్తుతం సాగులో ఉన్న ఆరుతడి పంటలను కాపాడేందుకు కనీసం ఒకటి, అవసరమైతే రెండు "లైఫ్ సేవింగ్ ఇరిగేషన్" తడులు అందించాలని కోరారు. ఇది అదనపు సాగునీటి డిమాండ్ కాదని, రైతులు ఇప్పటికే పెట్టిన పెట్టుబడిని కాపాడేందుకు అవసరమైన అత్యవసర చర్య అని స్పష్టం చేశారు. "శ్రీశైలం జలాశయంలో నీరు ఉన్నప్పుడే రాయలసీమను కాపాడే చర్యలు చేపట్టాలి. జలాశయం ఖాళీ అయిన తర్వాత ఆందోళన చెందడం వల్ల ప్రయోజనం లేదు" అని దశరథరామిరెడ్డి పేర్కొన్నారు.వినతిపత్రంలోని అంశాలపై కలెక్టర్ సానుకూలంగా స్పందించి, సంబంధిత అధికారులతో చర్చించి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చినట్లు సమితి ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సమితి కార్యవర్గ సభ్యులు ఏరువ రామచంద్రరెడ్డి, పట్నం రాముడు, శివరామిరెడ్డి, రాము, శంకర్రెడ్డి, సుధాకర్రావు, కృష్ణమోహన్, శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జగనన్న మా గోడు వినండి... ప్లకార్డులతో డీఎస్సీ బాధితుల ఆవేదన....






**నంద్యాల సిటీ బ్యూరో ఆగస్టు 13 ( నంది పత్రిక )** మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిరెడ్డి ద్వారా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత జగన్ మోహన్ రెడ్డికి డీఎస్సీ బాధితుల వినతిపత్రం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కర్నూలు పర్యటన సందర్భంగా ఓర్వకల్ విమానాశ్రయం వద్ద కోలాహలం నెలకొంది. ఓర్వకల్ ఎయిర్పోర్టుకు చేరుకున్న వైఎస్ జగన్కు పార్టీ నాయకులు, నంద్యాల జిల్లా వైఎస్సార్సీపీ న్యాయవాదులు ఘనస్వాగతం పలికారు. ఇదే సమయంలో డీఎస్సీ బాధితులు ఓర్వకల్ వద్ద ప్లకార్డులు చేతబూని, తమకు న్యాయం చేయాలంటూ "జగనన్న మా గోడు వినండి" అని నినాదాలు చేశారు. వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కర్నూలు జిల్లా పర్యటన నేపథ్యంలో పలువురు డీఎస్సీ బాధితులు ఓర్వకల్ విమానాశ్రయానికి భారీగా చేరుకున్నారు. డీఎస్సీ నియామకాల్లో జరిగిన అన్యాయాన్ని వైఎస్ జగన్ దృష్టికి తీసుకెళ్లేందుకు వారు వినతి పత్రాలతో సిద్ధమయ్యారు. "జగనన్న మా గోడు వినండి... మాకు న్యాయం చేయండి" అని రాసి ఉన్న ప్లకార్డులు పట్టుకుని తమ ఆవేదనను తెలిపారు. ఈ సందర్భంగా డీఎస్సీ బాధితులు నంద్యాల మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డిని కలిసి తమ సమస్యలను వివరించారు.

డీఎస్సీలో జరిగిన అన్యాయాన్ని జగన్ మోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లాల్సిందిగా కోరుతూ వినతి పత్రాలను అందజేశారు. బాధితుల విన్నపాన్ని స్వీకరించిన శిల్పా రవిరెడ్డి, వెంటనే ఆ వినతిపత్రాలను వైఎస్ జగన్కు అందజేసి, వారి సమస్య తీవ్రతను ఆయనకు క్షుణ్ణంగా వివరించారు. మరోవైపు, నంద్యాల జిల్లా వైఎస్సార్సీపీ న్యాయవాదుల విభాగం నాయకులు వైఎస్ జగన్కు ఘనంగా స్వాగతం పలికారు.



## పాఠశాలలో ఘనంగా 'అవయవ దానం'పై అవగాహన సదస్సు



**వెలుగోడు, ఆగస్టు 13 (నంది పత్రిక):** వెలుగోడు పట్టణంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం 'అవయవ దాన దినోత్సవం' సందర్భంగా విద్యార్థులకు అవయవ దానం ప్రాముఖ్యతపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల ఇన్చార్జ్ ప్రధానోపాధ్యాయులు బి. రమణారెడ్డి మాట్లాడుతూ... "అవయవ దానం ఒకరి మరణం మరొకరికి పునర్జన్మ! అవయవ దానం చేద్దాం మరెందరో ప్రాణాలను కాపాడుదాం."నేటి సమాజంలో ప్రతి ఒక్కరూ అవయవ దానంపై సరైన అవగాహన కలిగి ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మరణానంతరం చేసే అవయవ దానం ద్వారా మరొకరి జీవితంలో వెలుగులు నింపవచ్చని, ఇది అత్యున్నతమైన దానమని పేర్కొన్నారు.అనంతరం జీవశాస్త్ర ఉపాధ్యాయులు జి .వి. సుబ్బయ్య విద్యార్థులకు అవయవ దాన విశిష్టతను వివరించారు. ఏయే అవయవాలను దానం చేయవచ్చు, ఎలాంటి సందర్భాల్లో మరియు ఎంత సమయంలోపు అవయవ సేకరణ జరుగుతుందనే విషయాలను సైంటిఫిక్గా విద్యార్థులకు క్షుణ్ణంగా అర్థమయ్యేలా వివరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు అవయవ దాన ఆవశ్యకతను తెలిపే పోస్టర్లు, చార్టులు ప్రదర్శిస్తూ చురుగ్గా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మునిరెడ్డి, కోటయ్య, నరసింహులు, జయశ్రీ, మహబున్నిసా, ఫైజుల్ల, తదితరులు పాల్గొన్నారు.

## కొరివి నరసింహారెడ్డి 12వ వర్ధన్ సందర్భంగా రిమ్స్ లో అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి జోనల్ కోఆర్డినేటర్ శ్రీనివాస్ రెడ్డి...



**నంది ప్రతినిధి, ఆగస్టు 13, కడప జిల్లా.** కడప నగరంలోని రిమ్స్ ఆసుపత్రి ప్రాంగణంలో కొరివి నరసింహారెడ్డి 12వ వర్ధంతి సందర్భంగా అందరి రాజగోపాల్ రెడ్డి మరియు అందరి రాంప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో టిడిపి జోనల్ కోఆర్డినేటర్ రెడ్డప్ప శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. ముందుగా కొరివి నరసింహారెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నిమ్మ వాళ్ళ అర్పించారు అనంతరం ఆసుపత్రిలోని బాధితులకు వారి సహాయకులకు మరియు నిరుపేదలకు ఆహ్వాని పంపిణీ చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ కొరివి నరసింహారెడ్డి సమాజానికి చేసిన సేవలు చిరస్మరణీయమని, ఆయన వర్ధంతి సందర్భంగా ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం ఎంతో ఆనందదాయకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక పార్టీ నాయకులు కార్యకర్తలు మరియు కార్యనిర్వక్కులు పాల్గొన్నారు

## ఎన్జీవో కాలనీలో మంచిరెడ్డి సమస్యను తక్షణమే పరిష్కరించాలి.. కామనూరు శ్రీనివాసరెడ్డి డిమాండ్..




**నంది ప్రతినిధి, ఆగస్టు 13, కడప జిల్లా.** కడప నగరంలోని ఎన్జీవో కాలనీ రత్తసభాపతి రోడ్డు ప్రాంతంలో గత కొన్ని రోజులుగా తీవ్రంగా వేధిస్తున్న మంచినీటి సమస్యను మున్సిపల్ అధికారులు తక్షణమే పరిష్కరించాలని సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం నగరము సిపిఎం జిల్లా కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ సందర్భంగా కాలనీలో గత ఆరు రోజులుగా మంచినీటి సరఫరా సరిగా లేక ప్రజల అల్లాడిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి మూడు రోజులు ఒకసారి మాత్రమే నీరు విడుదల చేస్తున్నారని ఒకవేళ ఆరోజు నీరు రాకపోతే మళ్లీ మరో మూడు రోజుల వరకు వేచి చూడాల్సి వస్తుందని పేర్కొన్నారు. దీనివల్ల కాలనీవాసులు ముఖ్యంగా మహిళలు వృద్ధులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.

## అంగన్వాడీ కార్యకర్తలకు ముమ్మరంగా 'జ్ఞాన జ్యోతి' శిక్షణ



**వెలుగోడు, ఆగస్టు 13 (నంది పత్రిక):** వెలుగోడు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో అంగన్వాడీ కార్యకర్తలకు నిర్వహిస్తున్న 'జ్ఞాన జ్యోతి' శిక్షణ కార్యక్రమం గురువారం రెండో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా కార్యక్రమ నిర్వాహకులు మాట్లాడుతూ... ఆరు సంవత్సరాల లోపు ఉన్న చిన్నారులలో శారీరక, మానసిక, మేధో, సామాజిక, భావోద్వేగ, సౌందర్యాత్మక మరియు సాంస్కృతిక అభివృద్ధిలో ఉన్న లోపాలను ముందస్తుగానే గుర్తించడం చాలా ముఖ్యమని తెలిపారు. పిల్లల సమగ్రాభివృద్ధికి, వారి భవిష్యత్తును సరిగ్గా తీర్చిదిద్దడానికి ఈ శిక్షణ ఎంతగానో ఉపయోగపడుతుందని వివరించారు."చిన్నారుల సమగ్రాభివృద్ధే లక్ష్యంగా అంగన్వాడీ కార్యకర్తలకు ప్రత్యేక శిక్షణ."ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్లు జయలక్ష్మి, వినోలియా, డిఆర్పి జ్యోతి ప్రియ మరియు మండల పరిధిలోని అంగన్వాడీ కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# ఏ కోడూరులో పోలీసుల అవగాహన సదస్సు

**బండి ఆత్మకూరు నంది పత్రిక ఆగస్టు 13:** మత్తు పదార్థాలకు అలవాటు పడితే జీవితాలు నాశనం అవుతాయని బండి ఆత్మకూరు ఎస్సై జగన్మోహన్ అన్నారు. మండల పరిధిలో ఉన్న ఏ కోడూరు గ్రామంలో ఈగల్ టీం ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన నిర్వహించారు. మత్తు పదార్థాలకు అలవాటు పడటంవల్ల, ఆరోగ్య సమస్యలతో పాటు,ఆర్థిక ఇబ్బందులు తలెత్తి కుటుంబాలలో ఘర్షణలు చోటు చేసుకుంటాయని, తద్వారా కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితులు నెలకొంటాయని చెప్పారు. గ్రామాలలో గంజాయి అమ్మితే చట్ట పరంగా కట్టిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు మత్తు పదార్థాలకు దూరంగా ఉండి శాంతియుతంగా జీవించాలని ఎస్ఐ సూచించారు.



# విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథానికి స్టెమ్ ల్యాబ్‌లు దోహదం..!






### జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి రాజంపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో రూ.6 లక్షలతో అత్యాధునిక ప్రయోగశాల ప్రారంభం

**రాజంపేట బ్యూరో చీఫ్, ఆగస్టు 13: నంది పత్రిక** విద్యార్థుల్లో చిన్ననాటి నుంచే శాస్త్రీయ ఆలోచనా విధానం, సాంకేతిక పరిజ్ఞానం, సృజనాత్మకతను పెంపొందించేందుకు.. "స్టెమ్ ల్యాబ్" ఎంతో దోహదపడతాయని, ఇలాంటి సదుపాయాలను జిల్లాలోని ఇతర పాఠశాలల్లో కూడా ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపడతామని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి తెలిపారు. గురువారం రాజంపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సిఎస్ఆర్ నిధులతో సుమారు రూ.6 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన అత్యాధునిక స్టెమ్ (ఎస్ టి ఈ ఎం) ప్రయోగశాలను జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ తోపాటు రాజంపేట సబ్ కలెక్టర్ హెచ్.ఎస్. భావన, సైన్స్ సిటీ సీఈఓ వెంకటేశ్వర్లు, జిల్లా విద్యాశాఖ అధికారి శంషుద్దీన్, సమగ్రశిక్ష ఏపీసీ అనురాధ హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రస్తుత కాలంలో సాంకేతిక పరిజ్ఞానం వేగంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో విద్యార్థులు కూడా మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా తమ నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా చేసి నేర్చుకోవడం, పరిశీలించడం, ప్రశ్నించడం, ప్రయోగించడం, కొత్త విషయాలను సృష్టించడం వంటి అంశాలపై విద్యార్థులు దృష్టి పెట్టాలన్నారు. ఈ ప్రయోగశాల ద్వారా విద్యార్థులకు సైన్స్, టెక్నాలజీ, ఇంజనీరింగ్, గణిత శాస్త్రాల్లో ప్రయోగాత్మక విద్య అందనుందన్నారు. ప్రత్యేకంగా 8, 9, 10 తరగతుల విద్యార్థులు రోబోటిక్స్, కృత్రిమ మేధస్సు, కోడింగ్, పైథాన్ వంటి ఆధునిక సాంకేతిక అంశాలపై ప్రాథమిక అవగాహన పెంచుకోవాలని కలెక్టర్ సూచించారు. చిన్న వయసులోనే సాంకేతిక పరిజ్ఞానంపై పట్టు సాధిస్తే భవిష్యత్తులో విద్యార్థులు ఎంచుకునే ఏ రంగంలోనైనా ఉన్నత స్థాయికి ఎదగడానికి అది ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. పుస్తకాల్లో చదివిన విషయాన్ని స్వయంగా ప్రయోగం చేసి తెలుసుకున్నప్పుడు ఆ జ్ఞానం విద్యార్థుల్లో మరింత బలంగా నిలిచిపోతుంది. విద్యార్థుల్లో ఆలోచించే శక్తిని, సమస్యలకు పరిష్కారాలు కనుగొనే సామర్థ్యాన్ని పెంచడమే స్టెమ్ విద్య ప్రధాన ఉద్దేశం" అని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రతి విద్యార్థిలోనూ ప్రత్యేక ప్రతిభ ఉంటుందని, దానిని గుర్తించి ప్రోత్సహించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. స్టెమ్ ల్యాబ్‌ను కేవలం ప్రయోగాలు చేసే ప్రదేశంగా కాకుండా.. విద్యార్థుల కొత్త ఆలోచనలు, సృజనాత్మకత, ఆవిష్కరణలకు వేదికగా తీర్చిదిద్దాలని సూచించారు. విద్యార్థులు బృందాలుగా పనిచేసి వివిధ నమూనాలను రూపొందించడం, చిన్న సమస్యలకు సాంకేతిక పరిష్కారాలను అన్వేషించడం వంటి కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇవ్వాలని తెలిపారు. రాజంపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన స్టెమ్ ల్యాబ్ విధానం తనను ఎంతగానో ఆకట్టుకుందని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో 200 మందికి పైగా విద్యార్థులు ఉన్న ప్రతి పాఠశాలలో ఇలాంటి ప్రయోగశాలలను ఏర్పాటు చేసే దిశగా కృషి చేస్తామని వెల్లడించారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు కూడా ఆధునిక సాంకేతిక విద్య, ప్రయోగాత్మక అభ్యాసం అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. అలాగే విద్యార్థుల భాషా నైపుణ్యాలను పెంపొందించేందుకు ప్రత్యేక తెలుగు భాషా ప్రయోగశాలను కూడా ఏర్పాటు చేయిస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. సాంకేతిక పరిజ్ఞానంతో పాటు మాతృభాషపై పట్టు, భావవ్యక్తీకరణ సామర్థ్యం కూడా విద్యార్థుల భవిష్యత్తుకు ఎంతో అవసరమని పేర్కొన్నారు. స్టెమ్ ల్యాబ్ ఏర్పాటుకు సహకరించిన దాతలు, ఉపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులు, సిబ్బందిని కలెక్టర్ అభినందించారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని పూర్తిస్థాయిలో వినియోగించుకుని శాస్త్ర, సాంకేతిక రంగాల్లో కొత్త ఆలోచనలకు శ్రీకారం చుట్టాలని ఆకాక్షిస్తూ... పాఠశాల ఆవరణలో జిల్లా కలెక్టర్ మొక్కను నాటారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు చామర్తి రాజు, స్థానిక డిప్యూటీ డీఈఓ, ఎంఈఓలు, ఇతర అధికారులు, విద్యాశాఖ సిబ్బంది, ఉపాధ్యాయులు, దాతలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు







# నంద్యాలలో ఎబివిపి తిరంగా ర్యాలీ




**నంద్యాల సిటీ బ్యూరో ఆగస్టు 13 ( నంది పత్రిక )** నంద్యాల పట్టణంలో ఎబివిపి ఆధ్వర్యంలో టెక్కె మార్కెట్‌యార్డ్ నుంచి మున్సిపల్ కార్యాలయం వరకు భారీ తిరంగా ర్యాలీ నిర్వహించారు. 150 మీటర్ల జాతీయ జెండాతో వేలాది మంది విద్యార్థులు ర్యాలీలో పాల్గొన్నారు. ఎబివిపి కర్నూలు విభాగం కన్వీనర్ యుగంధర్ మాట్లాడుతూ, యువత సోషల్ మీడియా, డ్రగ్స్, మద్యపానానికి బానిస కాకుండా స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. విద్యార్థుల్లో జాతీయ భావాలను పెంపొందించడమే ఏబీవీపీ లక్ష్యమన్నారు. ఎబివిపి నంద్యాల జిల్లా కన్వీనర్ నరసింహ మాట్లాడుతూ, గంజాయి, డ్రగ్స్, మొబైల్ వ్యసనాలకు యువత దూరంగా ఉండాలని సూచించారు. అఖండ భారత నిర్మాణంలో భాగస్వాములై, భారత్‌ను ప్రపంచ వేదికపై విశ్వగురువుగా నిలబెట్టేందుకు యువత ముందుకు రావాలని కోరారు.



# ప్రజా సమస్యల పై ప్రజల్లో చైతన్యం తెచ్చేందుకు జీపు జాత...సీపీఐ నాయకులు

### కార్మికులు రైతులు పేదల హక్కుల కోసం ఉద్యమిస్తాం - సిపిఐ జిల్లా కార్యదర్శి



**బనగానపల్లె ఆగష్టు 13నందిపత్రిక** గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న సమస్యల పై వారిలో అవగాహన కల్పించేందుకు సిపిఐ పార్టీ జీపు జాతను ప్రారంభించిందని జిల్లా కార్యదర్శి రంగనాయకులు తెలిపారు. గురువారం బనగానపల్లె మండల పరిధిలోని పాతపాడు గ్రామం నుండి సీపీఐ ఆధ్వర్యంలో జీపుజాత ప్రారంభించారు ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ నియోజకవర్గంలోని గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వెలుగులోకి తీసుకురావడంతో పాటు, వాటి పరిష్కారం కోసం ప్రజలను చైతన్యపరిచే ఉద్దేశంతో సీపీఐ ఆధ్వర్యంలో చేపట్టిన రెండు రోజుల ప్రచార జీపు జాత లో గ్రామీనులను వారి హక్కుల పై చైతన్యం చేయడం ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, ఏఐటీయూసీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి సుంకయ్య యాగంటి బసవేశ్వర రైతు సంఘం నాయకులు ఎంసి కొండారెడ్డి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నప్పటికీ వాటి పరిష్కారానికి పాలకులు తగిన స్థాయిలో చర్యలు తీసుకోవడం లేదని పేర్కొన్నారు. పేదలు, రైతులు, వ్యవసాయ కూలీలు, కార్మికులు, యువత, మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రజల్లోకి తీసుకెళ్లి, వాటి పరిష్కారం కోసం ఉద్యమాలను మరింత బలోపేతం చేయడమే ప్రచార జీపు జాత ప్రధాన ఉద్దేశమని తెలిపారు.

రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర, వ్యవసాయానికి అవసరమైన విత్తనాలు, ఎరువులు సకాలంలో అందుబాటులో ఉండేలా చర్యలు, సాగునీటి సమస్యల పరిష్కారం వంటి అంశాలపై ప్రభుత్వం దృష్టి సారించాలని నాయకులు డిమాండ్ చేశారు. రైతుల సమస్యలను పట్టించుకోకుండా వ్యవసాయ రంగం అభివృద్ధి సాధ్యం కాదని, రైతులకు అండగా సీపీఐ నిరంతరం పోరాటాలు కొనసాగిస్తుందని తెలిపారు. అదేవిధంగా కార్మికులకు కనీస వేతనాలు, ఉద్యోగ భద్రత, సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలని, అసంఘటిత రంగ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని నాయకులు కోరారు. పేదలకు ఇళ్లు, అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు, గ్రామాల్లో మౌలిక వసతులు, తాగునీరు, రహదారులు, డ్రైనేజీ వంటి సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని, నిరుద్యోగ సమస్యను పరిష్కరించేందుకు ప్రభుత్వ రంగంలో ఉద్యోగ నియామకాలు చేపట్టాలని వారు అన్నారు. ప్రజల సమస్యలపై ప్రశ్నించే గొంతుకగా సీపీఐ పనిచేస్తుందని, ప్రజా ఉద్యమాలను మరింత బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. రెండు రోజుల పాటు జరిగే ఈ ప్రచార జీపు జాత బనగానపల్లె, సంజామల, కొలిమిగుండ్ల, అవుకు మండలాల్లోని వివిధ గ్రామాల్లో కొనసాగనుంది. గ్రామగ్రామాన ప్రజలను కలుసుకుని వారి సమస్యలను తెలుసుకోవడంతో పాటు, ప్రజా సమస్యలపై చైతన్యం కల్పిస్తామని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి శివయ్య, ఏఐటీయూసీ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి బాలకృష్ణ, సీపీఐ సీనియర్ నాయకులు సంజీవులు పాల్గొన్నారు.




# తల్లుల సమావేశం ద్వారా మెరుగైన సేవల విశ్లేషణ

### - ఎంఈఓ నాగరాజు



**కొత్తపల్లి – నంది పత్రిక :** అంగన్వాడీ కేంద్రాలలో తల్లుల సమావేశం ద్వారా మెరుగైన సేవల విశ్లేషణ చేయబడుతుందని ఎంఈఓ నాగరాజు అన్నారు. గురువారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు అంగన్వాడీ కార్యకర్తలకు నిర్వహిస్తున్న జ్ఞానజ్యోతి శిక్షణా తరగతులు ముగింపు కార్యక్రమం ఐసీడీఎస్ సూపర్ వైజర్లు నాగేశ్వరమ్మ, కుమారిల అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భ వారు మాట్లాడుతూ అంగన్వాడీ కార్యకర్తలు అంగన్వాడీ కేంద్రాలలో తల్లుల సమావేశం ఎలా నిర్వహించాలి, వాటిని ఎలా అమలు చేయాలి అన్న విషయాలను వివరించారు. అంగన్వాడీ కేంద్రాలలో తల్లుల సమావేశం ద్వారా గర్భిణులు, బాలింతలు, చిన్న పిల్లల తల్లులకు పౌష్టికాహారం, పిల్లల ఆరోగ్యం, టీకాలపై సమగ్రమైన విశ్లేషణ ఉంటుందన్నారు. ఈ సమావేశాల ద్వారా పుట్టిన ఆరునెలల వరకు బిడ్డలకు ముర్రుపాల అవశ్యకత, వ్యాధి నిరోదక టీకాల అవసరం, పిల్లల బరువు, ఎత్తును, శారీరక, మానసిక అభివృద్ధిని అంచాన వేయడం వంటి విషయాలను పూర్తిగా అవగాహన కల్పిస్తారన్నారు. అంగన్వాడీల ప్రాముఖ్యతపై బ్యానర్ పట్టుకొని అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డీఆర్పీలు శివశంకర్, అబ్రహం, రామకృష్ణ, రషీద్ హుస్సేన్, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఓటర్లకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలి

### -పోలింగ్ బూత్ల పరిశీలన

### - ఎంపీడీఓ మేరి



**కొత్తపల్లి – నంది పత్రిక :** ఎన్నికల సమయంలో ఓటర్లకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఎంపీడీఓ మేరి అన్నారు. గురువారం మండలంలోని కొక్కెరంచ గ్రామంలో పోలింగ్ బూత్లను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలో మొత్తం 10 పోలింగ్ బూత్లు ఉన్నాయన్నారు. వాటిలో విద్యుత్ సౌకర్యం, బేంచిలు, త్రాగునీరు, వికలాంగులు బూత్లలోకి వచ్చేలా ర్యాంపులు, ఎన్నికల నిర్వహణకు అవసరమైన వసతులు ఉన్నాయాలేదా అని పరిశీలించామన్నారు. అన్ని బూత్లలో వసతులు ఉన్నాయని చెప్పారు. ఓటర్లకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందునుంచే చర్యలు చేపడతమన్నారు. అన్ని వసతులు ఉండే విధంగా చూస్తామన్నారు. అదేవిధంగా గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించి పిల్లలకు, తల్లులకు, బాలింతలకు పౌష్టికాహారం క్రమం తప్పకుండా ఇవ్వాలని సూచించారు. గుడ్లు, పాలు ప్రతి ఇవ్వాలని చెప్పారు. అనంతరం సచివాలయాన్ని సందర్శించి పలు రికార్డులు, రిజిస్టర్లు తనిఖీచేసి సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. ఆమె వెంట డీప్యూటీ. ఎంపీడీఓ కె.పీ.ఆర్ శర్మ, తదితరులు ఉన్నారు.



# కార్మికుల ఉద్యోగులు సమస్యలపైన కలెక్టర్ కార్యాలయం వద్ద ఆగస్టు 18న ఆందోళన - ఏఐటియుసి

**బద్వేల్ ఆగస్టు 13నంది పత్రిక :** కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని స్కీం కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వాలని ఆగస్టు 18న ఏఐటీయూసీ రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా కడప కలెక్టర్ కార్యాలయం వద్ద జరుగు ఆందోళనను జయప్రదం చేయాలని ఏఐటీయూసి జిల్లా కార్యదర్శి పివి రమణ విజ్ఞప్తి చేశారు.ఆగస్టు 18న కడప కలెక్టరేట్ వద్ద తలపెట్టిన ఆందోళన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని గురువారం పి పి కుంట వద్ద ఏఐటీయూసీ గోపవరం మండల సమితి ఆధ్వర్యంలో కరపత్రాలు విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి పివి రమణ మాట్లాడుతూ ఏ రంగంలో పనిచేసే కార్మికునికైనా కనీస వేతనం 26 వేలు చెల్లించాలని కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు మినిమం టైం స్కేల్ అమలు చేసి, రెగ్యులర్ చేయాలని నెలల తరబడి బకాయి పెట్టిన స్కూలు ఆయాల, పంచాయతీ కార్మికుల వేతనాలను తక్షణం చెల్లించాలనీ డిమాండ్ చేశారు. రాష్ట్రంలో 71 రకాల షెడ్యూల్ పరిశ్రమల్లో వేతనాలను సవరించి 15 ఏళ్లు గడుస్తుందని, 2026 లో కూడా 2011లో నిర్ణయించిన వేతనాలనే నేటికి చెల్లిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మధ్య కాలంలో నిత్యవసర సరుకుల ధరలు ప్రభుత్వ లెక్కల ప్రకారమే 300% పెరిగాయని, ఈ 15 ఏళ్లలో రాష్ట్రాన్ని పాలించిన ఏ రాజకీయ పార్టీ కూడా కనీస వేతనాలను సవరించకుండా, పెట్టుబడిదారుల లాభాల కోసమే పనిచేసాయని విమర్శించారు. పంజాబు, ఒరిస్సా, హర్యానా, రాజస్థాన్ రాష్ట్రాలలో కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ ఉద్యోగులను లక్షల మందిని రెగ్యులర్ చేస్తుంటే, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎందుకు చేయరని ప్రశ్నించారు. తెలంగాణలో కాంట్రాక్ట్ విద్యుత్ కార్మికులను సంస్థలో విలీనం చేసి రెగ్యులర్ చేసిన విషయాన్ని గుర్తు చేశారు. రిటైర్మెంట్ వయసు 62 ఏళ్లకు పెంచి, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం అన్ని ప్రభుత్వ డిపార్ట్మెంట్లలో అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇటీవల 8 గంటల పనిని 10 గంటలకు పెంచుతూ అసెంబ్లీలో తీర్మానం చేయడాన్ని కార్మికులు ఉద్యోగులు గుర్తుపెట్టుకోవాలన్నారు, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తెచ్చిన లేబర్ 44 కార్మిక చట్టాలలో మార్పులు నాలుగు కోడ్ల ఫలితంగా పరిశ్రమల్లో అధికారుల తనిఖీలను నిలిపివేయడంతో యజమానులు లాభాల కోసం కార్మికుల భద్రత గాలికి వదిలేసారని దాని పర్యవసానమే పరిశ్రమల్లో ప్రమాదాలు పెరగడానికి కారణం అన్నారు. రాష్ట్రంలో కనీస వేతన సలహా మండలి రాజకీయ నిరుద్యోగులకు ఆశ్రయంగా మారిందని ఎద్దేవా చేశారు. జిల్లాలో పరిశ్రమలల్లో కార్మిక చట్టాల అమలు



చేయడం లేదని కనీస చట్టాలైన పిఎఫ్, ఈఎస్ఐ కూడా అమలు కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా అధికార యంత్రాంగం కలగజేసుకుని కార్మికులకు కనీస చట్టాలు అమలు జరిగేలా చర్యలు చేపట్టకపోతే మరిన్ని పోరాటాలకు కార్మికులను సిద్ధంచేస్తామని హెచ్చరించారు. జిల్లాలో ప్రభుత్వ ఆసుపత్రిలలో పనిచేసే శానిటేషన్ సెక్యూరిటీ గార్డుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేలా, కాంట్రాక్టర్లు కార్మికచట్టలను గౌరవించి అమలు జరిగేలా జిల్లా కలెక్టర్ బాధ్యత తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ గోపవరం మండల అధ్యక్ష కార్యదర్శులు ఎన్ ఓబులేసు కె గురయ్యా ఆటో కార్మికులు రాధాకృష్ణ ఈశ్వరయ్య కృష్ణయ్య బిల్డింగ్ వర్కర్లు శ్రీను సుబ్బారెడ్డి ఈశ్వరయ్య షఫీ సూర్య రామయ్య లక్ష్మయ్య బాబు రమణ తదితరులు పాల్గొన్నారు

# దీబగుంట్లబాబా నగర్ మధ్య గురురాజా పచ్చని విధ్వంసం







**గురురాజా పాఠశాల ప్రజలకు కనిపించాలని.**

**రహదారి వెంట పచ్చని చెట్లు గొడ్డలి వేటుకు నేలకొరిగాయి.**

**రెండునెల్లలో నేలకొరిగిన చెట్లు.**

**ఇద్దరు రాజకీయ అండదండలతోనే జరిగాయని ఆరోపణ.**

**నంద్యాల సిటీ బ్యూరో ఆగస్టు 13 ( నంది పత్రిక )** ప్రభుత్వాలు పర్యావరణానికి మొక్కలు పెంచండి ప్రచారాలు ముమ్మరంగా చేస్తున్నారు.చెట్లు లేకపోతే మానవాళి కి మనుగడ లేదు.చెట్లు నరికితే కఠినచర్యలు ఉంటాయని అధికారులు చెప్పే మాటలు నీటి మాటలు అని తేటతెల్లం అయ్యాయి.ఇద్దరు రాజకీయ నాయకుల అండదండలతో వందలాది పచ్చని చెట్లు గొడ్డలి వేటుకు బలయ్యాయి.రెండు నెలలుగా గోస్పాడు మండలంలో పచ్చని చెట్లు నరికివేస్తున్నా ఆ రాజకీయ నాయకులకు బయపడి ప్రజలు మౌనం వహించారు.గోస్పాడు మండలంలోని అధికారులు సైతం ఆ ఇద్దరు బడా రాజకీయ నాయకులు చెప్పిందే వేదంగా భావించి మా దృష్టికి రాలేదు అన్న చందంగా ఉండడంతో వందలాది చెట్లు గొడ్డలి వేటుకు నేలకొరిగాయి.గురక పాఠశాల యాజమాన్యం తమ పాత శాల అందరికీ కనిపించే విధంగా ఇలా పచ్చని చెట్లు గొడ్డలితో నరికించారని ప్రజలు పేర్కొంటున్నారు.వివరాల్లోకి వెళితే గోస్పాడు మండలం దీబగుంట్ల,బాబా నగర్ సమీపంలో నాలుగు నెలల క్రితం గురురాజ ఇంటర్ నేషనల్ స్కూల్ ఏర్పాటు చేశారు.పెద్ద,పెద్ద నగరాల్లో ఉన్న సౌకర్యాలు ఇక్కడ ఉండడంతో అందరూ సంతోషించారు.పాఠశాల గ్రామంలో ఉండడం ప్రజలకు తెలిసే విధంగా లేకపోవడం,కోట్లు ఖర్చు పెట్టి నాణ్యమైన విద్య అందించలేకపోతున్నామనే బాధ యాజమాన్యంలో అంతర్గత బాధ మొదలైంది. రహదారి వెంబడి ఏకంగా వందల చెట్లు ఉన్న విషయాన్ని గ్రహించారు.చెట్లు ఉండడంతో పాఠశాల కనిపించదని అనుకున్నారో ఏమో అర్థం కాని విషయం .పచ్చని చెట్లను నరికివేశారనే ఆరోపణలు తీవ్ర దుమారం రేపుతున్నాయి. రహదారిపై వెళ్లేవారికి తమ పాఠశాల స్పష్టంగా కనిపించాలనే ఉద్దేశంతో 'గురురాజ' పాఠశాల యాజమాన్యం చెట్లను తొలగించిందని స్థానికులు ఆరోపిస్తున్నారు. భారీగా పచ్చదనం ధ్వంసమవుతున్నా సంబంధిత అధికారులు పట్టించుకోలేదని, ఈ వ్యవహారం వెనుక రాజకీయ ఒత్తిళ్లు లేదా ఇతర ప్రభావాలు ఉన్నాయా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ విషయంపై ఆర్అండ్బీ ఈ.ఈ.శ్రీధర్ రెడ్డి నీ వివరణ కోరగా, గత నెలలోనే గోస్పాడు పోలీస్స్టేషన్లో ఫిర్యాదు చేశామని, ప్రస్తుతం ప్రక్రియ కొనసాగుతోందని, పూర్తి వివరాలను త్వరలో వెల్లడిస్తామని మీడియాకు తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించి చెట్లను తొలగించినట్లు తేలితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు, పర్యావరణ ప్రేమికులు డిమాండ్ చేస్తున్నారు.వందల పచ్చని చెట్లను నరికివేయడం గురురాజా పాఠశాల యాజమాన్యం పాత్ర ఉందా,మరెవరైనా ఇన్ని పచ్చని చెట్లను నరికి వేశారా అనే విషయాన్ని అధికారులు చెప్పాల్సివున్నా రెండునెలలుగ సాగుతున్న అధికారుల్లో చలనం లేకపోవడానికి కారణం ఆ ఇద్దరు బడా రాజకీయ వత్తిళ్లు కారణమని తెలుస్తోంది. వందల సంఖ్యలో పచ్చని చెట్లు నరికివేసిన విషయాన్ని చిన్న విషయం అని భావించకుండా కఠినచర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.కొందరు జనసేన నాయకులు,కార్యకర్తలు ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకొని వెళ్లినట్టు సమాచారం.










# అమెరికా రాజకీయాల్లో 'సోషలిస్ట్' హవా!

ఒకటిన్నర దశాబ్దం తర్వాత అమెరికా భారీ రాజకీయ కుదుపునకు లోను కాబోతున్నదా? చాపకింద నీరులాగా డెమోక్రాట్లలో తమ ప్రాబల్యం పెంచుకుంటున్న డెమోక్రటిక్ సోషలిస్టులు అమెరికా రాజకీయ విధాన స్వరూపాలను పునర్నిర్వచించే బలమైన రాజకీయ శక్తిగా ఆవిర్భవించనున్నారా? డెమోక్రాట్ల ప్రైమరీస్ ఎన్నికలలో నమోదవుతున్న కొన్ని విజయాలు ఈ ప్రశ్నలు రేపుతున్నాయి. ఈ ఎన్నికల్లో డెమోక్రటిక్ సోషలిస్టులు గెలుస్తున్నారు. వారి గళం కొత్త నినాదాలను లేవనెత్తుతున్నది. ఆ స్వరాల సంఖ్య ప్రస్తుతానికి పరిమితమే కానీ, తమ వాదనల ద్వారా వారు సంప్రదాయ డెమోక్రాట్లలో కూడా మద్దతును కూడగట్టుకుంటున్నారు. మిషిగన్లో ప్రైమరీస్ ఎన్నికలలో అబ్దుల్ ఎల్ సయీద్ విజయం ఇందుకు తాజా ఉదాహరణ. డెమోక్రాట్ సోషలిస్ట్ అయిన సయీద్ అయిదుసార్లు కాంగ్రెస్ ఉమన్గా ఉన్న హేలీ స్టీవెన్స్ను స్వల్ప మెజారిటీతో ఓడించారు. డిస్ట్రిక్ట్ ప్రైమరీస్లో థాణేదార్ను డెమోక్రాట్ సోషలిస్టు డొనావన్ మెకిన్నీ ఓడించారు. అలాగే తాజా విజయాలు నమోదు చేసిన రషిదా త్లయిబ్, క్రిస్ గ్లిమర్ హిల్లు కూడా డెమోక్రటిక్ సోషలిస్టులే. ఈ విజయాలన్నీ డెమోక్రాట్లలో సోషలిస్టుల ఆధిపత్యం పెరుగుతోందన్న వాదనకు కొనసాగింపు మాత్రమే. న్యూయార్క్ సిటీ మేయర్ జొహ్రాన్ మందానీ వీరిలో ప్రముఖుడు. డెమోక్రాట్ సోషలిస్టుల భావజాలంతో కూడిన ప్రకటనలతో తరచూ వార్తల్లో నిలుస్తున్న వ్యక్తి కూడా. అమెరికాను మరింత సోషలిజం వైపు తీసుకెళ్లాలనే వాదన డెమోక్రాట్లలో పెరుగుతోంది. ప్రైవేట్ హెల్త్ కేర్ రంగాన్ని సమూలంగా తొలగించడం, పోలీసులకు నిధులను తగ్గించడం వంటివి వీరు ప్రధానంగా తెరమీదకు తెస్తున్నారు. సొంత ఇంటి కల కోసం తాకట్టులు పెట్టాల్సిన పరిస్థితి ఉండదనే ప్రజాకర్షక ప్రకటనలతో వీరు ముందుకు వస్తున్నారు. అంతేకాదు, సెనేట్, ప్రెసిడెన్సీ, సుప్రీంకోర్టు వ్యవస్థలలో కూడా భారీ మార్పులు రావాలని వీరు డిమాండ్ చేస్తున్నారు. సాధారణంగా అమెరికాలో రాజకీయ నాయకుల మాటలు, ప్రకటనలు, వాగ్దానాలు రెండు రకాలు. ప్రజల్లోంచి ఎన్నికవడానికి పార్టీ అభ్యర్థిగా వచ్చినప్పుడు ఒకరకమైన వాగ్దానాలు ఉంటాయి. పార్టీ అభ్యర్థిగా ఎంపికవడానికి ప్రైమరీస్ ఎన్నికల్లో పోటీచేసినప్పుడు ఆ మాటలు మరో రకంగా ఉంటాయి. సాధారణ ఎన్నికలంటే అన్ని వర్గాల, భిన్న ఆలోచనా ధోరణులకు చెందిన ప్రజల ఓట్లను రాబట్టేలా మాటలు ఉండాలి. కానీ ప్రైమరీస్ అలా కాదు. ప్రైమరీస్ ఎన్నికల్లో తమ పార్టీ కార్యకర్తలను ఆకట్టుకోవడమే ప్రధానం. పార్టీలో ఇంచుమించుగా తమ భావజాలానికి చెందినవారే కార్యకర్తలుగా ఉంటారు. కాబట్టి సారూప్యత ఉన్న తమ భావజాలంలోనే, కొన్ని అతివాద ధోరణులను ప్రదర్శించడం ద్వారా వారిని ఆకట్టుకోవాలి. డెమోక్రాట్ సోషలిస్టులు చేస్తున్నది అదే. 'మరింత సోషలిజం మరింత సమానత్వం' దిశగా తమ ఎజెండాను ప్రొజెక్ట్ చేస్తూ డెమోక్రాట్ పార్టీ ప్రైమరీస్లో వీరు నెగ్గుతున్నారు. పెట్టుబడిదారీ వ్యవస్థలో సమూల మార్పులు తేవడం, పని అవసరం తక్కువ చేయడం, జరిమానాలు, అప్పులు, తాకట్టులు లేని సమాజం, అందరికీ సమానమైన ప్రభుత్వపరమైన ఆరోగ్యభద్రత లాంటివి వీరి ఎజెండా అంశాలు.

డెమోక్రాటిక్ సోషలిస్టులు వ్యాప్తిచేస్తున్న భావజాలంలో, యుద్ధాలు లేని సమాజం, జాతి లింగ వివక్షలను రూపుమాపడం వంటివీ ఉన్నాయి. ఇరాన్, క్యూబా, వెనెజువెలా వంటి దేశాలతో ఆంక్షలు లేని, నియంత్రణలు లేని సంబంధ బాంధవ్యాలు కావాలనే డిమాండ్ కూడా ఉంది. ఈ పరిణామాలను విశ్లేషకులు బరాక్ ఒబామా అధ్యక్షుడిగా ఉన్న రోజుల్లో రిపబ్లికన్ పార్టీలో మొదలైన టీపార్టీ ఉద్యమంతో పోలుస్తున్నారు. అప్పట్లో ఒబామా పాలన నాటి హెల్త్ కేర్ సంస్కరణలు,

ప్రభుత్వ వ్యయాలు, పన్నుల విధానాలను కొందరు కన్జర్వేటివ్ నాయకులు వ్యతిరేకించారు. వారు నిరసనలతో ఆగలేదు. తమ బలమైన వ్యతిరేకతతో ఏకీభవించే వారినే రిపబ్లికన్ ప్రైమరీస్లో పోటీచేయించారు. ఆ పార్టీలో అప్పటికే గుర్తింపు పొందిన అభ్యర్థి కంటే, మరింత కన్జర్వేటివ్ ఆలోచనలున్న అభ్యర్థులకే ఈ టీపార్టీ ఉద్యమకారుల అండ లభించింది. 'డెమోక్రాట్లను ఓడించడం మాత్రమే కాదు, రిపబ్లికన్ పార్టీ గమనాన్ని కూడా మరింత కన్జర్వేటివ్గా పునర్నిర్దేశిస్తాం' అన్నట్టుగా వారి ధోరణి సాగింది. వీరు 63 సీట్లు గెలిచి రిపబ్లికన్ హౌస్ ఆఫ్ రిప్రజెంటేటివ్స్ నియంత్రణ మొత్తాన్ని తమ చేతుల్లోకి తీసుకున్నారు. సెనేట్లో 6 సీట్లు గెలిచినా మెజారిటీ దక్కలేదు. అప్పటివరకు ఉదారవాద కన్జర్వేటివ్ భావజాలాల మిశ్రమంగా ఉన్న రిపబ్లికన్ పార్టీ ఎక్కువ కన్జర్వేటివ్గా మారింది. టీపార్టీ ఉద్యమం ద్వారా బలపడిన కన్జర్వేటివ్ వాదులు రిపబ్లికన్ పార్టీలో క్రమంగా ఆధిపత్యం సాధించిన తీరు,

ఇప్పటి డెమోక్రటిక్ పార్టీలో సోషలిస్టుల ప్రాబల్యం పెరుగుతుండడానికి దగ్గరగా ఉంది. ఈ క్రమంలో డెమోక్రటిక్ పార్టీ అతివాద సోషలిస్టుల చేతిలోకి పూర్తిగా వెళ్లిపోతే గనుక, అమెరికా భవిష్యత్ రాజకీయ విధానాల్లోనే భారీ కుదుపు వచ్చినా ఆశ్చర్యం లేదు. ఈ సోషలిస్టు ఎజెండాను అమెరికా పౌరసమాజం ఎలా స్వీకరిస్తుందో చూడాలి.

# జులేఖా బీ, తెలివాడ మసీదులకు నూతన కమిటీ ప్రొసీడింగ్స్ అందజేత

**కడప నంది పత్రిక ప్రతినిధి ఆగష్టు 13** కడప ద్వారకానగర్లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జులేఖా బీ, తెలివాడ మసీదుల నూతన కమిటీల ప్రొసీడింగ్ కాపీలను టీడీపీ జోనల్ కో–ఆర్డినేటర్ రెడ్డెప్పగారి శ్రీనివాసరెడ్డి కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లిం మైనార్టీల సంక్షేమం,



మసీదులు, వక్ఫ్ ఆస్తుల పరిరక్షణకు కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు. నూతన కమిటీలు పారదర్శకంగా పనిచేస్తూ మసీదు అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. కమిటీ సభ్యులు ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే రెడ్డెప్పగారి మాధవి, శ్రీనివాసరెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.

# సరైన ధ్రువపత్రాలు ఇవ్వాలి

**- తహసీల్దార్ ఉమారాణి**



**కొత్తపల్లి – నంది పత్రిక :** గ్రామాలలో సర్ ప్రక్రియ ద్వారా నోటీసులు తీసుకున్న ప్రతి ఓటరు సరైన ధ్రువ పత్రాలు ఇవ్వాలని తహసీల్దార్ ఉమారాణి సూచించారు. గురువారం మండల పరిధిలోని కొక్కెరంచ గ్రామంలో నోటీసులు వచ్చిన ఓటర్లను కలసి వారికి సర్ ప్రక్రియపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలో 1750 మంది ఓటర్లు ఉన్నారని,సర్ ప్రక్రియలో భాగంగా 215 మంది ఓటర్లకు నోటీసులు అధికారులు ఇచ్చారన్నారు.ఇందులో పేరు తప్పు ఉన్నవారు, వయస్సు, అడ్రసు, ఇతరత్ర తప్పులు ఉండడం వల్ల వారికి నోటీసు జారి చేశామన్నారు.. వారు ఎవ్వరు కూడా ఓటు హక్కు పోతుందని అధైర్యపడొద్దు అన్నారు. వారి వద్ద ఉన్న సరైన ధ్రువపత్రాలు అధికారులకు ఇస్తే ఓటుహక్కు పునరుద్ధరించ బడుతుందన్నారు. అపోహాలు వీడి ఓటుహక్కును కాపాడుకోవాలని సూచించారు. ఆమె వెంట వీఆర్వో వేణుగోపాల్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# తప్పులు ఉంటే సరిచేసుకోండి

**- సచివాలయాల డీప్యూటీ ఎంపీడీఓ కె.పీ.ఆర్.శర్మ**



**కొత్తపల్లి – నంది పత్రిక :** ఆధార్ కార్డులో తప్పులు ఉంటే సరిచేసుకోవాలని సచివాలయాల డీప్యూటీ ఎంపీడీఓ కె.పీ.ఆర్.శర్మ సూచించారు. గురువారం మండలంలోని గువ్వలకుంట్ల గ్రామంలో సచివాలయంలో నిర్వహించిన ఆధార్ క్యాంపును తనిఖీచేశారు. ఈ సందర్భంగా ఆయన ఆధార్ కార్డులో పేరు, పుట్టిన తేది, × అడ్రస్, ఫోన్నెంబర్, బయోమెట్రిక్ అథెంటికేషన్ తప్పులు ఉన్నా ఈ క్యాంపుల ద్వారా సరిచేసుకోవచ్చునన్నారు. ఆధార్ కార్డులో తప్పులు ఉండడం వల్ల ప్రభుత్వ పథకాలు, ఇతర అవసరాలకు ఎన్నో ఇబ్బందులు ఉంటాయన్నారు. విద్యార్థులు కూడా ఇబ్బందులు పడాల్సి వస్తుందన్నారు. కాబట్టీ అందరూ ఆధార్కార్డులో తప్పులు ఉంటే సరిచేసుకోవాలన్నారు. ఇలా తప్పులు ఉన్న 19 మందివి ఆధార్కార్డులను సవరణ చేయించామన్నారు.

# బేతంచెర్ల ఎంపిడిఓ ఆధ్వర్యంలో " హర్ ఘర్ తిరంగా "..

**బేతంచెర్ల ఆగస్టు 13( నందిపత్రిక ).** బేతంచెర్ల పట్టణం కొత్త బస్ స్టాండ్ ప్రాంతంలో గురువారం బేతంచెర్ల మండలప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి ఎం.ఫజల్ రహెమాన్ ఆధ్వర్యంలో "హర్ ఘర్ తిరంగా" కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ భారత దేశ స్వాతంత్ర్యం కొరకు, అనేక మంది ప్రాణ త్యాగాలు



చేశారని అన్నారు.స్వాతంత్ర్యం కొరకు అమరులైన త్యాగ జీవుల ఫలితమే, 1947 ఆగస్టు 15 న మనకు స్వాతంత్రం వచ్చిందన్నారు.వందల సంవత్సరాలు భారత దేశాన్ని ఏలిన బ్రిటీష్ సామ్రాజ్య వాదుల కబంధ హస్తాలనుండి మనకు స్వాతంత్ర్యం వచ్చి ఇప్పటికీ 78 వ స్వాతంత్ర్య వేడుకలు ఆగస్టు 15 వతేది శనివారం నిర్వహించుట మన అందరి కర్తవ్యం బాధ్యత అని అన్నారు. బేతంచెర్ల మండల ప్రజా పరిషత్ కార్యాలయం నుండి కొత్త బస్ స్టాండ్ వరకు జాతీయ జెండాలు చేత బూని భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమం లో అధికారులు, మహిళలు,అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.



## స్వర్ణ గ్రామ సచివాలయాలను ఆకస్మిక తనిఖీ.. రెవిన్యూ డివిజనల్ అధికారి సి. వెంకట శివ




**జూపాడుబంగ్లా,ఆగస్టు: 13 :(నంది పత్రిక )** మండల కేంద్రంలోని గ్రామ సచివాలయాలు ను గురువారం రెవిన్యూ డివిజన్ అధికారి సి. వెంకట శివ ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయం స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ లో భాగంగా లాజికల్ ఎర్రర్ అదేవిధంగా నోమ్యాపింగ్ ఓటర్స్ కు జరుగుతున్న విచారణ సరళిని పరిశీలించారు .స్వర్ణ గ్రామం-1 మరియు స్వర్ణ గ్రామం-2 లను ఆకస్మిక తనిఖీచేశారు .ఉద్యోగుల హాజరు వివరాలను అడిగి తెలుసుకున్నారు. బిఎల్వోలుగా ఉన్నవారు జూపాడుబంగ్లా మండలంలో 3337 లాజికల్ ఎర్రర్స్ మరియు నో మ్యాపింగ్ నోటీసులు జనరేట్ అయ్యాయి వాటిని ఓటర్స్ కు అందించి వారి దగ్గర తగిన డాక్యుమెంట్స్ సేకరించి వాటిని బిఎల్ఓ యాప్ లో అప్డేట్ చేసి ఎలాంటి తప్పులు లేకుండా కొత్త ఓటరు జాబితా తయారు కొరకు అన్ని జాగ్రత్తలు తీసుకోవాలనితెలియజేశారు.అర్హత ఉన్న ఏ ఒక్కరూ ఓటు హక్కును కోల్పో రాదని వాటి వివరాలు పరిశీలించి సరైన డాక్యుమెంట్లు ఉన్న ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించాలని విచారణ సరళిని పరిశీలించి సహాయక ఎన్నికల రిజిస్ట్రేషన్ అధికారులు తహసిల్దార్ చంద్రశేఖర్ నాయక్, ఎంపీడీవో గోపికృష్ణ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దారులు సత్యదీప్, ఎన్. నాగన్న, స్వర్ణ గ్రామ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కోవెలకుంట్ల పంచాయతీ కి బదిలీ పై వచ్చిన అధికారిణికి నో పోస్టింగ్

### ఆమెకు గ్రేడ్ 1 నుండి గ్రేడ్ 3 కింద పోస్టింగ్

### ఇంచార్జ్ పాలనలోనే మేజర్ పంచాయితీ



**కోవెలకుంట్ల ఆగష్టు 13నందిపత్రిక** కోవెలకుంట్ల మేజర్ పంచాయితి రెండు సంవత్సరాలనుండి ఇంచార్జి పాలనలో కొనసాగుతున్నది. ఇక్కడ ఈవో పి ఆర్డీ ప్రకాష్ నాయుడు గ్రామ పంచాయితి ఈవో గా అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్నాడు. ఈ నేపథ్యంలో నెల రోజుల క్రితం జమ్మలమడుగు నుండి నాగ లక్ష్మి అనే గ్రేడ్ 1 క్యాడర్ అధికారిని కోవెలకుంట్ల మేజర్ పంచాయితికి బదిలీ పై వచ్చారు.అయితే బదిలీ పై వచ్చిన గ్రేడ్ 1అధికారిణికి ఇక్కడికి వచ్చాక అన్ని విషయాలు తెలిసాయి. అసలు ఇక్కడ ఈవో పోస్ట్ ఖాళీ చూపించడం లేదని తెలిసింది. దింతో ఏమి చేయాలో తెలియక నెల రోజులు జీతం లేకుండా ఉన్నారు.

**గ్రేడ్ 1 అధికారిణికి గ్రేడ్ 3పోస్టు** ఈ పరిస్థితుల్లో జిల్లా పంచాయితి అధికారులు ఆమెను గ్రేడ్ 3 కింద పంచాయితి సెక్రటరీగా గుళ్ళదుర్తికి పంపారు. ఈ విషయం పై ఆమెను వివరణ కోరగా కోవెలకుంట్లలో ఈవో పోస్టు ఖాళీ లేదని నెల రోజులు పెట్టారని ఈ సమస్యను జిల్లా పంచాయితి అధికారికి తెలుపుకోగా పంచాయితి కార్యదర్శిగా గ్రేడ్ 3 కింద గుళ్ళదుర్తి పంచాయతీకి వెళ్ళమని జిల్లా పంచాయతీ అధికారులు ఉత్తర్వు ఇచ్చారని ఈ మేరకు జాయిన్ అయ్యానని తెలిపారు.గ్రేడ్ 1 అధికారిణి ఇక్కడి రాజకీయంతో గ్రేడ్ 3 పోస్టుకింద విధులు నిర్వహించాల్సి వచ్చిందని పలువురు చర్చించుకుంటున్నారు.

**ఇంచార్జి పాలనలో కోవెలకుంట్ల పంచాయితి** ఈవో పోస్టు ఖాళీగా ఉందని వచ్చిన నాగ లక్ష్మి ఇక్కడ ఖాళీ చూపించక పోవడంతో కోవెలకుంట్ల పంచాయితి కి ఈవోఆర్డీ ప్రకాష్ నాయుడే ఇంచార్జి ఈవో గా బాధ్యతలు నిర్వహిస్తున్నాడు.

## స్వాతంత్ర దినోత్సవ ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీ గోవిందరావు నగరపాలక సంస్థ కమిషనర్ శారదా దేవి



**తిరుపతి బ్యూరో చీఫ్ ఆగస్టు 13 నంది పత్రిక** పోలీస్ పెరేడ్ గ్రౌండ్ లో జరుగుతున్న స్వాతంత్ర్య దినోత్సవ ఏర్పాట్లను గురువారం రాత్రి జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీ గోవిందరావు, నగరపాలక సంస్థ కమిషనర్ (ఎఫ్.ఏ.సి) శారదా దేవి పరిశీలించారు. అన్ని ఏర్పాట్లు పక్కాగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ పరిశీలనలో ఆర్డీవో రామ్మోహన్, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, తుడా, మునిసిపల్ సూపరింటెండెంట్ ఇంజనీర్లు రవీంద్ర, శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజనీర్ తులసి కుమార్, డి. ఈ. లు రాజు, మహేష్, శిల్ప తదితరులు ఉన్నారు.

# వ్యక్తి ప్రాణాలు కాపాడిన విజిబుల్ పోలీసింగ్

### కుటుంబ కలహాలతో రైలు పట్టాలపై పడుకుని ఆత్మహత్యాయత్నం చేసుకోబోతున్న వ్యక్తిని వేగంగా స్పందించి క్షణాల్లో కాపాడిన కడప తాలూకా పోలీసులు



**కడప బ్యూరో చీఫ్ ఆగస్టు 13 నంది పత్రిక** విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా వాహనాల తనిఖీ చేస్తున్న పోలీసులకు స్థానికుల సమాచారంతో తాలూకా ఎస్.ఐ మహమ్మద్ రఫీ మెరుపు వేగంతో స్పందించి క్షణాల్లో విగత జీవిగా మారకుండా సురక్షితంగా కాపాడి ప్రజల మన్ననలు అందుకున్నారు. వివరాల్లోకెళితే ... గురువారం సాయంత్రం తాలూకా పరిధిలోని ఫాతిమా మెడికల్ కాలేజీ వద్ద విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా విధుల్లో ఉన్న ఎస్.ఐ మహమ్మద్ రఫీ వాహనాలను తనిఖీ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో కుటుంబ కలహాలతో ఓ వ్యక్తి రైలు పట్టాలపై పడుకుని ఆత్మహత్యా యత్నం చేసుకుంటున్నట్లు ఎస్.ఐ రఫీ కి స్థానికులు సమాచారమిచ్చారు. తక్షణమే రంగంలోకి దిగిన ఎస్.ఐ మహమ్మద్ రఫీ, సిబ్బంది ఫాతిమా కళాశాల సమీపంలోని అండర్ బ్రిడ్జి వద్ద రైల్వే ట్రాక్ పై ఉన్న రామరాజుపల్లి కి చెందిన వ్యక్తి వద్దకు సకాలంలో చేరుకొని ట్రాక్ పై నుండి తప్పించారు. తప్పించిన కొద్ది క్షణాలకే రైలు వెళ్లడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. సమయస్ఫూర్తితో, వేగంగా స్పందించి వ్యక్తిని కాపాడి వారి భార్య, బంధువులకు అప్పగించి ఎస్.ఐ మహమ్మద్ రఫీ కౌన్సిలింగ్ నిర్వహించారు. ప్రతి సమస్యకు పరిష్కారముంటుందని, క్షణికావేశంలో తీసుకునే నిర్ణయం ఇంట్లో తన మీద ఆధారపడి జీవిస్తున్న వారి జీవితాలు దుర్భరంగా మారతాయని తెలుసుకోవాలని ఎస్.ఐ మహమ్మద్ రఫీ సూచించారు. వ్యక్తి ప్రాణాన్ని కాపాడిన తాలూకా ఎస్.ఐ మహమ్మద్ రఫీ, సిబ్బందిని జిల్లా ఎస్.పీ శ్రీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పీ.ఎస్ ప్రత్యేకంగా అభినందించారు.

## ఎస్ ఐ ఆర్2026 ప్రక్రియను పకడ్బందీగా, పారదర్శకంగా పూర్తి చేయాలి

### నోటీసుల జారీ, పంపిణీ, విచారణలు, పెండింగ్ దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి

### ఈ సి ఐ కార్యదర్శి శ్రీ సంతోష్ కుమార్ దుబే




**తిరుపతి, బ్యూరో చీఫ్ ఆగస్టు 13 నంది పత్రిక:** ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ2026 ఐ ఆర్2026) ప్రక్రియకు సంబంధించి జిల్లా ఎన్నికల అధికారి డీఈవో ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారులు ఈ ఆర్ ఓ ఎస్ భారత ఎన్నికల సంఘం ఈ సీఐ కార్యదర్శి శ్రీ సంతోష్ కుమార్ దుబే సమీక్షా సమావేశం నిర్వహించి దిశా నిర్దేశం చేసారు.గురువారం స్థానిక కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా. ఎస్. వెంకటేశ్వర్ సమావేశంలో పాల్గొని జిల్లాలో ఎస్ ఐ ఆర్2026 ప్రక్రియలో జరుగుతున్న పురోగతిని వివరించారు.ఈ సందర్భంగా ఈసీఐ కార్యదర్శి శ్రీ సంతోష్ కుమార్ దుబే మాట్లాడుతూ ఎస్ ఐ ఆర్2026 ప్రక్రియలో ప్రతి దశను ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా సమర్థవంతంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో పారదర్శకతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, అర్హత కలిగిన ప్రతి ఓటరుకు అవకాశం కల్పించే విధంగా అధికారులు క్షేత్రస్థాయిలో సమన్వయంతో పనిచేయాలని తెలిపారు.నోటీసుల జారీ, వాటి పంపిణీ, ఓటర్ల నుంచి అందే అభ్యంతరాలు, దరఖాస్తులు, విచారణలు తదితర అంశాలను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని సూచించారు. వీఆర్వు , ఏ ఈ ఆర్ ఓ తమ పరిధిలోని పోలింగ్ స్టేషన్ల వారీగా పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలని, పెండింగ్ అంశాలను గుర్తించి వాటి పరిష్కారానికి ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని ఆదేశించారు బి ఎల్ ఓ క్షేత్రస్థాయిలో ఓటర్లకు అవసరమైన సమాచారం అందిస్తూ, వారికి సంబంధించిన దరఖాస్తులు, పత్రాలు, అభ్యంతరాలను సక్రమంగా స్వీకరించి, సంబంధిత వ్యవస్థలో అప్‌లోడ్ చేసేలా పర్యవేక్షించాలని తెలిపారు. బి ఎల్ ఓ ఎల్ ఓ పనితీరును సూపర్‌వైజర్లు, ఈఒ నిరంతరం సమీక్షించాలని సూచించారు. ఎస్ ఐ ఆర్ ప్రక్రియలో భాగంగా నిర్వహించే విచారణలను కూడా సకాలంలో పూర్తి చేయాలని, ఒకే ప్రాంతంలో అధిక సంఖ్యలో విచారణలు పెండింగ్‌లో లేకుండా ముందస్తు ప్రణాళికతో షెడ్యూల్ రూపొందించుకోవాలని సూచించారు. విచారణలకు హాజరయ్యే ఓటర్లకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేయాలని తెలిపారు. పోలింగ్ స్టేషన్ స్థాయిలో ఓటర్లకు అవసరమైన కనీస వసతులు, సమాచార ప్రదర్శన, సంబంధిత జాబితాల ప్రచురణ తదితర అంశాలను కూడా అధికారులు పరిశీలించాలని ఈ సీఐ కార్యదర్శి సూచించారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలకు అవసరమైన జాబితాలు, సమాచారం నిబంధనల మేరకు అందుబాటులో ఉంచాలని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఐ ఆర్2026 ప్రక్రియలో ఇప్పటివరకు సాధించిన పురోగతిని ఈ సీఐ కార్యదర్శికి వివరించారు. నోటీసుల జారీ, పంపిణీ, విచారణలు, ఫారమ్6, ఫారమ్7, ఫారమ్8 దరఖాస్తుల పరిష్కారం, బి ఎల్ ఓ/ బి ఎల్ ఎ సమావేశాల మినిట్స్ అప్‌లోడింగ్ తదితర అంశాలపై చేపడుతున్న చర్యలను వివరించారు. జిల్లాలో పెండింగ్‌లో ఉన్న అంశాలను గుర్తించి వాటిని వేగవంతంగా పరిష్కరించేందుకు సంబంధిత ఈ ఆర్ ఓ , ఏ ఈ ఆర్ ఓ , ఎన్నికల సిబ్బందికి స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు కలెక్టర్ తెలిపారు. అర్హత కలిగిన ఓటర్ల పేర్లు జాబితాలో ఉండేలా, అనర్హులైన లేదా నిబంధనలకు విరుద్ధంగా ఉన్న నమోదులను నిబంధనల ప్రకారం పరిశీలించేలా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు.జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో సర్ 2026 ప్రక్రియను సమన్వయంతో ముందుకు తీసుకెళ్లి, ఎన్నికల సంఘం నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం ప్రతి దశను పూర్తి చేస్తామని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్, జాయింట్ కలెక్టర్ ఆర్. గోవిందరావు, జిల్లా రెవెన్యూ అధికారి జి. నరసింహులు, తిరుపతి మున్సిపల్ ఇన్‌చార్జి కమిషనర్ శారదాదేవి, ఆర్డీఓలు రామ్మోహన్, బానుప్రకాష్ రెడ్డి, దేవేంద్ర రెడ్డి, డిప్యూటీ స్పెషల్ కలెక్టర్లు భరత్ నాయక్, నాగార్జున, డీఆర్‌డీఏ పీడీ శోభన్ బాబు, ఎన్నికల విభాగం అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# ముగిసిన జ్ఞాన జ్యోతి శిక్షణ...

**చాగలమర్రి ఆగస్టు 13 నంది పత్రిక** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న పథకాలలో జ్ఞాన జ్యోతి శిక్షణ ద్వారా మాత శిశు సంరక్షణకు ప్రాధాన్యత నిస్తూ మాతా శిశు మరణాలను తగ్గించేందుకు, పౌష్టికాహార లోపం లేకుండా ఉండేందుకు అంగన్వాడీ కార్యకర్తలకు శిక్షణ ఇస్తున్నామన్నామని ఐసిడిఎస్ సూపర్వైజర్ సుశీల గురువారం తెలియజేశారు. కార్యక్రమంలో అభ్యసన సామర్థ్యాలను పెంపొందించుటకు గాను 3 విడతలుగా జ్ఞాన జ్యోతి శిక్షణ కార్యక్రమం ఇవ్వాల్సి ఉండగా రెండు దశల్లో శిక్షణ పూర్తి చేసినట్లు, చివరి విడత వచ్చే వారంలో శిక్షణ ఇస్తున్నామన్నారు. రిసోర్స్ లు తెలియజేస్తూ త్రీ స్కూల్ విద్యను మరింత మెరుగ్గా అందించేందుకు శిక్షణ చాలా ఉపయోగపడుతుందన్నారు.

## లష్కరే చీఫ్ హాఫీజ్ సయీద్‌కు పాక్ అండ

పంద్రాగస్టు వేడుకలను రెండు రోజుల్లో భారత్ జరుపుకోనుంది. అలాంటి వేళ.. నిషేధిత ఉగ్రవాద సంస్థ లష్కర్ ఎ తైబా చీఫ్‌పై పాకిస్థాన్ మాజీ మంత్రి, అవామీ ముస్లిం లీగ్ నాయకుడు షేక్ రషీద్ అహ్మద్ ప్రశంసల వర్షం కురిపించారు. అలాగే భారత్‌పై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. లష్కర్ ఎ తైబా చీఫ్ హాఫీజ్ సయీద్‌కు తాను సేవకుడిని ఆయన ప్రకటించారు. హాఫీజ్ సయీద్ వెంట పాకిస్థాన్‌తోపాటు తాము ఉన్నామని ఈ సందర్భంగా ప్రకటించారు. పాకిస్థాన్ వైపు కనీసం కన్నెత్తి చూస్తే భారత్‌ను అల్లా నాశనం చేస్తారని హెచ్చరించారు. ఆ దేశంలో పక్షుల కిలకిలారావాలు వినపడవని అన్నారు. దేవాలయాల్లో గుడి గంటలు కూడా మోగవని తీవ్ర స్వరంతో పాక్ మాజీ మంత్రి పేర్కొన్నారు. భారత్‌లో పాకిస్థాన్‌కు వ్యతిరేకంగా ఏం జరగదని ఆయన అన్నారు. అమెరికా పర్యటనలో ఉన్నప్పుడు తన ఫోన్‌లో హాఫీజ్ సయీద్ ఫోన్ నెంబర్‌ను అధికారులు గుర్తించారని చెప్పారు. దీంతో ఆ దేశం నుంచి తనను బహిష్కరించారని ఈ సందర్భంగా పాక్ మాజీ మంత్రి షేక్ రషీద్ అహ్మద్ గుర్తు చేసుకున్నారు. బహిరంగ సభలో షేక్ రషీద్ చేసిన ఈ వ్యాఖ్యల వీడియో వైరల్ అవుతోంది. లష్కర్ ఎ తైబా సీనియర్ కమాండర్, పాకిస్థాన్ మార్కజీ ముస్లిం లీగ్ అధ్యక్షుడు ఖాలీద్ మసూద్ సంధుతోపాటు ఆ సంస్థ కేంద్ర సలహా కమిటీ సభ్యుడు ఖారీ మొహమ్మద్ యాకూబ్ షేక్ సమక్షంలో పాక్ మాజీ మంత్రి ఈ వ్యాఖ్యలు చేశారు.

# నీరు లేక ఎండిన కుందూ

### శ్రీశైలం డ్యాంలో నిరున్న కుందూకు వదలని అధికారులు

### త్రాగునీటి కి ఇబ్బందులు పడుచున్న గ్రామాలు




**కోవెలకుంట్ల ఆగష్టు 13నందిపత్రిక** అనాదిగా కుందూనది పరివాహక గ్రామాలకు కుందూ లో పారె నీరే శరణ్యం నది నీటి తోనే ఆయా గ్రామాల ప్రజలు జీవనం సాగిస్తున్నారు. పాణ్యం వద్ద నది ప్రారంభం నుండి ప్రొద్దుటూరు వద్ద పెన్నాలో కలిసేంతవరకు వందలాది గ్రామాల ప్రజలు ఈ నీటితోనే జీవనం సాగిస్తున్నారు. అయితే ఈ ఏడు వచ్చిన ఎల్ నినో వర్షాభావం వల్ల గత వేసవి నుండి నది ఎండిపోయింది. దింతో పరివాహక గ్రామాల ప్రజలు గుక్కెడు నీటి కోసం అల్లాడుతున్నారు. ఏటి ఒడ్డున చెలిమలు త్రవ్వి అందులో ఊరిన నీటిని తెచ్చుకొని త్రాగుతున్నారు.

**శ్రీశైలం లో నీరు ఉన్నా దిగువకు వదలని అధికారులు** మన ఏపీలో వర్షాలు లేకపోయిన కృష్ణా నది ఎగువన మహారాష్ట్ర కర్ణాటక లో కురిసిన వర్షాలకు పైన ఉన్న జలాశయలు నిండి వరద దిగువ శ్రీశైలం చేరింది ప్రస్తుతం 879 అడుగుల నీరు ఉండగా ఈ నీరు రాయలసీమ కు జీవన ఆధారం అయిన పోతిరెడ్డి పాడును చేరుకున్నాయి అయితే అక్కడనుండి ఇరిగేషన్ అధికారులు నీటిని కుందూకు వదలడంలేదు. దింతో కుందూ గ్రామాల ప్రజలు నీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుచున్నారు.

## ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి : ఎమ్మెల్యే గిత్త జయసూర్య.



**నందికొట్కూరు ఆగష్టు 13( నంది పత్రిక)** ప్రభుత్వ వైద్యశాలకు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేలా వైద్యులు కృషి చేయాలని ఎమ్మెల్యే గిత్త జయ సూర్య వైద్య సిబ్బందిని ఆదేశించారు. గురువారం నందికొట్కూరు పట్టణంలోని సామాజిక ఆరోగ్య కేంద్రం నందు ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గిత్త జయసూర్య హాజరయ్యారు. సమావేశంలో ఎమ్మెల్యే వైద్య సిబ్బందికి సామాజిక ఆరోగ్య కేంద్రమునకు వచ్చే రోగుల పట్ల గౌరవప్రదంగా నడుచుకుంటూ, మెరుగైన వైద్య సేవలు అందించి, ఆరోగ్య కేంద్ర పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకొనేలా చూడాలని, వైద్యులు కచ్చితంగా సమయం పాటించాలని ఆయన సూచించారు. వైద్య సేవలు అందించడంలో నిర్లక్ష్యం చేయరాదని, సమయ వేళలు పాటించకపోతే అలాంటి సిబ్బందిపై తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటరామిరెడ్డి డాక్టర్స్ జాకి, రాజశేఖర్, ప్రవీణ్ కుమార్, హెడ్ నర్స్ భువనేశ్వరి, ఆస్పత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు రంగారెడ్డి, మీనాక్షి మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రత్యేక ఓటర్ల జాబితా ను నిర్ణీత గడువులోపు పూర్తి చేయాలి



**నంద్యాల బ్యూరో, ఆగస్టు 13(నంది పత్రిక):-** ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో భాగంగా ఓటర్ల జాబితాకు సంబంధించి అభ్యంతరాలు, క్లెయిమ్ ల పరిష్కార ప్రక్రియ తదితర అంశాలపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి (సీఈఓ ) వివేక్ యాదవ్ గురువారం అన్ని జిల్లాల కలెక్టర్ల తో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిగా జిల్లా నుంచి హాజరైన జిల్లా కలెక్టర్ రాజ కుమారి గణియా.. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ.. ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు క్లెయిమ్ లు మరియు అభ్యంతరాల పరిష్కార ప్రక్రియను వేగవంతం చేయాలని తెలిపారు. సార్ ప్రక్రియకు సంబంధించి సవరించిన షెడ్యూల్ ప్రకారం అన్ని కార్యక్రమాలను నిర్ణీత గడువులో పూర్తి చేయాలని ఆదేశించారు. ఓటర్ల కు సౌలభ్యం కల్పించేందుకు పోలింగ్ కేంద్రాలలో ఆగస్టు 22, 23, 29 మరియు 30 తేదీలలో (స్పెషల్ కాంపెయిన్ డేస్) ప్రత్యేక ప్రచార దినాలు నిర్వహించాలని తెలిపారు. ఓటర్ల జాబితా పరిశీలన, దరఖాస్తు ఫారం లు మరియు తగిన సూచనల విషయంలో ప్రజలకు సహాయ పడేందుకు ప్రచార దినాలలో బూత్ స్థాయి అధికారులు మరియు రాజకీయ పార్టీల ఏజెంట్లు పోలింగ్ కేంద్రాలలో అందుబాటులో ఉంటారన్నారు. ఓటర్ల నమోదు ప్రక్రియ మరియు దరఖాస్తుల పరిష్కారం అన్ని సమగ్రంగా, పారదర్శకంగా మరియు చట్టబద్ధమైన మార్గదర్శకాలు అనుగుణంగా జరగాలని తెలిపారు. యువ ఓటర్లను (18-19) వయసు గల వారు నమోదు చేసుకునేందుకు విస్తృత ప్రచారం కల్పించాలని, పాఠశాలలో మరియు విద్యాసంస్థలలో ప్రత్యేక శిబిరాలను ఏర్పాటు చేయాలని తెలిపారు. కలెక్టరేట్ నుండి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో సార్ ప్రక్రియకు సంబంధించిన ప్రతి దశను పర్యవేక్షిస్తూ, పెండింగ్‌లో ఉన్న కేసులను వేగంగా పరిష్కరించేలా కృషి చేస్తున్నామని తెలిపారు. డ్రాఫ్ట్ పబ్లికేషన్ సంబంధించిన వివరాలను పోలింగ్ కేంద్రాల వారీగా ప్రజలకు అందుబాటులో ఉంచడం జరింగిందనీ తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ ఈ ఆర్ ఓ , ఏఈ ఆర్ ఓ లు మాట్లాడుతూ.. డ్రాఫ్ట్ పబ్లికేషన్స్ సంబంధించిన వివరాలను ప్రతి పోలింగ్ కేంద్రాల పరిధిలో ప్రజలకు అందుబాటులో ఉంచాలని తెలిపారు. బిఎల్ ఓ లు ఓటర్లకు నోటీసులు అందజేసి ఆధార ధ్రువపత్రాల తో పాటు వారి సంతకము మరియు ఫోటోలు తీసుకోవాలని తెలిపారు. నోటీసులు ఇచ్చిన తర్వాత హీరింగ్ కి ఓటర్లు తప్పక హాజరు అయ్యేలా చూడాలన్నారు. జిల్లాలో ఫారం 6,7,8 కు సంబంధించి చాలా పెండింగ్ లో ఉన్నాయని వీలైనంత త్వరగా పరిష్కరించాలన్నారు

## స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఐరన్ క్లబ్ జిమ్ ఆధ్వర్యంలో 'మహా రక్తదాన శిబిరం'

**వెలుగోడు, ఆగస్టు 13 (నంది పత్రిక):** ఆగస్టు 15న స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని వెలుగోడులోని 'ఐరన్ క్లబ్ జిమ్' ఆధ్వర్యంలో బృహత్తర "మహా రక్తదాన శిబిరం" నిర్వహిస్తున్నట్లు జిమ్ నిర్వాహకులు సాదిక్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... "శరీర దారుఢ్యమే కాదు... సమాజ శ్రేయస్సు కూడా మన ప్రధాన లక్ష్యం" అనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఆగస్టు 15 శనివారం ఉదయం 11:00 గంటల నుండి వెలుగోడులోని ఐరన్ క్లబ్ జిమ్ ప్రాంగణంలో ఈ శిబిరం ప్రారంభమవుతుందన్నారు.మన రక్తం ప్రతి చుక్క ఆపదలో ఉన్న ఒకరి ప్రాణాన్ని కాపాడగలదని, కాబట్టి జిమ్ సభ్యులు, స్థానిక యువత మరియు వెలుగోడు గ్రామ ప్రజలందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని ఆయన పిలుపునిచ్చారు. రక్తదానం చేయాలనుకునే ఆసక్తి గలవారు నేరుగా వెలుగోడు ఐరన్ క్లబ్ జిమ్ వద్ద గానీ, లేదా 7993118813 ఫోన్ నంబరులో గానీ సంప్రదించాలని నిర్వాహకులు కోరారు.



# గంగా-జమునా తెహజీబ్: భిన్నత్వంలో ఏకత్వానికి సజీవ సాక్ష్యం

**-ప్రేమ, మానవత్వం, సహజీవనాన్ని చాటిన సూఫీ బోధనలు.**

**-ఉమ్మడి సంస్కృతి, సంప్రదాయాలతో బలపడిన సోదరభావం.**

**-వైవిధ్యమే భారతదేశానికి అసలైన బలం.**




**నంద్యాల ఆగస్టు 13 ( నంది పత్రిక ):-** ఒక దేశం కేవలం చట్టాలు, పాలనా వ్యవస్థల ద్వారా మాత్రమే గాక, అక్కడ నివసించే ప్రజల ఉమ్మడి ఆచారాలు, నైతిక విలువలు మరియు సామరస్యపూర్వక జీవన విధానం ద్వారా బలంగా నిలబడుతుంది. వైవిధ్యభరితమైన భాషలు, విశ్వాసాలు, ప్రాంతీయ గుర్తింపులతో శోభిల్లే భారతదేశం, ఈ ప్రయాణంలో భారతీయ ముస్లిం సమాజం వహించిన పాత్ర, చూపిన భాగస్వామ్యం ఎంతో విశిష్టమైనవి. సమాజంలో సోదరభావాన్ని పెంచడంలో ఎంతో సహాయం చేసాయి. ఇది కేవలం ఒక చారిత్రక పరిణామం మాత్రమే కాదు, రెండు విశిష్ట నాగరికతల మధ్య ఏర్పడిన సుందరమైన సాంస్కృతిక సంగమం. భారతీయ ఇస్లాం ఏకాంతంగా విడిపోకుండా, ఇక్కడి స్థానిక సంప్రదాయాలతో సృజనాత్మకంగా మేళవించి, దేశానికి నేటికీ గర్వకారణంగా ఉన్న గంగా-జమునా తెహజీబ్ ప్రాణం పోసింది. ఈ ఐక్యతా స్ఫూర్తిని చాటిచెప్పిన అత్యంత ప్రభావవంతమైన శక్తులలో సూఫీ సంప్రదాయం ఒకటి. అజ్మీర్‌కు చెందిన ఖ్వాజా మొయినుద్దీన్ చిష్తీ, ఢిల్లీకి చెందిన నిజాముద్దీన్ ఔలియా, పంజాబ్‌కు చెందిన బాబా ఫరీద్ మరియు బెంగాల్‌కు చెందిన షా జలాల్ వంటి సూఫీ సన్యాసులు సామాజిక స్ఫూర్తిని తీర్చిదిద్దడంలో పరివర్తనాత్మక పాత్ర పోషించారు. వీరి బోధనలు నిస్వార్థ ప్రేమ, వినయం, మానవ సేవ మరియు దైవసన్నిధిలో అందరూ సమానులే అనే భావనను చాటిచెప్పాయి. వీరు స్థానిక ప్రజల భాషల్లోనే సంభాషిస్తూ, కులమతాలకు అతీతంగా అందరినీ ఆదరించారు. వారి ఖాన్ఖాలు (సూఫీ ఆశ్రమాలు) అన్ని వర్గాల ప్రజలు ఒకచోట చేరే ప్రేమ మందిరాలుగా మారి, సామాజిక సమైక్యతకు ప్రాథమిక వేదికలుగా నిలిచాయి. దైవప్రేమ, అంతర్గత శుద్ధి మరియు కరుణ అనే ఈ ఆధ్యాత్మిక సూత్రాలు నాటి భక్తి ఉద్యమంతో మమేకమై, సామాజిక వ్యత్యాసాలను తుడిచిపెడుతూ ఒక బలమైన నైతిక చట్రాన్ని నిర్మించాయి. ఆధ్యాత్మిక రంగంలోనే కాక, వాస్తుశిల్పం, భాష మరియు కళా రంగాలలోనూ ఇస్లామిక్ సంప్రదాయాలు భారతదేశాన్ని ఎంతగానో సుసంపన్నం చేశాయి. తాజ్ మహల్, కుతుబ్ మినార్, హుమాయున్ సమాధి వంటి అద్భుత కట్టడాలు పర్షియన్, మధ్య ఆసియా మరియు దేశీయ శైలుల అపూర్వ సంగమానికి నిదర్శనాలు. ఇవి ఉమ్మడి వారసత్వానికి సజీవ సాక్ష్యాలుగా నిలిచాయి. అలాగే, విభిన్న వర్గాలను అనుసంధానించే తీపి భాషగా 'ఉర్దూ' ప్రాణం పోసుకుంది. అమీర్ ఖుస్రో, మీర్ తఖీ మీర్, మీర్జా గాలిబ్ మరియు అల్లామా ఇక్బాల్ వంటి మహాకవులు ప్రేమ, ఐక్యత, మానవతా విలువలపై అద్భుతమైన సాహిత్యాన్ని అందించారు. ముఖ్యంగా అమీర్ ఖుస్రో సంగీతం, కవిత్వం మరియు భాషలో భారతీయ-పర్షియన్ అంశాలను మేళవించి సాంస్కృతిక సంశ్లేషణకు ప్రతీకగా నిలిచారు. రోజువారీ పండుగలు, ఆచారాలు కూడా ఈ సామరస్యానికి బలమైన పునాదులు వేశాయి. ఈద్-ఉల్-ఫితర్, (రంజాన్) ఈద్-ఉల్-అజ్హా (బక్రీద్) పండుగలు కేవలం మతాచారాలకే పరిమితం కాకుండా పరస్పర ఆప్యాయతలు, వంటల పంపిణీ, జకాత్ మరియు సదఖా వంటి దానధర్మాల ద్వారా సామాజిక సంక్షేమానికి తోడ్పడుతున్నాయి. వివిధ దర్గాల వద్ద నిర్వహించే 'లంగర్' (ఉచిత అన్నదాన సంప్రదాయం) ధనిక-పేద, మత భేదాలు లేకుండా అందరి ఆకలి తీరుస్తూ సమ్మిళిత భావనను చాటుతోంది. ఆధునిక భారత నిర్మాణంలోనూ ముస్లిం నాయకులు, మేధావులు ఈ ఉమ్మడి వారసత్వం నుంచే స్ఫూర్తి పొందారు. స్వాతంత్ర్య సమరయోధుడు మౌలానా అబుల్ కలాం ఆజాద్ వంటి మహనీయులు జాతీయవాదాన్ని గట్టిగా విశ్వసించారు. న్యాయం, సమానత్వం, సోదరభావం అనే ఇస్లామిక్ ఆదర్శాలు భారత రాజ్యాంగ లక్ష్యాలతో సంపూర్ణంగా ఏకీభవించాయి. సమకాలీన భారతదేశంలోనూ ఇస్లామిక్ సంప్రదాయాలు సామాజిక సమైక్యతకు తోడ్పడుతున్నాయి. ఇస్లాంలో చెప్పబడిన సామాజిక బాధ్యత, మానవ సేవ వంటి సూత్రాలు విపత్తులు, సంక్షోభ సమయాల్లో దేశప్రజలకు చేయూతనందిస్తున్నాయి. అజ్మీర్ షరీఫ్, నిజాముద్దీన్ దర్గా, హాజీ అలీ వంటి ఆధ్యాత్మిక కేంద్రాలు నేటికీ అన్ని మతాల విశ్వాసులను ఆకర్షిస్తూ మతసామరస్య వారధులుగా విరాజిల్లుతున్నాయి. ఖవ్వాలీలు, సాంప్రదాయ సంగీత రూపాలు ప్రజల హృదయాలను ఒకే వేదికపైకి చేరుస్తున్నాయి. బనారసీ చేనేత కళాకారులు, వివిధ సాంప్రదాయ హస్తకళల ద్వారా ముస్లిం సమాజం దేశ ఆర్థిక పురోగతికి, సాంస్కృతిక కొనసాగింపునకు నిరంతరం కృషి చేస్తోంది. వర్తమాన సమాజానికి ఈ చరిత్ర ఇచ్చే సందేశం అత్యంత స్పష్టం: భారతదేశంలో సోదరభావం అనేది కేవలం చట్టాల ద్వారా మాత్రమే కాక, మన ఉమ్మడి సంస్కృతి, జీవన విధానం ద్వారా నిలకడగా కొనసాగుతోంది. ఈ మహత్తర మిశ్రమ సంస్కృతి నిర్మాణంలో తమ పూర్వీకుల తోడ్పాటును స్మరించుకోవడం ప్రతి ఒక్కరికీ గర్వకారణం. ఈ సాంస్కృతిక వారసత్వాన్ని గౌరవించడం అంటే మన ఉమ్మడి విలువల్లో భాగస్వాములవడం, సమ్మిళితత్వ సంప్రదాయాలను కాపాడుకోవడం, మరియు భారతీయ జీవన విధానంలో అంతర్భాగమైన కరుణ, సహజీవనం అనే ఆదర్శాలను మరింత బలోపేతం చేయడమే. వైవిధ్యమే మన అసలైన బలం. పరస్పర గౌరవం, ఉమ్మడి మానవతా విలువల ఆధారంగా ప్రయాణం కొనసాగించాలి

## హోమ్ గార్డుల ఆదర్శం...పదవీ విరమణ పొందిన హోమ్ గార్డుకు రూ.3,98,310 ఆర్థిక సాయం

**జిల్లా ఎస్.పి శ్రీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ చేతుల మీదుగా అందచేత**

**హోమ్ గార్డుల ఐకమత్యాన్ని అభినందించిన జిల్లా ఎస్.పి**



**కడప బ్యూరో చీఫ్ ఆగస్టు 13 నంది పత్రిక** మానవత్వం, ఐకమత్యం కేవలం మాటల్లోనే కాదని జిల్లాలోని హోమ్ గార్డులు నిరూపించారు. తమతో కలిసి విధులు నిర్వహించి పదవీ విరమణ పొందిన హోమ్ గార్డుకు అండగా నిలబడి అభినందనలు అందుకున్నారు. వివరాల్లోకి వెళ్తే.. లో మైదుకూరు డి.ఎస్.పి కార్యాలయంలో హోమ్ గార్డుగా విధులు నిర్వర్తిస్తూ ఇటీవల పి.నరసింహులు ( హెచ్.జి 177) పదవీ విరమణ పొందారు. ఈ సందర్భంగా పి.నరసింహులు కు తమ వంతు సాయం అందించేందుకు జిల్లాలోని హోమ్ గార్డులందరూ ముందుకు వచ్చారు. స్వచ్ఛందంగా ఒకరోజు వేతనాన్ని వితరణగా ఇచ్చి పోగు చేసి రూ.3,98,310 సేకరించారు. ఈ ఆర్థిక సాయాన్ని గురువారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా ఎస్.పీ శ్రీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ గారి చేతుల మీదుగా రూ.3,98,310 చెక్కును ఎస్. నూర్ అహమ్మద్ కు అందచేశారు. ఈ సందర్భంగా హోమ్ గార్డుల ఐకమత్యాన్ని, వారి గొప్ప మనసును జిల్లా ఎస్.పి గారు ప్రత్యేకంగా అభినందించారు. పదవీ విరమణ పొందిన హోమ్ గార్డు ఎస్. నూర్ అహమ్మద్ కుటుంబ యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఆర్.ఐ ఎ.శివరాముడు పాల్గొన్నారు.

## జిల్లాలో ఏపీ టెట్ పరీక్షలు సజావుగా ప్రశాంత వాతావరణం లో జరుగుతున్నాయి

**జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి**



**భీమవరం బ్యూరో చీఫ్, ఆగస్టు 13, నంది పత్రిక** జిల్లాలో (ఏపీ టెట్) పరీక్షలు సజావుగా, ప్రశాంత వాతావరణంలో జరుగుతున్నాయని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. భీమవరం ఎస్ ఆర్ కె ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో జరుగుతున్న టెట్ పరీక్షా నిర్వహణ తీరును పరిశీలించేందుకు జిల్లా కలెక్టర్ పరీక్షా కేంద్రాన్ని గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పరీక్షా కేంద్రంలోని పరీక్షా గదులు, అభ్యర్థుల హాజరు,భద్రతా ఏర్పాట్లు, సీసీ కెమెరాల పర్యవేక్షణ తదితర అంశాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ. (ఏపీ టెట్) పరీక్షలు సజావుగా, ప్రశాంత వాతావరణంలో జరుగుతున్నాయని తెలిపారు. జిల్లాలో ఈనెల 5వ తేదీ నుండి 16వ తేదీ వరకు భీమవరంలోని ఎస్ ఆర్ కెఆర్ ఇంజనీరింగ్ కళాశాల, డిఎన్ఆర్ కళాశాలలో రెండు కేంద్రాలలో పరీక్షలు నిర్వహించడం జరుగుతోదన్నారు. ఈ 2 కేంద్రాలలో 4800 మంది అభ్యర్థులు పరీక్షలు రాస్తున్నారన్నారు.ప్రభుత్వ మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని, విధులు నిర్వహిస్తున్న సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. అభ్యర్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన మౌలిక సదుపాయాలు, తాగునీరు తదితర ఏర్పాట్లు అందుబాటులో ఉండేలా చూడాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. జిల్లా కలెక్టర్ వెంట జిల్లా విద్యాశాఖ అధికారి ఓ వి ఎస్ అనిల్ కుమార్, కళాశాల సిబ్బంది తదితరులు ఉన్నారు.

# పర్యావరణ పరిరక్షణ కు తమ వంతు బాధ్యతగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలి





**జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి**

**భీమవరం బ్యూరో చీఫ్ చీఫ్ ఆగస్టు 13 నంది పత్రిక** హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా కొపల్లె జెడ్.పి. హైస్కూల్‌లో మొక్కలు నాటిన జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి. దేశభక్తి, జాతీయ ఐక్యత, పర్యావరణ పరిరక్షణపై ప్రజలు, విద్యార్థుల్లో అవగాహన కల్పించే ఉద్దేశంతో గురువారం కాళ్ల మండలం కొపల్లె గ్రామంలోని జెడ్.పి. హైస్కూల్‌లో మొక్కలు నాటే కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై పాఠశాల ఆవరణలో విద్యార్థులతో కలిసి మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ దేశభక్తి స్ఫూర్తిని పెంపొందించుకోవడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు తమ వంతు బాధ్యతగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని అన్నారు. పచ్చదనం పెంపొందించడం ద్వారా పర్యావరణ సమతుల్యతను కాపాడుకోవచ్చని, విద్యార్థులు చిన్ననాటి నుంచే ప్రకృతి పరిరక్షణపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. హర్ ఘర్ తిరంగా కార్యక్రమం ద్వారా ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేసి జాతీయ జెండా పట్ల గౌరవాన్ని చాటడంతో పాటు దేశ ఐక్యత, సమగ్రత, దేశభక్తి భావాలను ప్రజల్లో మరింత బలోపేతం చేయాలనే సందేశాన్ని విస్తృతంగా తీసుకెళ్లాలని పేర్కొన్నారు.మొక్కలు నాటే కార్యక్రమం అనంతరం జిల్లా కలెక్టర్ పాఠశాల విద్యార్థులు, డ్వామా పిడి డాక్టర్ కె. సిహెచ్ అప్పారావు, జిల్లా విద్యా శాఖ అధికారి ఒ. వి. ఎస్. అనీల్ కుమార్, ఇతర అదకారుల తో కలిసి హర్ ఘర్ తిరంగా ర్యాలీని ప్రారంభించారు. విద్యార్థులు జాతీయ జెండాలను చేతబూని దేశభక్తి నినాదాలతో ర్యాలీలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు జాతీయ జెండా ప్రాధాన్యత, దేశభక్తి, జాతీయ సమైక్యతపై ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. కార్యక్రమంలో డ్వామా పిడి డాక్టర్ కె. సిహెచ్ అప్పారావు, జిల్లా విద్యా శాఖ అధికారి ఒ. వి. ఎస్. అనీల్ కుమార్, యం ఆర్ ఒ సుందర్ సింగ్, యంపిడిఓ జి. నాగేశ్వరరావు, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి కె. కిరణ్ కుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.








## అంతర్జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా హెచ్.ఐ.వి, ఎయిడ్స్ పై కళాజాత, ఎల్ఈడి స్క్రీన్ ప్రచార రథాన్ని జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి ప్రారంభించారు.

**జిల్లా కలెక్టరుతో పాటు జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివకిషోర్, జిల్లా జాయింటు కలెక్టరు డా.యం.జె. అభిషేక్ గౌడ, అసిస్టెంటు కలెక్టరు సి.హెచ్.శ్రావణ్ కుమార్ రెడ్డి లు .**

**ఏలూరు బ్యూరో చీఫ్, ఆగస్టు 13 నంది పత్రిక:** స్థానిక ఇండోర్ స్టేడియంలో గురువారం అంతర్జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా హెచ్.ఐ.వి, ఎయిడ్స్ పై కళాజాత, ఎల్ఈడి స్క్రీన్ ప్రచార రథాన్ని జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి ప్రారంభించారు. జిల్లా కలెక్టరుతో పాటు జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివకిషోర్, జిల్లా జాయింటు కలెక్టరు డా.యం.జె. అభిషేక్ గౌడ, అసిస్టెంటు కలెక్టరు సి. హెచ్.శ్రావణ్ కుమార్ రెడ్డి లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ యువత హెచ్ఐవీఎయిడ్స్‌పై అవగాహన కలిగి, అపోహలకు దూరంగా ఉండాలని సూచించారు. హెచ్ఐవీ వ్యాప్తి నివారణకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతమైన ప్రవర్తనను పాటించాలని, అనుమానం ఉన్నప్పుడు సమీపంలోని ప్రభుత్వ వైద్యఆరోగ్య కేంద్రాల్లో పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు. కళాజాత ప్రచారరథం ద్వారా జిల్లాలో 10 రోజులు, ఎల్ఈడి స్క్రీన్ ప్రదర్శనలు 15 రోజులు, ఎయిడ్స్ కంట్రోలరు అధికారులు సిబ్బందిచే 60 రోజులు కార్యక్రమాలు జిల్లాలోని అన్ని మండలాలు, అన్ని గ్రామాలలో ప్రచారకార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. ఉన్నత పాఠశాలలు, కళాశాలలు, షాపింగు మాల్స్, బస్సుస్టాండు, రైల్వేస్టేషన్లు, జనసంచారం ఉన్న ముఖ్యమైన కూడల్లో ప్రచార, అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఎల్ఇడి స్క్రీన్లు, కళారూపాలు, పాటలు, నాటికలు, ఇతర ప్రజా ప్రదర్శనలు ద్వారా సులభంగా అందరికీ అర్థమయ్యే రీతిలో సందేశాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని అన్నారు.జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివకిషోర్ మాట్లాడుతూ హెచ్ఐవీతో జీవిస్తున్న వ్యక్తులు పట్ల వివక్ష చూపకుండా, వారికి సామాజికంగా అండగా నిలవాల్సిన అవసరం మనందరిపై ఉందన్నారు. యువత ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకుని, ఆరోగ్యంపై సరైన సమాచారాన్ని తెలుసుకుని అలవాటు చేసుకోవాలని సూచించారు. కళాజాత, ఎల్ఈడి స్క్రీన్ ప్రచారరథం ద్వారా జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో ప్రజాప్రదర్శనలు ద్వారా హెచ్ఐవీఎయిడ్స్ నివారణ, జాగ్రత్తలు, పరీక్షలు, చికిత్స తదితర అంశాలుపై ప్రజలకు పూర్తి అవగాహన కల్పించాలని తెలిపారు. యువత బాధ్యతాయుతమైన ప్రవర్తనను అలవర్చుకుని, ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింటు కలెక్టరు యంజె.అభిషేక్ గౌడ, అసిస్టెంటు కలెక్టరు సి.హెచ్.శ్రావణ్ కుమార్ రెడ్డి, జిల్లా రెవిన్యూ అధికారి యం.శ్రీదేవి, జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి డా.యు.శోభ, క్లస్టరు ప్రోగ్రామ్ అధికారి జె.శ్యామ్ సన్, జిల్లా ఎయిడ్స్ సహాయ కంట్రోలు అధికారి యస్.విజయలక్ష్మి, వివిధ శాఖలు అధికారులు, కళాజాత కళాకారులు, తదితరులు పాల్గొన్నారు.



## ఢిల్లీ పేలుళ్ల వెనుక అల్‌ఖైదా అనుబంధ సంస్థ ఐక్యరాజ్యసమితి నివేదిక వెల్లడి

ఢిల్లీ పేలుళ్ల వెనుక అల్‌ఖైదా అనుబంధ ఉగ్రవాద సంస్థ అల్‌ఖైదా ఇన్ ఇండియన్ సబ్‌కాంటినెంట్ కుట్ర ఉందని ఐక్యరాజ్యసమితి నివేదిక వెల్లడించినట్లు సమాచారం. 2025 నవంబర్‌లో ఢిల్లీలోని ఎర్రకోట సమీపంలో జరిగిన కారు బాంబు పేలుడు ఘటనపై దర్యాప్తు నేపథ్యంలో ఈ అంశాలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. అల్‌ఖైదా ప్రాంతీయ కార్యకలాపాలను విస్తరిస్తున్న ఉగ్రవాద సంస్థగా నివేదిక పేర్కొన్నట్లు తెలుస్తోంది. తాలిబన్ల నుంచి మద్దతు, ఆశ్రయం లభిస్తున్నట్లు ఐక్యరాజ్య సమితి నివేదికలో ప్రస్తావించినట్లు సమాచారం. దీంతో పలు ప్రాంతాల్లో అల్‌ఖైదా నెట్‌వర్క్ మరోసారి బలపడుతున్నదనే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ముఖ్యంగా భారత్ సహా ఆయా దేశాల్లో ఉగ్రవాద కార్యకలాపాలకు అల్‌ఖైదా ముప్పుగా మారే అవకాశం ఉందని భద్రతా వర్గాలు భావిస్తున్నాయి. 2025 నవంబర్‌లో ఎర్రకోట సమీపంలో జరిగిన కారు బాంబు పేలుడు ఘటన దేశవ్యాప్తంగా తీవ్ర కలకలం రేపింది. ఈ ఘటనకు సంబంధించిన కుట్ర, ఉగ్రవాద నెట్‌వర్క్‌పై దర్యాప్తు కొనసాగుతున్న నేపథ్యంలో ఐక్యరాజ్య సమితి నివేదికలోని అంశాలు కీలకంగా మారాయి. అల్‌ఖైదా తన కార్యకలాపాలను విస్తరించేందుకు ప్రాంతీయ నెట్‌వర్క్‌లను ఉపయోగించుకునే ప్రయత్నం చేస్తోందని నివేదికలో పేర్కొన్నట్లు తెలుస్తోంది. తాలిబన్ల మద్దతుతో పలు ప్రాంతాల్లో సురక్షిత స్థావరాలు లభిస్తున్నాయనే ఆరోపణలు కూడా ఈ నివేదికతో మరోసారి చర్చకు వచ్చాయి. ఉగ్రవాద సంస్థల కదలికలను నిశితంగా పర్యవేక్షించాల్సిన అవసరాన్ని ఈ పరిణామాలు స్పష్టం చేస్తున్నాయి. ఢిల్లీ పేలుళ్ల కేసులో మరిన్ని వివరాలు వెలుగులోకి వచ్చే కొద్దీ ఈ అంతర్జాతీయ ఉగ్రవాద నెట్‌వర్క్‌పై మరింత స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com

# ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేసి దేశభక్తి, జాతీయ సమైక్యత పట్ల గౌరవాన్ని చాటాలి.





**ఏలూరులో ఉత్సాహంగా పండుగ వాతావరణంలో ఘనంగా 'హర్ ఘర్ తిరంగా' 100 అడుగులు జాతీయ జెండాతో, 1200 మంది విద్యార్థిని, విద్యార్థులతో భారీ ర్యాలీ. ర్యాలీని జెండా ఊపి ప్రారంభించి, జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి, జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివకిశోర్, జిల్లా జాయింటు కలెక్టరు డా.యం.జె. అభిషేక్ గౌడ, అసిస్టెంటు కలెక్టరు సి.హెచ్.శ్రావణ్ కుమార్ రెడ్డి స్వయంగా సైకిల్ త్రొక్కుతూ ర్యాలీలో పాల్గొన్నారు, రెండవ సారి జాతీయజెండా చేతబట్టి నడకతో ర్యాలీని నిర్వహించారు..**

**ఏలూరు బ్యూరో చీఫ్, ఆగష్టు 13 నంది పత్రిక:** జాతీయ సమైక్యత, సమగ్రతలను చాటిచెప్పే జాతీయ జెండాను ప్రతీ ఒక్కరూ తమ ఇళ్లపై ఎగురవేయాలని జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి పిలుపునిచ్చారు. జిల్లా కలెక్టరుతో పాటు జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివకిశోర్, జిల్లా జాయింటు కలెక్టరు డా.యం.జె.అభిషేక్ గౌడ,అసిస్టెంటు కలెక్టరు సి.హెచ్.శ్రావణ్ కుమార్ రెడ్డి లు పాల్గొన్నారు.

భారీ ర్యాలీ ఇండోర్ స్టేడియం నుండి జన్మభూమి పార్కు, క్రొత్త బస్సు స్టాండు, జిల్లా పరిషత్తు, జిల్లా ఫైర్ స్టేషను సెంటరు, జిల్లా విద్యాశాఖ కార్యాలయం, స్టేటుబ్యాంకు మీదుగా ఇండోర్ స్టేడియంకు చేరి ర్యాలీని ముగించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ దేశఐక్యత, సమగ్రతను కాపాడు కుంటూ వికసిత్ భారత్ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని అన్నారు. దేశభక్తి, జాతీయ సమైక్యతను చాటుతూ దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని అన్నారు. ఎందరో స్వాతంత్ర్య సమర యోధులు త్యాగాలు ఫలితంగా మనం ఈ రోజు స్వేచ్ఛావాయువులను పీలిస్తున్నామని, వారి ఆశయాలకు అనుగుణంగా భారతదేశ అభివృద్ధికి ప్రతీ ఒక్కరూ కృషిచెయ్యాలని అన్నారు. ప్రతీ ఒక్కరిలో దేశభక్తి ప్రతిబింబించే విధంగా ఎప్పుడూ మననం చేసుకుంటూ, జాతీయ జెండాను ఇంటిపై ఎగురవేయాలన్నారు. స్వాతంత్ర సంగ్రామ కాంక్షను రగిల్చిన ఆనాటి స్వాతంత్రోద్యమ ఘట్టాలను ప్రతీ ఒక్కరూ స్మరించుకుంటూ, ముందుకు అడుగులు వెయ్యాలని అన్నారు.

జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివకిషోర్ మాట్లాడుతూ బ్రిటిష్ వారిని తరిమికొట్టి భారతదేశానికి స్వాతంత్ర్యం తెచ్చుకున్నామని, అదే స్ఫూర్తితో కలిసికట్టుగా పనిచేసి భారతదేశ నిర్మాణంలో మనవంతు కృషిచేద్దామని అన్నారు. ప్రతి ఇంటిపై, వాణిజ్య సంస్థలు, కార్యాలయాలుపై జాతీయ జెండాను సగర్వంగా ఎగుర వెయ్యాలని, యువత, విద్యార్థుల్లో దేశభక్తి, జాతీయ భావాలను మరింతగా పెంపొందించాలని అన్నారు. దేశఐక్యత, సమగ్రతను కాపాడుకోవడంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. దేశభక్తి, దేశచరిత్ర, సంస్కృతి సంప్రదాయాలను, జాతీయ గౌరవానికి మరింత పెంపొందించే బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి యం.శ్రీదేవి, జెడ్పీ సిఈవో పి.జగదాంబ, విజిలెన్స్ స్పెషల్ డిప్యూటీ కలెక్టరు ఎల్.దేవకీదేవి, ఆర్డీవో కె.లక్ష్మీప్రసన్న, సెట్ వేల్ సిఇవో కె.యస్.ప్రభాకర్ రావు, జిల్లా స్పోర్ట్స్ అభివృద్ధి అధికారి సయ్యద్ అబ్దుల్ అజీజ్, నగర పాలక సంస్థ కమీషనరు ఏ.భానుప్రతాప్, జిల్లా పంచాయతీశాఖ అధికారి జి.వి.కె.మల్లిఖార్జున రావు, జిల్లా విద్యాశాఖ అధికారి యం.వెంకటలక్ష్మమ్మ, డిఆర్డిఏ పి.డి. టి.వి.విజయలక్ష్మి, వివిధ శాఖలు అధికారులు, పట్టణ ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, అధ్యాపకులు, వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, కళాకారులు, స్థానిక ప్రజలు, విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.








# గురుపట్లగూడెం రోడ్డులో తిరంగా యాత్ర

### స్కూల్ ప్రాంగణం దేశభక్తి నినాదాలతో మార్మోగింది



**చింతలపూడి బ్యూరో చీఫ్, ఆగష్టు 13: నంది పత్రిక** 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా చింతలపూడి నగర పంచాయతీలోని గురుపట్లగూడెం రోడ్డులో ఉన్న జడ్పీ గర్ల్స్ హైస్కూల్‌లో బుధవారం ఘనంగా తిరంగా యాత్ర నిర్వహించారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్మాటూరి చక్రధరావు ఆధ్వర్యంలో, ఉపాధ్యాయులు మరియు విద్యార్థినుల సహకారంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ తిరంగా యాత్రకు చింతలపూడి శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.కార్యక్రమంలో భాగంగా విద్యార్థినులు, ఉపాధ్యాయులు, సిబ్బందితో కలిసి ఎమ్మెల్యే రోషన్ కుమార్ చేతిలో జాతీయ జెండాను పట్టుకుని ర్యాలీగా పయనించారు. "భారత్ మాతా కీ జై", "జై హింద్" నినాదాలతో పాఠశాల ప్రాంగణం మొత్తం దేశభక్తి వాతావరణంతో నిండిపోయింది. ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ, యువత దేశ నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థినులు, పోలీస్ మరియు రెవెన్యూ శాఖల అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# ఆదర్శంగా నిలిచిన రాజ్యసభ ఎంపి విజయ్

### తొలి వేతనాన్ని ఆర్మీ జవాన్ల సంక్షేమానికి అందచేత

రాజ్యసభ సభ్యులు చింతకాయల విజయ్ గొప్ప మనసును చాటుకుని అందరికీ ఆదర్శంగా నిలిచారు. అమరులైన ఆర్మీ జవాన్ల కుటుంబాలకు ఎంపీ అండగా నిలిచారు. ఎంపీగా తనకొచ్చిన మొదటి నెల జీతం మూడు లక్షల రూపాయలను దేశ రక్షణ కోసం ప్రాణాలర్పించిన అమరవీరులైన ఆర్మీ జవాన్ల కుటుంబాల సంక్షేమం కోసం విరాళంగా అందించారు. ఈ విరాళం చెక్కును భారత కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌కు విజయ్ స్వయంగా అందజేశారు.

దేశం కోసం అహర్నిశలు శ్రమిస్తూ, ప్రాణత్యాగాలు చేసిన సైనికుల కుటుంబాలకు అండగా నిలవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని.. అందులో భాగంగానే ఈ చిరు సాయం చేసినట్లు విజయ్ స్పష్టం చేశారు. పదవి చేపట్టిన వెంటనే తొలి వేతనాన్ని సైనికుల కుటుంబాల కోసం వెచ్చించడం పట్ల విజయ్‌ను పలువురు ప్రశంసిస్తున్నారు.

# జిల్లా ఆర్థిక ప్రగతికి బ్యాంకర్లు సమన్వయంతో పనిచేయాలి...!




**డిసిసి, డిఎల్ఆర్సి బ్యాంకర్ల సమావేశంలో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి ఆదేశాలు**

**స్మార్ట్ కిచెన్ సేవలో కెనరా బ్యాంకు సహకారం అభినందనీయం..**

**కడప బ్యూరో చీఫ్, ఆగష్టు 13: నంది పత్రిక** జిల్లాలో వ్యవసాయం, సూక్ష్మ చిన్న పరిశ్రమలు, మహిళా స్వయం ఉపాధి, ఆహార శుద్ధి రంగాలకు మరింత ప్రోత్సాహం అందించేలా బ్యాంకులు, ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్, జిల్లా మేజిస్ట్రేట్ శ్రీధర్ చెరుకూరి సూచించారు. గురువారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అధ్యక్షతన డిస్ట్రిక్ట్ కన్సల్టెటివ్ కమిటీ డిసిసి డిస్ట్రిక్ట్ లెవెల్ రివ్యూ కమిటీ డి ఎల్ ఆర్ సి బ్యాంకర్స్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి వివిధ ప్రధాన బ్యాంకుల రీజనల్ మేనేజర్లు హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లాలోని అన్ని బ్యాంకులకు నిర్దేశించిన పలురకాల ఋణ లక్ష్యాలు, సాధించిన ప్రగతిని ఆయా బ్యాంకుల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... బ్యాంకులు, ఉద్యానవన, గ్రామీణాభివృద్ధి, వ్యవసాయం తదితర శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేస్తేనే జిల్లాలో వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు, మహిళా పారిశ్రామికవేత్తలు, సూక్ష్మ పరిశ్రమలు మరింత అభివృద్ధి చెందుతాయన్నారు.జిల్లాలో ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి మొత్తం రూ.30,610 కోట్ల రుణ ప్రణాళికను నిర్దేశించగా, జూన్ 30 నాటికి రూ.10,819.54 కోట్ల రుణాలు అందించి 35.34 శాతం ప్రగతి సాధించినట్లు సమావేశంలో వెల్లడైందన్నారు. ప్రాధాన్యత రంగానికి నిర్దేశించిన రూ.23,744 కోట్ల లక్ష్యంలో రూ.7,518.41 కోట్లు, వ్యవసాయ రంగంలో రూ.18,816 కోట్ల లక్ష్యానికి రూ.5,686.73 కోట్లు రుణాలుగా అందించామన్నారు. సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల విభాగంలో రూ.4,088 కోట్ల లక్ష్యానికి రూ.1,745.11 కోట్లు రుణాలుగా అందించి 42.68 శాతం ప్రగతి నమోదైందన్నారు.ఆహార శుద్ధి రంగంపై ప్రత్యేక దృష్టిలి

ప్రధానంగా ప్రధానమంత్రి సూక్ష్మ ఆహార శుద్ధి పరిశ్రమల క్రమబద్ధీకరణ పథకం పి ఎం ఎఫ్ ఎం ఈ ద్వారా రైతులు, మహిళా సంఘాలు, చిన్న పారిశ్రామికవేత్తలకు అందుబాటులో ఉన్న అవకాశాలపై విస్తృత అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. ఉద్యానవన శాఖ, గ్రామీణాభివృద్ధి శాఖల సమన్వయంతో ఆహార శుద్ధి పరిశ్రమలకు సంబంధించి ప్రత్యేక అవగాహన శిబిరాలు నిర్వహించి, అర్హులైన వారికి పథకం ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలో 202627 సంవత్సరానికి ఎం ఎస్ ఎం ఈ కింద 115 ఖాతాలకు రూ.8.75 కోట్ల రుణ లక్ష్యం కాగా.. పలువురు ఆశక్తిదారుల నుండి అందిన దరఖాస్తులను పరిశీలిస్తున్నట్లు, పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించి, పోర్టల్‌లో వివరాలను వెంటనే నవీకరించాలని బ్యాంకులకు సూచించారు.

**మహిళా సంఘాలకు రుణాలతో ఉపాధి** గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో స్వయం సహాయక సంఘాల బ్యాంకు అనుసంధానంలో భాగంగా జిల్లాలో 11,485 సంఘాలకు రూ.1,606.09 కోట్ల మేర సూక్ష్మ రుణ ప్రణాళికలు రూపొందించగా, 5,975 సంఘాలకు రూ.865.60 కోట్ల రుణాలు మంజూరయ్యాయి. ఇప్పటివరకు 4,976 సంఘాలకు రూ.576.40 కోట్ల రుణాలు పంపిణీ కాగా, 45.53 శాతం ప్రగతి నమోదైందన్నారు. మహిళల ఆధ్వర్యంలోని వ్యాపారాలను ప్రోత్సహించేందుకు 21,736 మంది వ్యాపారవేత్తలకు రూ.305.82 కోట్ల మేర ప్రణాళికలు రూపొందించగా, 7,996 మందికి రూ.134.84 కోట్ల రుణాలు మంజూరయ్యాయన్నారు.




**రైతులకు రుణాలు, బీమాపై అవగాహన పెంచాలి** ఖరీఫ్‌రబీ సీజన్లకు రైతులకు పంట రుణాలు, వ్యవసాయ కాలపరిమితి రుణాలు లక్ష్యాలకు అనుగుణంగా అందించాలని కలెక్టర్ సూచించారు. కౌలు రైతులకు పంట సాగు హక్కు కార్డుల ఆధారంగా రుణ సదుపాయం కల్పించడంపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. 202627లో స్వల్పకాలిక పంట రుణాల లక్ష్యం రూ.11,630 కోట్లు కాగా, ఇప్పటివరకు రూ.5,780.88 కోట్ల మేర రుణాలు అందించినట్లు తెలిపారు.

**ఆర్థిక అక్షరాస్యతకు విస్తృత కార్యక్రమాలు** ప్రజలకు బ్యాంకింగ్ సేవలు, పొదుపు, సామాజిక భద్రతా పథకాలు, స్వయం సహాయక సంఘాల బ్యాంకు అనుసంధానం తదితర అంశాలపై అవగాహన కల్పించేందుకు ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. జూన్ 2026 నాటికి జిల్లాలో 1,282 అవగాహన శిబిరాల ద్వారా 31,733 మందికి ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కల్పించినట్లు సమావేశంలో వివరించారు.

**"స్టార్ట్ అప్ కడప" కు సహకారం అందించాలి** జిల్లాలో ప్రారంభ దశకు చేరుకున్న "స్టార్ట్ అప్ కడప" ఎంట్రప్రెన్యూర్ కేంద్రం ద్వారా దాదాపు ఏడాదికి 100 వరకు నైపుణ్య శిక్షణా కార్యక్రమాలను నిర్వహించి.. ఆయా రంగాల్లో యువతకు నైపుణ్యాలను అందించి ప్రొఫెషనల్ ఎంట్రప్రెన్యూర్లుగా అభివృద్ధి చేసే కార్యక్రమాలపై బ్యాంకర్లు కూడా భాగస్వామ్యం వహించి ఆర్థిక చేయూతను ఇవ్వాలన్నారు.

**స్మార్ట్ కిచెన్ సేవలో కెనరా బ్యాంకు సహకారం అభినందనీయం..**

"ప్రజల ఆరోగ్యం, విద్యార్థుల సంక్షేమం కోసం చేపడుతున్న స్మార్ట్ కిచెన్లకు కెనరా బ్యాంకు యాజమాన్యం రెండు ఫుడ్ ట్రక్కులను అందించడం అభినందనీయం అని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సేవా స్ఫూర్తికి కెనరా బ్యాంకు యాజమాన్యానికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. స్మార్ట్ కిచెన్లు, 'స్టార్టప్ కడప' వంటి వినూత్న కార్యక్రమాలు జిల్లాలో ప్రజలకు మరింత మేలు చేసేలా ముందుకు సాగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమాలను మరింత బలోపేతం చేసేందుకు ఇతర బ్యాంకుల యాజమాన్యాలు కూడా తమ వంతు సహకారం అందించాలన్నారు. ప్రభుత్వ కార్యక్రమాలకు బ్యాంకులు, ప్రైవేటు సంస్థలు, ప్రజలు కలిసి చేయూతనిస్తే.. కడప అభివృద్ధి మరింత వేగవంతం అవుతుందన్నారు. కేవలం ఆర్థిక సహాయం మాత్రమే కాకుండా.. సమాజ అభివృద్ధిలో భాగస్వాములుగా నిలవడం ప్రతి సంస్థ సామాజిక బాధ్యత అన్నారు. కెనరా బ్యాంకు చూపించిన ఈ స్ఫూర్తిని ఇతర సంస్థలు కూడా ఆదర్శంగా తీసుకుని ముందుకు రావాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు.కార్యక్రమంలో ముందుగా.. జిల్లా లీడ్ బ్యాంకు చీఫ్ మేనేజర్ జనార్ధనం... డిసిసి, డిఎల్ఆర్సి సమావేశం కు సంబంధించిన అజెండా, వివరాలను, పలు శాఖల ద్వారా ప్రభుత్వం అందజేస్తున్న రుణాల ప్రగతిని ఆయా శాఖల అధికారులు కలెక్టర్ కి వివరించారు. ఈ సమావేశంలో యూబీఐ ఎజిఎం లక్ష్మీ తులసి, కెడిసిసి సీఈఓ రాజమణి, ఎస్బిఐ ఆర్ఎం అబ్దుల్ రావుఫ్, రీజర్వ్ బ్యాంక్ ఎల్డిఓ ఎలమంద, ఏపిజిబి కడప ఆర్ఎం శ్రీనివాస్ ప్రసాద్, రాజంపేట ఆర్ఎం రాఘవేంద్ర, డిఆర్డీఏ పిడీ రాజ్యలక్ష్మి, ఇండస్ట్రీస్ జీఎం చాంద్ బాషా, డీఏవో సుబ్రహ్మణ్యేశ్వర రావు, ఉద్యాన శాఖ జిల్లా అధికారి రవీంద్ర బాబు, అనుబంధ శాఖల అధికారులు, వివిధ బ్యాంకుల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# పదవులు కాదు.. ప్రజల విశ్వాసమే ఎమ్మెల్యే కన్నా సంపాదించుకున్న అసలైన ఆస్తి

**- నియోజకవర్గాలు మారాయి.. కాలం మారింది.. కానీ కన్నాపై ప్రజల అభిమానం మారలేదు**

**- యువ రాజకీయ నాయకత్వానికి కన్నా లక్ష్మీనారాయణ జీవితం ఒక స్ఫూర్తి**

**- ఐదు దశాబ్దాల ప్రజాజీవితమే అతిపెద్ద రాజకీయ విశ్వవిద్యాలయం**

**- మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు**



**గుంటూరు, బ్యూరో చీఫ్ ఆగస్ట్ 13: నంది పత్రిక**లిసుదీర్ఘ రాజకీయ ప్రస్థానంలో ఐదు దశాబ్దాల పాటు ప్రజల మధ్యే ఉంటూ వారి విశ్వాసాన్ని, అభిమానాన్ని నిలబెట్టుకోవడం సాధారణ విషయం కాదని, సీనియర్ నాయకుడు, సత్తెనపల్లి శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ రాజకీయ జీవితం నేటి యువ నాయకత్వానికి ఒక స్ఫూర్తిదాయక పాఠమని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. గుంటూరులో కన్నా లక్ష్మీనారాయణ 50 ఏళ్ల ప్రజాసేవా ప్రస్థానం రాజకీయ స్వర్ణోత్సవ సంబరాల్లో పాల్గొన్న మంత్రి అచ్చెన్నాయుడు ఆయనకు తన తరపున, కూటమి పార్టీల తరపున హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ.. 50 ఏళ్ల రాజకీయ ప్రస్థానం అంటే సాధారణ విషయం కాదు. ఒక ఎన్నిక గెలవడం గొప్ప విషయం కావచ్చు. కానీ ఐదు దశాబ్దాల పాటు ప్రజల మధ్య ఉండి, వారి విశ్వాసాన్ని, అభిమానాన్ని నిలబెట్టుకోవడం అసాధారణమైన విషయం. విద్యార్థి నాయకుడిగా ప్రారంభమైన కన్నా లక్ష్మీనారాయణ ప్రయాణం గుంటూరు జిల్లా యూత్ అధ్యక్షుడిగా, ఎమ్మెల్యేగా, మంత్రిగా, రాష్ట్ర పార్టీ అధ్యక్షుడిగా ఎన్నో కీలక బాధ్యతలు నిర్వర్తించే స్థాయికి ఎదిగింది" అని కొనియాడారు. 1989, 1994, 1999, 2004లో పెదకూరపాడు నుంచి, 2009లో గుంటూరు వెస్ట్ నుంచి, 2024లో సత్తెనపల్లి నుంచి ఎమ్మెల్యేగా ఎన్నిక కావడం కన్నా లక్ష్మీనారాయణపై ప్రజలకు ఉన్న అపారమైన నమ్మకానికి నిదర్శనమని మంత్రి పేర్కొన్నారు. 'నియోజకవర్గాలు మారాయి... కాలం మారింది... రాజకీయ పరిస్థితులు మారాయి... కానీ కన్నాపై ప్రజల అభిమానం మాత్రం మారలేదు. అదే ఆయన నిజమైన రాజకీయ బలం అని అచ్చెన్నాయుడు అన్నారు. మంత్రిగా పరిశ్రమలు, వాణిజ్యం, ఎగుమతులు, ఫుడ్ ప్రాసెసింగ్, గృహ నిర్మాణం, వ్యవసాయం వంటి కీలక శాఖలను నిర్వహించి కన్నా లక్ష్మీనారాయణ తనదైన ముద్ర వేశారని తెలిపారు. 20182020 మధ్య రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడిగా కూడా పార్టీకి నాయకత్వం వహించారని గుర్తుచేశారు. రాజకీయాల్లో ఎన్నో పదవులు నిర్వహించినప్పటికీ ప్రజలతో ఉన్న ఆత్మీయ అనుబంధమే కన్నా లక్ష్మీనారాయణను ప్రత్యేకమైన నాయకుడిగా నిలబెట్టిందన్నారు.కన్నా రాజకీయ జీవితాన్ని చూస్తే ఒక విషయం స్పష్టంగా తెలుస్తుంది. రాజకీయమంటే పదవి కాదు... బాధ్యత. రాజకీయమంటే అధికారం కాదు... ప్రజాసేవ. రాజకీయమంటే ఐదేళ్ల ప్రయాణం కాదు... జీవితకాల నిబద్ధత. ఆయన సంపాదించుకున్న అసలైన ఆస్తి పదవులు కాదు... ప్రజల విశ్వాసం, కార్యకర్తల అభిమానం, ప్రజలతో ఏర్పడిన ఆత్మీయ బంధం" అని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. కన్నా లక్ష్మీనారాయణ రాజకీయ స్వర్ణోత్సవం ఒక వ్యక్తికి సంబంధించిన వేడుక మాత్రమే కాదని, ప్రజాజీవితంలోకి రావాలనుకునే ప్రతి యువ నాయకుడికి ఆయన ప్రస్థానం ఒక స్ఫూర్తి అని అన్నారు. "ఐదు దశాబ్దాల ప్రజాజీవితమే అతిపెద్ద రాజకీయ విశ్వవిద్యాలయం. కన్నా ..

. మీరు 50 ఏళ్ల రాజకీయ మైలురాయిని చేరుకున్నారు. కానీ ఇది ముగింపు కాదు... మరో కొత్త అధ్యాయానికి ప్రారంభం కావాలి. మీ అనుభవం రాష్ట్రానికి, మీ రాజకీయ పరిజ్ఞానం యువ నాయకత్వానికి మరింత ఉపయోగపడాలి" అని ఆకాంక్షించారు. కన్నా లక్ష్మీనారాయణ నిండు నూరేళ్లు సంపూర్ణ ఆయురారోగ్యాలతో ఉండి, మరెన్నో సంవత్సరాలు ప్రజలకు సేవ చేయాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. "జన నాయకుడు కన్నా 50 ఏళ్ల రాజకీయ స్వర్ణోత్సవ ప్రస్థానానికి హృదయపూర్వక అభినందనలు. ఆయన ప్రజాసేవా ప్రస్థానం చిరస్థాయిగా కొనసాగాలి" అంటూ మరోసారి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# పార్లమెంట్‌ను అపవిత్రం చేశారు !

తిలా పాపం తలా పిడికెడు అన్నట్లుగా.....పార్లమెంటు సమావేశాలు మట్టి కరవడానికి అందరూ బాధ్యులే. 19 రోజుల పాటు ఎవరికి వారే అన్నట్లుగా వ్యవహరించి ఎన్నుకున్న ప్రజలను అవామానానికి గురి చేశారు. ప్రజలు ఎంతో నమ్మకంతో వీరిని ఎన్నుకుని పంపితే చట్టసభలను చట్టుబండలు చేస్తున్నారు. సమస్యలను చర్చించకుండా..వ్యక్తిగత ఎజెండాలతో భ్రష్టు పట్టించారు. ఇలాంటి నేతలు ప్రజల సమస్యలు పరిష్కరిస్తా రని, వారి ఆశలను పరిశీలిస్తారని అనుకోవడం బుద్ధితక్కువ తప్ప మరోటి కాదు. చట్టసభల్లో సమస్యలు చర్చించాలి. సమస్యలకు సమాధానాలు రాబట్టాలి. చట్టాలను చేయాలి. కానీ ఇవేవీ జరగకుండా విపక్షాలు అడ్డుకుంటే..అధికార పక్షం చోద్యం చూసింది. దొందూ దొందే అన్నచందంగా సమావేశాలు సాగకుండా 19 రోజుల పాటు నానా రభస సృష్టించారు. చివరి రోజు గురువారం కూడా సభలు సజావుగా సాగక పోవడంతో ఉభయ సభలను నిరవధికంగా వాయిదా వేశారు. మొత్తంగా ఈ 19 రోజులు ప్రతిపక్ష సభ్యుల ఆందోళనల మధ్య ఎటువంటి కార్యకలాపాలు జరగకుండానే వాయిదాపడ్డాయి. దీంతో పార్లమెంటు సమావేశాలు మొదలైన జులై 20 నుంచి ఇప్పటిదాకా 19 రోజులు సభా కార్యకలాపాలు తుడిచిపెట్టుకుపోయాయి. అధికార, ప్రతిపక్షాలు పట్టు వీడకపోవడంతో ఆఖరి రోజూ సజావుగా సాగలేదు. విద్యార్థుల ఆందోళనపై చర్చకు సిద్ధమని బుధవారం కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా సవాల్ విసిరారు. చర్చకు ప్రతిపక్షం అంగీకరిస్తే పార్లమెంటు సమావేశా లను పొడిగించడానికీ సిద్ధమని కేంద్రం తెలిపింది. అయితే ఆయన లెక్చర్ వినడానికి సిద్ధంగా లేమని ప్రతిపక్షం ఆ సవాల్‌ను తోసిపుచ్చింది. బుధవారం ఉదయం 11గంటలకు లోక్‌సభ సమావేశం కాగానే ప్రతిపక్ష సభ్యులు వెల్‌లోకి వచ్చి నినాదాలు చేశారు. చర్చను ప్రారంభిద్దామని మంత్రి కిరణ్ రిజిజు ప్రతిపాదించినా ఫలితం లేకుండా పోయింది. దీంతో సభ నిరవధికంగా వాయిదా పడింది. ప్రభుత్వం చర్చకు సిద్ధంగా ఉంటే ప్రతిపక్షం పారిపోవడం తొలిసారిగా చూస్తున్నా' అని పార్లమెంటరీ వ్యవహారా మంత్రి కిరణ్ రిజిజు వ్యాఖ్యానించారు. నిజయోకవర్గ సమస్యలను ఎలాగూ ప ట్టించుకోవడం లేదు. అలాగే దేశ సమస్యలపైనా బాధ్యత లేదు. ప్రతిపక్షం బలంగా గళం వినిపిస్తేనే ప్రభుత్వాలు తలవంచుతాయి. ఆందోళన చేయడం కూడా ఓ రకమైన నిరసన అని చెప్పుకుని తప్పించుకోవడం మినహా విపక్షం చేసిందేమీ లేదు. పార్లమెంట్ లోపాలా, బయటా ధర్నాలు చేయడం మినహా సాధించిందేమీ లేదు. దీనికోసం ప్రజలు ఎంపిలను ఎన్నుకోలేదు. విద్యార్థుల ఆందోళనలపై ప్రభుత్వం చర్చకు సిద్ధమని చెప్పడం.. అమిత్ షా ప్రతిష్ఠ అనే గాలి బుడగ పేలిపోయాక దానిలో గాలిని నింపడానికి చేసిన చివరి ప్రయత్నంగా రాహుల్ అభివర్ణించారు. అసలు తమపై పెల్లెట్ గన్‌లతో కాల్పులు జరపడానికి ఎవరు ఆదేశించారో తెలుసుకోవాలని యువత కోరుకుంటున్నారని రాహుల్ పట్టుపడుతూ వచ్చారు. అమిత్ షా ఉపన్యాసం వినడానికి సిద్ధంగా లేమని తేల్చి చెప్పారు. విద్యార్థుల ఆందోళనలు, వాటికి సంబంధించిన అంశాలపై చర్చకు సిద్ధంగా ఉన్నానని అమిత్ షా తెలిపారు. ప్రతిపక్షాలు చర్చను కోరుతూ లోక్‌సభ స్పీకరుకు లేఖ ఇవ్వాలని, వారు అడిగే అన్ని ప్రశ్నలకు సమాధానాలు ఇస్తానని ఆయన స్పష్టం చేశారు. మొత్తం చర్చలో తాను పాల్గొంటానని తేల్చి చెప్పారు. చర్చ నుంచి తాను పారిపోతున్నా నన్న ప్రతిపక్షాల ఆరోపణలపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. అనంతరం ఆయన స్పీకర్‌కు లేఖ రాశారు. ప్రతిపక్షాలతో సంప్రదించి విద్యార్థుల ఆందోళనలపై చర్చ చేపట్టాలని కోరారు. కానీ విపక్షం చర్చకు సిద్ధంగా లేదని తేలిపోయింది. కేవలం బలప్రదర్శన వేదికగా వర్షాకాల సమావేశాలు నిలిచాయి. విపక్షాలు బంలగా ఉన్నాయని చాటి చెప్పడానికి ప్రయత్నించారు. ప్రధానంగా విదేశీ విరాళాల సవరణ బిల్లును అడ్డుకోవడం కోసం చేసిన ప్రయత్నం ఫలించింది. ప్రజలు ఇప్పుడు ఆలోచించాల్సిన సమయం వచ్చింది. ఉభయ సభలు ఈ వర్షాకాల సమావేశాల్లో సజావుగా జరగకూడదన్న విపక్షం ఎజెండా విజయం సాధించింది. పార్లమెంటులో విపక్షాల నినాదాలు, పోడియంలోకి దూసుకుని రావడం, స్పీకర్ ఓంబిర్లా వారించడం నిత్యకృత్యంగా మారాయి. దీంతో సమావేశాలను విపక్ష పార్టీలు కావాలనే స్తంభింపచేసాయి. ఆశ్చర్యకరమైన విషయం ఏమంటే అధికార పార్టీ సభ్యులు కూడా ఈ సమావేశాల్లో మకరద్వారం వద్ద ప్రతిపక్షాలను నిలదీస్తూ 'రాహుల్ గాంధీ జవాబ్ దో..' అని నినాదాలు చేశారు. అయితే ఇవేవీ ప్రజలకు ఉపయోగపడే వ్యవహారాలు కావు. అటు అధికార పార్టీ, ఇటు విపక్ష పార్టీలు రెండూ బాధ్యతారహితంగా వ్యవహరిస్తున్నాయనడంలో ఎలాంటి సంకోచం అవసరం లేదు. నినాదాలు చేస్తున్న పాలక, ప్రతిపక్ష సభ్యుల తీరును ప్రజలు గమనించారు. ఎవరేంటో తెలుసుకుంటున్నారు. వీరితీరుపైనా జెన్‌జీలు దృష్టి సారించాలి. బాధ్యతారహితంగా వ్యవహరిస్తున్న నాయకులను కనిపెట్టాలి. లేకుంటే పార్లమెంట్ సమావేశాలకు అర్థం లేకుండా పోతుంది. ఇలా 19 రోజులు సభలను వృధా చేసినందుకు నేతల జీతభత్యాలను కట్ చేయాలి. వారికి తగిన ఫైన్ వేయాలి. అప్పుడే నేతల్లో జవాబుదారీతనం వస్తుంది.

# వేలం వెర్రిగా భూముల అమ్మకం

## ప్రభుత్వ భూముల జాడలేకుండా మాయం రాయదుర్గం భూ వేలాన్ని వెంటనే ఆపాలి సిఎం రేవంత్‌కు హరీష్ రావు లేఖ

రాష్ట్రంలో ఎక్కడ పడితే అక్కడ భూముల అమ్మకాలు చేస్తున్నారంటూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. భూముల అమ్మకాలపై ప్రశ్నలు సంధిస్తూ సీఎంకు హరీశ్ లేఖ రాశారు. 'ఎక్కడ ప్రభుత్వ భూములు కనిపిస్తే అక్కడ అమ్మకాలేనా? నాడు ప్రభుత్వ భూములు పెద్దలు ఇచ్చిన జాతి సంపద అని ఉపన్యాసాలు దంచిన నువ్వు.. నేడు ఎక్కడ భూములు కనిపిస్తే అక్కడ వేలం వేస్తూ, ప్రజల ఆస్తులను అమ్మకానికి పెడుతున్నావు' అంటూ ఫైర్ అయ్యారు. కంచ గచ్చిబౌలి, లగచర్ల, మౌలానా ఆజాద్ నేషనల్ ఉర్దూ యూనివర్సిటీ నేడు రాయదుర్గ్ ఇలా ఎక్కడికక్కడ భూములు అమ్మే కుట్రలు చేస్తుండటం సిగ్గుచేటని మాజీ మంత్రి మండిపడ్డారు. రాయదుర్గ్ పన్మక్త గ్రామంలోని సర్వే నం.83/1లో 10.63 ఎకరాల హెరిటేజ్ భూమిని ఆగస్టు 17, 21 తేదీల్లో వేలం వేయడానికి సిద్ధం కావడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. 2020లో ఇదే భూములపై రక్షణ కోరుతూ రేవంత్ కోర్టు మెట్లు ఎక్కారని గుర్తుచేశారు. ప్రతిపక్షంలో ఒక మాట.. అధికారంలోకి వచ్చిన తర్వాత మరో మాటనా అని ప్రశ్నించారు. హెరిటేజ్ భూములను కాపాడాల్సిన ప్రభుత్వం.. వాటినే వేలం వేసి అమ్మేందుకు ఎందుకు తొందరపడుతోందని నిలదీశారు. ఇదే సర్వే నంబర్‌లో గతంలో 6.2 ఎకరాలు సుమారు ఎకరాకు 237 కోట్ల చొప్పున వేలం వేస్తే, ఎస్‌బీఐ కోర్టుకు ఎక్కిందని... ప్రస్తుతం ఈ అంశం హైకోర్టు పరిధిలో ఉందని వెల్లడించారు. అయినా, అదే సర్వే నంబర్‌లో

మరో 10.63 ఎకరాలను వేలం వేయడం వెనుక ఆంతర్యం ఏమిటని.. న్యాయ వ్యవస్థ అంటే గౌరవం లేదా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ భూమిపై అనేక వివాదాలు ఉన్నాయని.. భూమి ఎవరిదో తేల్చకుండా వేలం వేయడం ఎందుకన్నారు. భూమి ఎవరిదో తేల్చలేని ప్రభుత్వం.. భూమిని అమ్మడానికి మాత్రం ఎందుకు తొందరపడుతోందని అడిగారు. రూ. 2,000 కోట్ల విలువైన హెరిటేజ్ భూములను అమ్మే హక్కు కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎవరు ఇచ్చారంటూ మండిపడ్డారు. నాడు పీసీసీ అధ్యక్షుడిగా ప్రభుత్వ భూములను తెలంగాణ జాతి సంపదగా అభివర్ణించిన రేవంత్ రెడ్డి.. అధికారంలోకి వచ్చిన తర్వాత మాట మార్చారని..' ఇంచు ప్రభుత్వ భూమిని కూడా అమ్మబోము' అన్న హామీ ఏమైందని నిలదీశారు. అసెంబ్లీ సాక్షిగా ప్రభుత్వ భూములను అమ్మబోమని చెప్పిన రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాటలకు విలువ లేదా అని అన్నారు. భూముల వేలంపై రేవంత్ రెడ్డి వైఖరి చూస్తుంటే ఊసరవెల్లి కూడా సిగ్గుపడే పరిస్థితి వచ్చిందని విమర్శించారు. సుప్రీంకోర్టు కూడా ఆస్తిని పరిరక్షించడం, కొత్తగా ఆస్తి సృష్టించకుండా చూడాల్సిన అవసరాన్ని స్పష్టం చేసిందని హరీశ్ గుర్తుచేశారు. అలాంటి పరిస్థితుల్లో వివాదాస్పద భూమిని వేలం వేసి కొత్త హక్కులు సృష్టించడం ఏ విధమైన పరిపాలనా బాధ్యత అని ప్రశ్నించారు. ఆగస్టు 17, 21 తేదీల్లో జరగనున్న వేలాలను వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. అలాగే సర్వే నం.83కు సంబంధించిన హెరిటేజ్, రెవెన్యూ, సర్వే, వక్ఫ్ రికార్డులన్నింటినీ బయటకు తీసి సమగ్రంగా విచారణ జరిపి, వాస్తవాలు నిగ్గు తేల్చాలన్నారు. హక్కులు, వివాదాలు తేలకముందే ఈ భూములను కొనుగోలు చేస్తే.. భవిష్యత్తులో న్యాయపరమైన సమస్యలు తప్పవని హెచ్చరించారు. భవిష్యత్ తరాలకు అందించాల్సిన విలువైన హెరిటేజ్ భూములను అమ్మాలని చూడటం దారుణమని మాజీ మంత్రి అన్నారు. రియల్ ఎస్టేట్ వ్యాపారిలా కాకుండా.. రాష్ట్ర ముఖ్యమంత్రిగా వ్యవహరించాలని హితవుపలికారు. అనుముల బ్రదర్స్ ప్రయోజనాల కోసం కాదని.. అన్ని వర్గాల ప్రజల సంక్షేమం, తెలంగాణ ప్రయోజనాలను కాపాడే ముఖ్యమంత్రిగా ఉండాలని... లేదంటే చరిత్ర హీనుడిగా మిగిలిపోతారని హరీశ్ రావు లేఖలో పేర్కొన్నారు.



## సీఈవో వివేక్ యాదవ్ జూన్కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ ఎన్నికల అధికారులతో సమీక్ష పాల్గొన్న జిల్లా కలెక్టర్ వేట్రి సెల్వి



**ఏలూరు బ్యూరో చీఫ్, ఆగష్టు, 13 నంది పత్రిక :** ఏలూరు జిల్లాలో ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్)- 2026 లో ముసాయిదా జాబితాలో క్లెయిమ్‌లు మరియు అభ్యంతరాలపై అందిన దరఖాస్తులను నిర్దేశించిన సమయంలోగా పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర ఎలెక్టోరల్ అధికారి వివేక్ యాదవ్ కు జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి చెప్పారు. ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్)- 2026 ముసాయిదా జాబితాలో అందిన క్లెయిమ్‌లు మరియు అభ్యంతరాల పరిష్కారంపై గురువారం రాష్ట్ర సచివాలయంలోని ఎన్నికల విభాగ కార్యాలయం నుండి సీఈఓ వివేక్ యాదవ్ జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్లు, ఎన్నికల అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా సీఈఓ వివేక్ యాదవ్ మాట్లాడుతూ ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్)- 2026 లో ముసాయిదా జాబితాలో క్లెయిమ్‌లు మరియు అభ్యంతరాలపై అందిన దరఖాస్తులకు సంబంధించి అర్జీదారులకు నోటీసులు అందించాలని, నోటీసులు అందుకున్న అర్జీదారులు నుండి వివరాలు తీసుకోవాలన్నారు. వాటిని నిర్దేశించిన సమయంలోగా పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. ఏలూరు జిల్లా కలెక్టరేట్ నుండి పాల్గొన్న జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి మాట్లాడుతూ ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్)- 2026 ముసాయిదా జాబితాలో అందిన క్లెయిమ్‌లు మరియు అభ్యంతరాలపై అందిన అర్జీలకు సంబంధించి అర్జీదారులకు నోటీసులు అందించామని, నోటీసులపై నిర్దేశించిన సమయంలోగా పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఫారం -6, 7, 8 లపై అందిన దరఖాస్తులను పరిశీలించి నిర్దేశించిన సమయంలోగా పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈఆర్ఓ లు, ఏఈఆర్ఓ లు, ప్రభృతులు పాల్గొన్నారు.

## కావలి ఏరియా ఆసుపత్రి వైద్యులకు ఎమ్మెల్యే "కావ్య కృష్ణారెడ్డి" అభినందనలు!

**రికార్డు స్థాయిలో శస్త్రచికిత్సలు.. కావలి ఏరియా ఆసుపత్రి వైద్య బృందానికి ఎమ్మెల్యే "కావ్య కృష్ణారెడ్డి" ప్రశంసలు!**

**పేదలకు నాణ్యమైన వైద్యమందిస్తున్న వైద్యులనుఅభినందించిన "కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి"**



**కావలి, బ్యూరో చీఫ్ ఆగస్టు 13 నంది పత్రిక** కావలి ఏరియా ఆసుపత్రిలో రోగులకు విశేష సేవలు అందిస్తూ, రికార్డు స్థాయిలో శస్త్రచికిత్సలు పూర్తి చేసిన వైద్యులను కావలి శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. గురువారం ఆసుపత్రి వైద్య బృందం ఎమ్మెల్యేని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఏప్రిల్ నుండి జూన్ వ్యవధిలో కావలి ఏరియా ఆసుపత్రిలో (గూం ఖుఋఖుశ్రీఅ) డాక్టర్ జి. ప్రమీలా కుమారి మరియు వారి బృందం రికార్డు స్థాయిలో 234 కంటి శస్త్రచికిత్సలు పూర్తి చేశారు. అలాగే ఎముకలు, కీళ్ల వైద్య నిపుణులు డాక్టర్ ఎం. చైతన్య ఏడాది వ్యవధిలో 467 శస్త్రచికిత్సలు, ఇ.ఎన్.టి (జుచీ) నిపుణులు డాక్టర్ రోజ్లాన్ పాల్ 184 శస్త్రచికిత్సలు విజయవంతంగానిర్వహించారు.వైద్య బృందం అందించిన అత్యుత్తమ సేవలను, వృత్తి పట్ల వారికున్న అంకిత భావాన్ని కొనియాడుతూ ప్రభుత్వ సెకండరీ హెల్త్ డైరెక్టర్ కె.వి.ఎన్. చక్రధర్ బాబు (×ూా.ూ) గారు ప్రత్యేకంగా ప్రశంసా పత్రాన్ని (గూజూజూతీవఎఖుఅశీఅ ూవ్వతీ) అందజేశారు.ఈసందర్భంగా ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. "ప్రభుత్వ ఆసుపత్రిలో పేద ప్రజలకు నాణ్యమైన వైద్యం అందిస్తూ, సర్కారు వైద్యంపై ప్రజల్లో నమ్మకాన్ని పెంచుతున్న వైద్య బృందానికి మనస్ఫూర్తిగా అభినందనలు తెలుపుతున్నాను. రాబోయే రోజుల్లో కూడా ఇదే రీతిలో మెరుగైన వైద్య సేవలు అందించాలి" అని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కావలి ఏరియా వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ ఉషా బాల, ఏఓ డాక్టర్ అనూష, ఆర్.ఎమ్.ఓ & కంటి వైద్య నిపుణులు డాక్టర్ జి. ప్రమీల, ఆర్థోపెడిక్ నిపుణులు డాక్టర్ చైతన్య, ఇ.ఎన్.టి నిపుణులు డాక్టర్ రోజ్లాన్ పాల్ తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ రాజధాని అమరావతి నిర్మాణ పనులు కూటమి ప్రభుత్వం వస్తున్న ప్రాధాన్యత పనులు వేగవంతంగా సాగుతున్నాయి

**ప్రభుత్వ విప్పు ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య**



**అమరావతి: బ్యూరో చీఫ్ ఆగస్టు 13 నంది పత్రిక** ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నిర్మాణ పనులకు కూటమి ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యతకు అనుగుణంగా మౌలిక వసతుల అభివృద్ధి పనులు వేగంగా సాగుతున్నాయని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పేర్కొన్నారు. అమరావతి రాజధానిలోని సీడ్ యాక్సిస్ రోడ్, జు-3 రోడ్‌తో పాటు స్టీల్ బ్రిడ్జిల నిర్మాణ పనులను ఆమె పరిశీలించారు.సీడ్ యాక్సిస్ రోడ్ అమరావతికి కీలకమైన రవాణా మార్గంగా నిలవనుందని, విజయవాడతో పాటు రాజధాని ప్రాంతంలోని వివిధ ప్రాంతాలకు వేగవంతమైన, సౌకర్యవంతమైన కనెక్టివిటీకి ఇది దోహదపడుతుందని తంగిరాల సౌమ్య తెలిపారు. సీడ్ యాక్సిస్ రోడ్ కారిడార్‌లో నిర్మిస్తున్న 128 మీటర్ల 2+2 లేన్ స్టీల్ బ్రిడ్జి విజయవాడఅమరావతి అనుసంధానాన్ని మరింత బలోపేతం చేయనుందని ఏపీ సి ఆర్ డి ఏ వెల్లడించింది. గత ప్రభుత్వ హయాంలో నిలిచిపోయిన అమరావతి అభివృద్ధి పనులకు కూటమి ప్రభుత్వం తిరిగి జీవం పోసిందని సౌమ్య అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో అమరావతిని ప్రపంచస్థాయి రాజధానిగా తీర్చిదిద్దే దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని పేర్కొన్నారు.



# అకడమిక్ ప్యానల్ సందర్శనలు తనిఖీలకే పరిమితం కాకుండా
# ఉపాధ్యాయులకు అకడమిక్ సహకారం అందించాలి




అకడమిక్ ప్యానల్ సందర్శనలు కేవలం తనిఖీలకే పరిమితం కాకుండా ఉపాధ్యాయులకు అవసరమైన అకడమిక్ సహకారం అందిస్తూ, పాఠశాలల్లో నిరంతర విద్యా అభివృద్ధికి దోహదపడేలా ఉండాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సూచించారు. తరగతి గది బోధనా పద్ధతులను బలోపేతం చేయడం, విద్యార్థుల అభ్యసన ఫలితాలను మెరుగుపరచడం అకడమిక్ మానిటరింగ్ ప్రధాన లక్ష్యంగా ఉండాలన్నారు.గురువారం హైదరాబాద్‌లోని ఉస్మానియా యూనివర్సిటీలో రాష్ట్రంలోని అన్ని మండల విద్యాధికారులు, జిల్లా విద్యాధికారులు, ప్రాంతీయ సంయుక్త సంచాలకుల కోసం నిర్వహించిన ఒకరోజు శిక్షణ, అవగాహన కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పాల్గొన్నారు. ఈ సందర్భంగా పెద్దపల్లి జిల్లాలో అమలు చేస్తున్న అకడమిక్ ప్యానల్ విధానంపై రాష్ట్రస్థాయి అధికారులకు ప్రజెంటేషన్ ఇచ్చారు.క్రమబద్ధమైన పాఠశాల సందర్శనలతో అకడమిక్ మానిటరింగ్ పెద్దపల్లి జిల్లాలో అకడమిక్ ప్యానల్ ద్వారా పాఠశాలలను క్రమబద్ధంగా సందర్శిస్తూ, పాఠశాల స్థాయిలో బోధన--అభ్యసన ప్రక్రియను పర్యవేక్షిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ వివరించారు. ప్రతి పాఠశాల సందర్శనలో తరగతి గది పరిశీలన, విద్యార్థుల స్పాట్ అసెస్‌మెంట్ తప్పనిసరిగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.విద్యార్థుల అభ్యసన స్థాయిని ప్రత్యక్షంగా అంచనా వేసి, అభ్యసనలో వెనుకబడిన అంశాలను గుర్తించి, వాటి పరిష్కారానికి అవసరమైన జోక్యాలను ప్రణాళిక చేస్తున్నట్లు వివరించారు. విద్యార్థుల అభ్యసన డేటాను ఆధారంగా చేసుకుని బోధనా ప్రణాళికలను మరింత ప్రభావవంతంగా రూపొందించాలని సూచించారు.

**ఆధారాలతో కూడిన నిర్మాణాత్మక ఫీడ్‌బ్యాక్**

ఉపాధ్యాయులకు ఫీడ్‌బ్యాక్ ఇచ్చే విధానం నిర్మాణాత్మకంగా ఉండాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఉపాధ్యాయుల బోధనలోని 2--3 మంచి అంశాలను గుర్తించి అభినందించడంతో పాటు, మెరుగుదలకు అవసరమైన ఒక స్పష్టమైన, ఆచరణ సాధ్యమైన తదుపరి చర్యను సూచించాలన్నారు. అకడమిక్ ప్యానల్ సందర్శనల ద్వారా ఉపాధ్యాయులలో భయాన్ని కలిగించడం కాకుండా, వారి బోధనా సామర్థ్యాలను మరింత బలోపేతం చేసేందుకు అవసరమైన అకడమిక్ సహకారం అందించాలన్నారు.

**విద్యార్థుల చురుకైన భాగస్వామ్యానికి ప్రాధాన్యం**

తరగతి గదిలో విద్యార్థుల భాగస్వామ్యం, పరస్పర చర్చ, స్వతంత్ర అభ్యాసం, చురుకైన పాల్గొనడం పెరిగేలా ఉపాధ్యాయులను ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. విద్యార్థులు కేవలం వినే స్థాయిలో కాకుండా ప్రశ్నించడం, చర్చించడం, స్వయంగా నేర్చుకోవడం వంటి అభ్యసన ప్రక్రియలో చురుకుగా పాల్గొనేలా బోధనా పద్ధతులను మార్చాలని తెలిపారు. డిజిటల్ టూల్స్, బోధనాభ్యసన సామగ్రి, సమర్థవంతమైన ప్రశ్నించే విధానాలను వినియోగించి తరగతి గది అభ్యసనాన్ని మరింత ఆసక్తికరంగా, ప్రభావవంతంగా మార్చాలని సూచించారు.

**కాంప్లెక్స్ సమావేశాలు, సబ్జెక్ట్ ఫోరమ్‌లతో లోపాల పరిష్కారం**

గుర్తించిన బోధన--అభ్యసన లోపాలను పరిష్కరించేందుకు కాంప్లెక్స్ సమావేశాలు, సబ్జెక్ట్ ఫోరమ్‌లను మరింత బలోపేతం చేయాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. పాఠశాల సందర్శనలో గుర్తించిన అంశాలను తదుపరి సమావేశాల్లో చర్చించి, ఉపాధ్యాయులకు అవసరమైన అకడమిక్ సహకారం అందించే విధంగా కార్యాచరణ రూపొందించాలని సూచించారు.ఎంఈఓలు, కాంప్లెక్స్ హెడ్‌మాస్టర్లు, అకడమిక్ బృందాలు పాఠశాల సందర్శనలు, శిక్షణా కార్యక్రమాల అనంతరం క్రమం తప్పకుండా ఫాలోఅప్ నిర్వహించాలని అన్నారు. ఒక్కసారి పరిశీలన చేసి వదిలివేయకుండా, సూచించిన అంశాలపై పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు.

**క్వాలిటీ కోఆర్డినేటర్ల ద్వారా డేటా ఆధారిత ప్రణాళిక**

క్వాలిటీ కోఆర్డినేటర్లు పాఠశాల సందర్శనల




పరిశీలనలను క్రమబద్ధంగా నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. వివిధ పాఠశాలల్లో సాధారణంగా కనిపిస్తున్న అంశాలను విశ్లేషించి, పాఠశాల మరియు మండల స్థాయిలో లక్ష్యిత అభివృద్ధి ప్రణాళికలను రూపొందించాలని తెలిపారు.పాఠశాల సందర్శనల నుంచి లభించే సమాచారాన్ని కేవలం రికార్డుల కోసం కాకుండా విద్యా ప్రమాణాల మెరుగుదలకు ఉపయోగించాలని సూచించారు. డేటా ఆధారంగా అవసరమైన చోట ప్రత్యేక జోక్యాలను చేపట్టి, వాటి ఫలితాలను తిరిగి పరిశీలించాలన్నారు.

**అకడమిక్ మానిటరింగ్‌కు స్పష్టమైన లక్ష్యం**

అకడమిక్ ప్యానల్ మానిటరింగ్ యొక్క అంతిమ లక్ష్యం తప్పులను గుర్తించడం కాదని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష స్పష్టం చేశారు. ఉపాధ్యాయులకు సహకరించడం, తరగతి గది బోధనా పద్ధతులను బలోపేతం చేయడం, విద్యార్థుల అభ్యసన ఫలితాలను మెరుగుపరచడం ప్రధాన లక్ష్యాలని తెలిపారు.పెద్దపల్లి జిల్లాలో అమలు చేస్తున్న అకడమిక్ ప్యానల్ విధానం ద్వారా క్రమబద్ధమైన అకడమిక్ మానిటరింగ్, నిర్మాణాత్మక ఫీడ్‌బ్యాక్, డేటా ఆధారిత ప్రణాళిక, నిరంతర ఫాలోఅప్ ద్వారా పాఠశాలల్లో విద్యా అభివృద్ధికి అనుకూలమైన వాతావరణాన్ని సృష్టించవచ్చని జిల్లా కలెక్టర్ వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా అకడమిక్ మానిటరింగ్‌ను మరింత సమగ్రంగా, ప్రభావవంతంగా అమలు చేసేందుకు పెద్దపల్లి జిల్లాలోని ఈ విధానం ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. అకడమిక్ ప్యానల్‌ను కేవలం తనిఖీ వ్యవస్థగా కాకుండా, ఉపాధ్యాయులకు సహకరించే, బోధనా పద్ధతులను బలోపేతం చేసే, విద్యార్థుల అభ్యసన ఫలితాలను మెరుగుపరిచే సమగ్ర అకడమిక్ జోక్యంగా చూడాలని సూచించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో రాష్ట్రంలోని వివిధ జిల్లాలకు చెందిన మండల విద్యాధికారులు, జిల్లా విద్యాధికారులు, ప్రాంతీయ సంయుక్త సంచాలకులు, క్వాలిటీ కోఆర్డినేటర్లు తదితరులు పాల్గొన్నారు.

# కామారెడ్డిలోకన్నుల పండుగగా కొనసాగిన తిరంగా ర్యాలీ



వందేమాతరం గీతం 150 సంవత్సరాలు పూర్తి చేసుకోనున్న శుభ సందర్భంలో, 80వ స్వాతంత్ర్య దినోత్సవం వేళ ప్రజల్లో దేశ భక్తిని, జాతీయ ఐక్యతను పెంపొందించేందుకుభారత ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు మేరకు దేశభక్తి స్ఫూర్తితో కామారెడ్డి జిల్లా కేంద్రంలో కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి నాయకత్వంలో గాంధీ గంజ్ నుండి ప్రారంభమై పట్టణ పురవీధుల గుండా జెపిఎన్ రోడ్, సుభాష్ రోడ్డు, తిలక్ రోడ్డు, సిరిసిల్ల రోడ్డు, స్టేషన్ రోడ్డు, కమాన్ మీదుగా నిజాంసాగర్ చౌరస్తా వరకు తిరంగా ర్యాలీ నిర్వహించడం జరిగింది. త్రివర్ణ పతాక రెపరెపల మధ్య దేశభక్తి చాటే ఈ మహా ర్యాలీ నిజాంసాగర్ చౌరస్తా లో జాతీయ గీతం జనగణమన ఆలాపన తో ముగిసింది. ఈ ర్యాలీలో పట్టణంలోని వ్యాపారస్తులు, యువకులు, మహిళలు, విద్యార్థులు పాల్గొన్నారు.



# ఎన్నికల హామీలు అమలు చేయాలి

చొప్పదండి ఎమ్మెల్యేగా బాధ్యతలు చేపట్టి 30 నెలలు పూర్తవుతున్నా ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన పలు హామీలు ఇప్పటికీ అమలుకు నోచుకోలేదని బీఆర్ఎస్ మండల నాయకుడు మల్లారపు చందు విమర్శించారు. హామీలను వెంటనే అమలు చేసి గ్రామాభివృద్ధికి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతపల్లి గ్రామ ప్రజలకు అత్యంత అవసరమైన అనంతపల్లి--మల్కాపురం, అనంతపల్లి కొండపోచమ్మ రహదారుల నిర్మాణ పనులు ఇప్పటికీ ప్రారంభం కాకపోవడం బాధాకరమన్నారు. రహదారులు సరిగా లేకపోవడంతో ప్రజలు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.గ్రామంలో కనీస రహదారి సౌకర్యాలు లేకపోవడంతో రైతులు తమ వ్యవసాయ ఉత్పత్తులను తరలిం చేందుకు ఇబ్బందులు ఎదుర్కొం టున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల సమస్యలపై ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు ప్రత్యేక దృష్టి సారిం చాలని కోరారు.ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రజాప్రతి నిధులు చిత్తశు ద్ధితో వ్యవహరించాలని, అనంతపల్లి గ్రామానికి సంబంధించిన పెండింగ్ అభివృద్ధి పనులను వెంటనే ప్రారం భించి పూర్తి చేయాలని మల్లారపు చందు డిమాండ్ చేశారు.అనంతపల్లి గ్రామ ప్రజల సమస్యలు పరిష్కా రమయ్యే వరకు బీఆర్ఎస్ పార్టీ ప్రజల తరఫున పోరాటం కొనసాగిస్తుందని ఆయన స్పష్టం చేశారు.



# యూరియా కోసం కొత్తపల్లిలో సొసైటీకి తాళం వేసిన రైతులు





రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం కొత్తపల్లి గ్రామంలో గురువారం రోజున యూరియా కోసం రైతులు మధ్యాహ్నం మూడు గంటలకు సొసైటీ వారు యూరియా బుక్ అవుతాదని చెప్పడంతో, రైతులు అందరు మూడు గంటలకు ఫోన్ పట్టుకొని కండల్లో వత్తులు వేసుకుని చూస్తున్నట్టు చూశారు కానీ బుక్ చేసేసరికి యూరియా బుక్ కాకపోవడంతో ఆగ్రహానికి గురై సొసైటీని ముట్టడించి సొసైటీకి తాళం వేశారు పంట పొలాలకు సరిపడ యూరియా దొరకపోవడంతో రైతులు ఆగ్రాహించినారు. టెక్నాలజీ రైతులకు పనులు సులువు చేయకపోగా ఇబ్బందులను మరింత పెంచుతోంది. దీనికి తాజా ఉదాహరణ 'ఫర్టిలైజర్ బుకింగ్' యాప్. ఈ యాప్ ద్వారానే యూరియా బుక్ చేసుకోవాలనే నిబంధన రైతులకు సంకటంగా మారింది. రిటైల్ డీలర్లు యూరియాను విక్రయించకపోవడం, సహకార సంఘాల్లో తగినన్ని నిల్వలు లేకపోవడంతో.. యాప్ బుకింగ్‌పై రైతుల్లో వ్యతిరేకత వస్తోంది. యాప్ అమలులో క్షేత్రస్థాయిలో తలెత్తుతున్న సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని రైతులు కోరుతున్నారు. ఫర్టిలైజర్ బుకింగ్ యాప్‌లో మండలం యూనిట్‌గా యూరియా కేటాయింపులు ఉంటున్నాయి. బుకింగ్ సమయంలో ఆ మండలంలో ఏ డీలర్ వద్ద యూరియా ఉంటే అక్కడే రైతుకు 2 బస్తాల యూరియాను కేటాయిస్తున్నారు. ఒక ఎకరం ఉన్న రైతులకు ఒకేసారి, ఎకరం నుంచి ఐదు ఎకరాల్లోపు ఉన్న రైతులకు విడతల వారీగా ఎకరాకు రెండు బస్తాల చొప్పున యూరియాను అందిస్తున్నారు. యాప్‌లో బుకింగ్ ద్వారా ఒక పర్యాయం గరిష్ఠంగా రెండు బస్తాలు మాత్రమే కేటాయిస్తున్నారు. దీంతో ఐదు నుంచి పది ఎకరాల వరకు సాగు చేసే రైతులు అయిదు నుంచి పదిసార్లు బుక్ చేయాల్సి వస్తోంది. ఇన్నిసార్లు బుకింగ్ చేయటం, యూరియా కోసం పలుమార్లు వెళ్లాల్సి రావటంతో వ్యవసాయ పనులు మానుకోవాల్సి వస్తోందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రెండు బస్తాల సీలింగ్ ప్రకారమే రైతులకు వచ్చే కోటా యూరియాను సీజన్ మొత్తానికి ఒకేసారి బుకింగ్ చేసుకునేలా అవకాశం కల్పించాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

# కేసీఆర్ బావమరిది శ్రీనివాసరావు మృతి



మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు బావమరిది శ్రీనివాసరావు గురువారం ఉదయం పరమపది ంచారు. ఆయన మృతిపట్ల పలువురు బీఆర్ఎస్ నాయకులు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. శ్రీనివాసరావు కుటుంబ సభ్యులను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా కేటీఆర్‌తో కలిసి బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వీరారెడ్డి నరేందర్‌రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు. శ్రీనివాసరావు మృతి పట్ల వారు సంతాపం వ్యక్తం చేస్తూ, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ప్రార్థించారు.

# 30 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన



రంగారెడ్డి నగర్ డివిజన్‌లోని రంగారెడ్డి నగర్‌లో రూ.30 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణ పనులకు మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తోందన్నారు. కాలనీల్లో రోడ్ల సమస్యల పరిష్కారానికి రూ.30 లక్షల నిధులు మంజూరు చేయడంలో సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి శ్రీధర్‌బాబుకు కృతజ్ఞతలు తెలిపారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ప్రజల ప్రాథమిక అవసరాలు, మౌలిక వసతుల అభివృద్ధిని నిర్లక్ష్యం చేశారని కూన శ్రీశైలం గౌడ్ విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేస్తూ పనులను చేపడుతోందని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని కాలనీలు, బస్తీలలో రోడ్లు, డ్రైనేజీ తదితర మౌలిక వసతుల సమస్యలను దశలవారీగా పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట వేస్తున్న కాంగ్రెస్ పార్టీకి ప్రజలు అండగా నిలిచి, రానున్న మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో పార్టీ బలపరిచిన అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మోతే శ్రీనివాస్ యాదవ్, జి. రమేష్, బాలరాజు, రమేష్ మంజూల్కర్, కాజా బాయ్, తిమ్మయ్య, పురుషోత్తం, మాధవి, నయీమ్, ఆనంద్ గౌడ్, షకీర్, మల్లం శ్రీను, నారాయణ, రాకేష్, జ్ఞానేశ్వర్‌రెడ్డి, తోకల శ్రీనివాస్, శ్యామల తదితరులు, పాల్గొన్నారు.

# ఎస్టి హాస్టల్ ను తనిఖీ చేసిన తహసీల్దార్

బయ్యారం మండలంలోని జగ్గు తాండ పంచాయతీ పరిధిలో ఎస్టి బాలుర హాస్టల్ ను మండల తహశీల్దార్ నాగరాజు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా హాస్టల్ పరిసరాల పరిశుభ్రత,మౌళిక వసతులను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. భోజనం మెనూ ప్రకారం అందుతుందా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. హాస్టల్లో ఏమైనా సమస్యలు వస్తే ఫిర్యాదు బాక్సులో ఫిర్యాదు రాసి ఉంచాలని కోరారు.ఇతర కంప్లైంట్ కొరకు బ్యానర్ పై ఉన్న అధికారులు ఫోన్ నెంబర్ కు సమాచారం



అందించాలని విద్యార్థులను కోరారు. సీజనల్ వ్యాధులు రాకుండా, ముందస్తు చర్యలు చేపట్టాలని




వార్డెన్ ను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి,తదితరులు పాల్గొన్నారు.

# సీజీహెచ్ఎస్ వెల్‌నెస్ సెంటర్ పెండింగ్ ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలి

వరంగల్‌లో కేంద్ర ప్రభుత్వ ఆరోగ్య పథకం (సీజీహెచ్ఎస్) వెల్‌నెస్ సెంటర్ ఏర్పాటుకు పెండింగ్‌లో ఉన్న ఆర్థిక అనుమతులను త్వరితగతిన మంజూరు చేసి, మిగిలిన ప్రక్రియను పూర్తి చేయాలని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య కోరారు. ఈ మేరకు న్యూఢిల్లీలో గురువారం కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కార్యదర్శిని కలిసి వినతిపత్రం అందజేసి పరిస్థితిని వివరించారు. వరంగల్, పరిసర ప్రాంతాల్లో సుమారు 12 వేల మంది కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు, రిటైర్డ్ ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు సీజీహెచ్ఎస్ వైద్య సేవలపై ఆధారపడుతున్నారని ఎంపీ వివరించారు. వరంగల్‌లో వెల్‌నెస్ సెంటర్ అందుబాటులో లేకపోవడంతో వైద్య సేవల కోసం 350 కిలో మీటర్లకు పైగా దూరం ప్రయాణించాల్సి వస్తోందని తెలిపారు. ముఖ్యంగా వృద్ధులు, తరచూ వైద్య సేవలు అవసరమైన పెన్షనర్లు తీవ్ర ఇబ్బందులు



పడుతున్నారని పేర్కొన్నారు. వరంగల్‌లో సీజీహెచ్ఎస్ వెల్‌నెస్ సెంటర్ ఏర్పాటుకు సంబంధించిన ప్రతిపాదన ప్రస్తుతం కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖలో ఆర్థిక అనుమతుల కోసం పెండింగ్‌లో ఉందని ఎంపీ డా.కడియం కావ్య తెలిపారు. భవనానికి సంబంధించిన ఫెయిర్ రెంట్ అసెస్‌మెంట్ ఇప్పటికే పూర్తయిందని, అద్దె ఫైల్‌కు ఆల్ ఇండియా రేడియో సీఈఓ ఆమోదం కూడా లభించిందని వివరించారు. పెండింగ్‌లో ఉన్న ఆర్థిక అనుమతులను వెంటనే మంజూరు చేసి, మిగిలిన అధికారిక ప్రక్రియను పూర్తి చేయాలని వరంగల్ ఎంపీ విజ్ఞప్తి చేశారు. వరంగల్‌లో సీజీహెచ్ఎస్ వెల్‌నెస్ సెంటర్ ఏర్పాటు చేస్తే వేలాది మంది కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు, వారి కుటుంబ సభ్యులకు స్థానికంగానే వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. దూరప్రాంతాలకు వెళ్లాల్సిన ఇబ్బందులు తొలగుతాయని పేర్కొన్నారు.

# 30 ఏళ్ల సేవకు ఘన వీడ్కోలు



జిల్లా పోలీస్ శాఖలో హోంగార్డ్‌గా 30 ఏళ్లపాటు అంకితభావంతో సేవలందించి పదవీ విరమణ పొందుతున్న బాలరాజుకు జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే బాలరాజుకు పూలమాల వేసి, శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. మూడు దశాబ్దాలపాటు పోలీస్ శాఖలో విధులు నిర్వహిస్తూ అంకితభావంతో పనిచేసి ఉన్నతాధికారులు, సహచరుల మన్ననలు పొందారని ఎస్పీ కొనియాడారు.పోలీస్ విభాగంలో సుదీర్ఘకాలం సేవలందించిన బాలరాజు సేవలను ఎప్పటికీ మరువబోమని ఎస్పీ అన్నారు. పదవీ విరమణ అనంతరం కుటుంబ జీవితాన్ని సంతోషంగా గడపాలని ఆకాంక్షించారు. కుటుంబపరంగా ఏవైనా సమస్యలు ఎదురైతే తనను సంప్రదించవచ్చని తెలిపారు. "పదవీ విరమణ అనేది కేవలం వృత్తికి మాత్రమే.. వ్యక్తిత్వానికి కాదు" అని ఎస్పీ పేర్కొంటూ బాలరాజు సేవలను ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# రెడ్ హ్యాండెడ్ గా ఏసీబీ కి పట్టుబడ్డ బీరుపూర్ మండల్ గీర్ధావర్ రాహుల్

బీరుపూర్ మండల్ గిర్ధావర్ రాహుల్ ఏసీబీ అధికారులకు చిక్కారు. తహశీల్దార్ కార్యాలయంలో బీరు పూర్ ఆమ్లెట్ గ్రామమైన సిర్పూర్ కు చెందిన మణెమ్మ సాదబైనామా ప్రకారం 12 గుంటల భూమి పట్టా చేయాలనీ కోరగా 30 వేల లంచం అడగడంతో ఏసీబీ అధికారులను ఆమె ఆశ్రయించారు. బాధితురాలి నుండి 30 వేల రూపాయలు లంచం



తీసుకుంటుండగా ఏసిబీ డి.ఎస్పీ గట్ల మహేందర్ ఆధ్వర్యంలో రెడ్ హ్యాండెడ్ పట్టుకుని వివరాలను వెల్లడించారు.

# నంగునూరులో ఘనంగా భారీ తిరంగా ర్యాలీ



భారత స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని భారతీయ జనతా పార్టీ సిద్ధిపేట జిల్లా నంగునూరు మండల అధ్యక్షుడు చౌడుచర్ల వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో గురువారం నంగునూరు మండల కేంద్రంలో భారీ తిరంగా ర్యాలీని నిర్వహించారు. ఈ ర్యాలీ నంగునూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి ప్రారంభమై పుర వీధుల గుండా బస్టాండు వరకు సాగింది. అక్కడి నుంచి తిరిగి ఉన్నత పాఠశాలకు చేరుకుంది. ర్యాలీలో విద్యార్థులు, బీజేపీ కార్యకర్తలు, యువత, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. జాతీయ జెండాలను చేతబట్టి "భారత్ మాతాకీ జై", "వందేమాతరం" వంటి నినాదాలతో నంగునూరు పుర వీధులను మార్మోగించారు. జాతీయ జెండాలతో అలంకరించిన ట్రాక్టర్లతో రైతులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో భారీ సంఖ్యలో రైతులు తమ ట్రాక్టర్లను తీసుకొచ్చి వాటికి జాతీయ జెండాలను కట్టి ర్యాలీలో ఉత్సాహంగా పాల్గొన్నారు.

**ర్యాలీని ప్రారంభించిన రజనీకర్ రెడ్డి**

ఈ కార్యక్రమానికి బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు వల్లపు రెడ్డి రజనీకర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేసి స్వాతంత్ర్య సమర యోధుల త్యాగాలను స్మరించుకోవాలని పిలుపునిచ్చారు. దేశం పట్ల ప్రతి ఒక్కరిలో బాధ్యతా భావం పెంపొందాలని చెప్పారు. యువత దేశ అభివృద్ధిలో క్రియాశీలకంగా భాగస్వాములు కావాలని ఆయన కోరారు. దేశం కోసం, ధర్మం కోసం బీజేపీ నిరంతరం పనిచేస్తుందని తెలిపారు.

**యువతలో దేశభక్తి పెంపొందించాలి**

వందేమాతరం గీతానికి ప్రాధాన్యత కల్పిస్తూ పార్లమెంటులో చట్టబద్ధత కల్పించడం గొప్ప విషయమని రజనీకర్ రెడ్డి పేర్కొన్నారు. యువతలో దేశభక్తి, సామాజిక బాధ్యత, జాతీయ భావాలను మరింత పెంపొందించడానికి ఇలాంటి కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం కేవలం ఒక పండుగగా కాకుండా, దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకునే సందర్భంగా ప్రతి ఒక్కరూ భావించాలని ఆయన సూచించారు. జాతీయ సమైక్యత, దేశభక్తి, సామాజిక బాధ్యత వంటి విలువలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో తిరంగా ర్యాలీలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు.

**భారీగా పాల్గొన్న బీజేపీ నాయకులు, కార్యకర్తలు**

ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి వాసరి యాదమల్లు, బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు పరకాల తిరుపతిరెడ్డి, జీడిపల్లి రజనీకర్ రెడ్డి, తుపాకుల నరేశ్, సింహా



కిశోర్, నారాయణ, రత్నాకర్ రెడ్డి, కత్తుల పరమేశ్వర్ రెడ్డి, పంగ నరసింహారెడ్డి, చిలకల తిరుపతిరెడ్డి, వస్తాదుల యాదగిరి, కట్కూరు భూపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. వీరి వారితో పాటు బీజేపీ నాయకులు, కార్యకర్తలు, కిసాన్ మోర్చా ప్రతినిధులు, యువత, విద్యార్థులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని ర్యాలీని విజయవంతం చేశారు. జాతీయ జెండాలతో నంగునూరు ప్రధాన వీధుల్లో సాగిన ఈ తిరంగా ర్యాలీ దేశభక్తి, జాతీయ సమైక్యతకు ప్రతీకగా నిలిచింది.



# విద్యారంగ అభివృద్ధిలో జిల్లాకు అన్యాయం




విద్యారంగ అభివృద్ధిలో కామారెడ్డి జిల్లా కు అన్యాయం జరుగుతోందని విద్యార్థి సేన జిల్లా అధ్యక్షుడు కొత్మిర్కర్ వినయ్ కుమార్ ఆరోపించారు. గురువారం జిల్లా కేంద్రంలో విద్యార్థి సేన ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లను జిల్లాలోని ఎల్లారెడ్డి, బాన్సువాడ, జుక్కల్ నియోజకవర్గాలకు మంజూరు చేసి పనులు ప్రారంభించినప్పటికీ, జిల్లా కేంద్రమైన కామారెడ్డి నియోజకవర్గానికి మాత్రం మంజూరు చేయలేదని విమర్శించారు. పేద, మధ్యతరగతి విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి ఉచిత విద్య అందించే ఈ పాఠశాలను జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేస్తే వేలాది మందికి లబ్ధి చేకూరుతుందన్నారుపూలే జయంతి సభలో ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ వారం రోజుల్లో కామారెడ్డికి స్కూల్ మంజూరు అవుతుందని హామీ ఇచ్చినప్పటికీ నెలలు గడిచినా ఎలాంటి పురోగతి లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. కామారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎంబీఏ, ఎంసీఏ వంటి పీజీ కోర్సులను వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ఈ కోర్సుల కోసం విద్యార్థులు ఇతర జిల్లాలు, హైదరాబాద్ వెళ్లాల్సి వస్తుండటంతో పేద కుటుంబాలపై ఆర్థిక భారం పెరుగుతోందని తెలిపారు. భిక్కనూరు మండలం గుర్జకుంటలో కేటాయించిన అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్‌ను కూడా జిల్లా కేంద్రమైన కామారెడ్డిలోనే ఏర్పాటు చేయాలి అని వారి డిమాండ్ చేశారు.

## మా సార్ మాకే కావాలి.. రోడ్డెక్కిన విద్యార్థులు, వెనక్కి తగ్గిన ఝార్ఖండ్ ప్రభుత్వం

ఝార్ఖండ్‌లో తమ అభిమాన హెడ్ మాస్టర్‌ను బదిలీని నిరసిస్తూ విద్యార్థులు చేపట్టిన ఆందోళన ఫలించింది. విద్యార్థుల పట్టుదల ముందు అధికారులు తలొగ్గక తప్పలేదు. మూడు రోజుల పాటు ఉద్ధృతంగా సాగిన నిరసనల నేపథ్యంలో ప్రభుత్వం బదిలీ ఉత్తర్వులను ఉపసంహరించుకుంది. గఢ్వా జిల్లా కండి బ్లాక్‌లోని ప్రభుత్వ ప్లస్ టూ ఉన్నత పాఠశాల హెడ్ మాస్టర్ మలయ్ కుమార్ సింగ్‌ను అధికారులు ఇటీవల బదిలీ చేశారు. ఆయన హయాంలో పాఠశాల గణనీయమైన అభివృద్ధి సాధించిందని భావించిన విద్యార్థులు

# బాలపల్లి గ్రామంలో ఎస్సీ సబ్ ప్లాన్ 10 లక్షలతో సిసి రోడ్డు పనులకు ఎమ్మెల్యే సంజయ్ శంకుస్థాపన

జగిత్యాల రూరల్ మండల్ బాలపల్లి గ్రామంలో ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు 10 లక్షలతో సిసి రోడ్డు పనులకు ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ శంకుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల మౌలిక సదుపాయాల కల్పన కోసం ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. గ్రామంలో శ్మశాన వాటిక సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంతో గ్రామాల్లో పండగా వాతావరణం ఉందని విద్య వైద్యానికి ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని తెలిపారు. విమర్శ చేసే వారి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హితువు పలికారు.



అర్హులకు రెండవ విడత ఇందిరమ్మ ఇళ్లు చేయుత పెన్షన్ లు మంజూరు చేస్తామని పేర్కొన్నారు. శాంతి భద్రతల విషయంలో పోలీస్ యంత్రాంగం గ్రామాల్లో ముందస్తు జాగ్రత్తలు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గాజంగి నందయ్య ఏఎంసి చైర్మెన్ గడ్డం నారాయణ రెడ్డి సర్పంచ్ రెడ్డిరత్నా ఉప సర్పంచ్ గుంటి రవి ఎంపీఓ రవి బాబు ఏఈ విజయ్ డీటీ భూమయ్య తదితరులు పాల్గొన్నారు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com